PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సంచికలో వ్యంగ్య చిత్రాలతో రాజకీయ వార్తలతో నిలువనున్నది. | తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231 — Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — శనివారం — 8-5-1982 — సంపుటం: 69 — సంచిక: 36 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

బాబరీ అభిమానులకు శుభవార్త

31-4-1982 నుండి దాన్యంపేట్ క్రాస్ రోడ్స్‌లో మొదట ప్రైజ్ వస్త్రయస్తుంది. విన్నారికు మా సభాకాంక్షలు. మా వద్ద అన్ని రకాల లాబరీటిక్కెట్లు హోల్‌సేల్, రిటైలుగా అమ్మబడును. 30 టిక్కెట్లు పైన కొన్నవారికి పోస్టులో ఉచితముగా పంపబడును.

A. Rama Rao,
R. T. C. Bus Stand, Guntur.8

★ ప్రపంచ చరిత్రలో మరో మైలురాయి నాక్స్‌విల్ సంత

ప్రెసిడెంటు రీగన్ మే మొదటి తేదీన 1982 — ప్రపంచ వాణిజ్య ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేశారు. నాక్స్‌విల్ (టెనెసీ రాష్ట్రం) లో స్కైత్ స్కోకి మౌంటెన్స్ దిగువన నిర్మించిన ఈ బ్రహ్మాండమైన ప్రదర్శన ఇతివృత్తం - ఇంధనాభివృద్ధి, భూత, భవిష్యత్, వర్తమాన ప్రపంచాన్ని చూడగల ప్రదర్శనం ఇది.

ఇరవైరెండు దేశాలు ఈ ప్రపంచ సంతలో పాల్గొంటున్నాయి. ఒక కోటి 24 లక్షల డాలర్ల వ్యయంతో ఈ సంత నిర్మాణమైంది. గత 40 సంవత్సరాలలో - అమెరికాలో ఇంత పెద్ద సంత ఎప్పుడూ జరిగి ఉండలేదు.

నేటి వర్తమాన యుగానికి పుట్టుక స్థానం అగు ఓక్‌రిడ్జ్ నేషనల్ లేబొరేటరీ సమీపంలో ఈ సంతను ఏర్పాటు చేయటం మరొక విశేషం.

ఇందులోని ఒక గొప్ప విశేషం. 266 అడుగుల ఎత్తయిన అమెరికా "నన్‌స్పియర్" దీనిపై 24 కారట్ల బంగారు పూతవేసిన ఒక పెద్దగోళం ఆకారపు తొడుగు ఉంది. కొంటి లివర్ వ్యవస్థ ద్వారా నిర్మించిన ఈ నక్‌స్పియర్ నిర్మాణం-ఆకాశంలోకి ఆరంతస్తుల ఎత్తుకు లేస్తూ, దిగుతూ ఉంటుంది. దీని వెడల్పు 5,000 వరదరు అడుగుల ప్రమాణపు సూర్యరశ్మి సేకరణ పరికరం ఉంది. ఈ నన్‌స్పియర్ ద్వారా, అమెరికన్ స్పెషలిస్టులు లో పేర్ కంట్రోలింగ్, పేదిపిటి సరవరాకు అవసరమైన ఇంధనం సరవరా అవుతుంది.

అమెరికన్ ప్రదర్శనలో ప్రపంచ ప్రేక్షకులు తొలి అయిదు అంతస్తులలో నడుచు ఎలివేటర్ నడిచేటప్పుడు ఆ ప్రదర్శనాన్నంతా వర్ణనాతీత వచ్చు. ప్రదర్శనలో ఎక్కువ కక్కడ టెలివిషన్ స్క్రీన్లు, టాకీ - టాక్ కంప్యూటర్ నిర్వాటు చేశారు. ఇందులో మోహాన్ ఒకటున్నది, దీని తెర ప్రపంచపు మేటిలత ఎత్తు ఉంటుంది.

అమెరికాలోని ప్రముఖ వాణిజ్య సంస్థలు ఈ సంతలో పాల్గొంటున్నాయి. ఫోర్డ్ మోటారు కంపెనీ కొత్త రకం కార్లను, భవిష్యత్తులో ఉపయోగపడే ఇంధనాలను ప్రదర్శిస్తుంది. పెరరల్ ఎక్స్‌ప్రెస్ అనే మరొక సంస్థ, తాని ప్రపంచాన్నే చూపుతున్నది. భవిష్యత్తు రవాణా, సమాచార ప్రసారాల రంగంలో రాగల విప్లవాత్మకమైన మార్పులను ఈ సంస్థ ప్రదర్శిస్తున్నది.

ఇంతవరకు ప్రపంచంలో జరిగిన ప్రతి అంతర్జాతీయ సంతల నూ: భవిష్యత్తులో రాగల పరిణామాలను ప్రదర్శిస్తూ వచ్చారు, గత చరిత్ర కాకి తొంగి చూచినప్పుడు, మానవుడు భవిష్యత్తును గురించి ఎంత అద్భుతంగా ఈ హింటింగ్ అర్థం అగలదు.

1867 లో పారిస్ లో జరిగిన ప్రపంచ సంతలో అల్యూమినమ్ తొలిసారిగా ప్రవేశ పెట్టారు. అదే సంతలో, ప్రేక్షకులు మొట్టమొదటి సారిగా ఐస్ క్రీమ్ కోడాను రుచి చూశారు.

1876 లో ఫిలడెల్ఫియాలో జరిగిన ప్రపంచ సంతలో అలెగ్జాండర్ గ్రాహమ్ బెల్ తన మొట్టమొదటి టెలిఫోన్‌లో ప్రత్యక్షమైనాడు, అదే ప్రదర్శనలో తొలి టైప్‌రైటర్ చూపించారు. ఓ టెలిస్కోప్ కూడా దానిలోనే ప్రదర్శించారు. ఈ ఎలివేటర్ ఆకాశహర్మ్యాల నిర్మాణానికి దారితీసింది. అది మొదలు నగరాలు పెరుగుదల అగిన అడ్డు లేదు.

1878 లో పారిస్ లో జరిగిన అంతర్జాతీయ సంతలో స్వాతంత్ర్య ప్రతిమ (స్టాట్యూ ఆఫ్ లిబర్టీ) మూపు పాల్గొంది. 1889 లో ఈఫెల్ టవర్ నిర్మాణంతో పారిస్ నగరం ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది.

1939 లో న్యూయార్క్‌లో జరిగిన ప్రపంచ సంతలో టెలివిషన్ ప్రవేశపెట్టింది.

1958 లో బ్రసెల్స్‌లో జరిగిన ప్రపంచ వాణిజ్య ప్రదర్శనలో స్పుత్నిక్ ప్రత్యక్షమైంది.

ఆవిధంగా నాటి నుంచి నేటివరకు అంటే ఇన్నేళ్ళలో 1982 ప్రపంచ సంతను తెరిచే వరకు, ప్రతి ప్రదర్శనా ప్రపంచ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. మానవ నాగరికత కరణమం తాలుకు మైలురాళ్ళు ఇవి. ఈ మేటి ఈ సంతలో మైలురాయిని ప్రదర్శిస్తుంది. "భావికరాల వారికి ఇంధనం".

మద్రాసు సినీ బృందం బస్సు లోయలోపడి 8 మంది మృతి

చండీగఢ్, మే 7

మద్రాసుకు చెందిన ఒక సినిమా యూనిట్ ప్రయాణం చేస్తున్న బస్సు లోతైన లోయలోకి దొర్లటవలన ఆయూనిట్‌లోని ఎనిమిదుగురు వ్యక్తులు మరణించారు. వీరిలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 21 మంది గాయపడ్డారు. వీరిలోముగురు తీవ్రంగా గాయపడ్డారు. హిమాచల్ ప్రదేశ్‌లో బిలాస్‌పూర్ మనలిరోడుమీద కిరాతపూర్ సాహెబ్ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది.

ప్రఖ్యాత దర్శకుడు కె. బాలచందర్ ఆధ్వర్యంలో ఈ బృందం షూటింగ్ నిమిత్తం హిమాచల్‌ప్రదేశ్ వెళ్ళింది. ఈ సినిమాలు కమలహాసన్ నటిస్తున్నారు.

ఈ బృందంలోని 28 మంది బస్సులో ప్రయాణం చేస్తున్నారు. వారిలో ఏడుగురు అక్కడికక్కడ మరణించారు. వీరు టెక్నీషియన్లు తడితరులు.

గాయపడిన వారిలో 15 మందిని బిలాస్‌పూర్ ఆస్పత్రికి తెచ్చారు. వారిలో శ్రీ ధారవేలు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

తీవ్రంగా గాయపడిన ముగురిని ఇచ్చిట వైద్య విద్యా, పరిశోధనల పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థకు పంపించారు. బిలాస్‌పూర్ ఆస్పత్రిలో చేర్చబడిన వారిలో 11 మంది తమను డిస్చార్జి చేయాలని కోరడంతో వారిని డిస్చార్జి చేసి పంపివేశారు.

పంజాబు లోని రోపాడ్ సివిల్ ఆస్పత్రిలో చేర్చబడిన బదుగురు కోలుకుంటున్నట్లు సివిల్ సర్జన్ డాక్టర్ బి. ఎస్. చీమా తెల్పారు. ఆయన వైద్య బృందంలో కలిసి ప్రమాద స్థలానికి వెళ్ళి వైద్య సహాయాన్ని అందించారు.

మృత దేహాలను ఇక్కడికి తీసుకుని వస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వం పంపిస్తున్న ప్రత్యేక విమానంలో వారిని మద్రాసుకు పంపుతారు.

"ప్రేమాలయా ప్రొడక్షన్స్" కు చెందిన ఫిలిమ్ యూనిట్ హిందీలో నిర్మించిన ఒక తెలుగు సినిమా అక్షరాజ్యం కోసం కలుపూనారిలో వరిరోజులు షూటింగు జరుపుకుని మద్రాసు తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

నటుడు కమలహాసన్ దర్శకుడు కె. బాలచందర్ విమానంలో మద్రాసు వెళ్ళిపోయారు ఫిలిమ్ యూనియన్‌లోని ముఖ్యులు కొందరు కారులో వెళ్ళిపోయారు ప్రమాదంలో బస్సు బాగా పాడైంది

మరణించిన వేర్లు వారి బంధువులు దొరైసేలు. బి. ఎస్. నరేష్, రాము వళనిస్వామి, రంజన్, హరి గోవిందన్ చంద్రశేఖరి.

తిరువంగాయపడినవారు శ్రీ రాజన్, శ్రీ బాలన్, శ్రీ పెరియస్వామి.

బస్సు సిబ్బంది ఇద్దరితో సహా మొత్తం 30 మంది ప్రయాణం చేస్తున్నారు.

బస్సును మలుపు తిప్పుతూ ఉండగా బస్సు లోయలోకి దొర్లి పడిపోయింది. బస్సు అమితవేగంతో వెళ్తూండటం వల్ల డ్రైవరు బస్సును అదుపులో పెట్టలేకపోయినట్లు తెలుస్తున్నది.

ప్రమాదం జరిగిన సమయం అంతా రకపక్షమై ఉన్నట్లు ప్రత్యక్షసాక్షులు తెల్పారు

బస్సులో ఇంచుమించు ప్రతిఒక్కరు గాయపడ్డారు.

ప్రమాదంలో మరణించిన వారు, గాయపడినవారి కుటుంబాలు చెన్నైలో శ్రీ కమల్‌హాసన్‌కు ఫోను చేసినట్లు తెలుస్తున్నది.

తమిళనాడు ప్రభుత్వం డిల్లీలోని తన ప్రత్యేక ప్రతినిధి శ్రీ టి. ఎస్. శంకరన్‌ను శవాలను మద్రాసుకు తరలించడానికి కావలసిన సహాయం అంతటినీ అందజేయాలని, గాయపడిన వారికి వైద్య సహాయాన్ని అందజేయాలని కోరింది. తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పద్మనాభన్ ఏ. టి. ఐ. విలేకరికి తెల్పారు.

పాటిగడ్డ సంజీవయ్య పార్కులో స్వర్గీయ దామోదరం సంజీవయ్యకు సుప్రాంజలి ఘటిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ తదితరులు.

కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7:

కర్నూలు జిల్లా పేరును మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్యజిల్లాగా మార్చాలనికి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం తెలిపారు.

పాటిగడ్డ సంజీవయ్య పార్కులో సంజీవయ్య 10వ వర్ధంతి సభలో మాట్లాడుతూ, కర్నూలు జిల్లాపేరు మార్చుగురించి నన్నే మంత్రి పర్చి సమావేశంలో చర్చిస్తామని చెప్పారు.

కర్నూలు జిల్లాకు శ్రీ సంజీవయ్య పేరు పెట్టాలని ఆ సభలో అందరు అంటుంటే మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య సూచించారు.

స్వర్గీయ సంజీవయ్య జ్ఞాపకార్థం నన్నేవెడుతి మే 8 న ఒక తపాలాబిళ్ళ విడుదల కోసం కూడా ప్రయత్నిస్తామని శ్రీ వెంకట్రాం చెప్పారు.

జిల్లాకు ఆయన పేరు పెట్టినంత మాత్రాన సరిపోదని, ఆయన ఆశయాలు అమలుకు తీవ్ర కృషి అవసరమని అన్నారు. సంజీవయ్య సేవలం హరిజన వాయకుడే కాదు, బలహీన వర్గాలు, గ్రామీణులందరికీ నాయకుడని ముఖ్యమంత్రి అన్నారు.

సంజీవయ్య పార్కు కోసం ఇప్పటికే రు. 65 లక్షలు ఇచ్చినప్పటికీ పార్కుకు వచ్చుగ్రహణం రాలేదని. వచ్చే మేలోగా పార్కు నిర్మాణం పూర్తి కావాలని సూచించారు.

బలహీనవర్గాల, హరిజనులకోసం శ్రీ అంజయ్య హయాంలో చేపట్టిన లక్షిణ నిర్మాణపథకం ఈ నెలాఖరుకు పూర్తికాగలదని చెప్పారు. అంబేద్కర్ జయంతి రోజు నుంచి మర్రి లక్ష ఇళ్ళ పథకం ప్రారంభించాం. వీటిలో మొదటగా 25 వేల ఇళ్ళకోసం రు.10 కోటు విడుదల చేశామని తెలిపారు.

దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు ఉచితంగా వుంటుందని అన్నారు. సంజీవయ్య స్మారకంగా ప్రాంతపు విడుదలకు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలో మూడు పీఠాలు సంజీవయ్య పేర ఏర్పాటు చేయాలని కోరారు.

సంజీవయ్య జీవితగమనం రాసిన తర్వాతే దాన్ని ఉన్నతపాఠశాలస్థాయిలో కానీ డిగ్రీగా ప్రవేశపెట్టే విషయం పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అట్టడుగు వర్గాలకు డా. అంబేద్కర్ జీవిత చరిత్రను రాయవలసిందని శ్రీ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయను కోరామని తెలిపారు.

సభకు మంత్రి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీయుతులు జి. వెంకటస్వామి, కొనేరు రంగారావు, శేషయ్యనాయుడు, మాజీ మంత్రులు శ్రీ రమణస్వామి శ్రీ కె. బి. వర్మప్ప తదితరులు ప్రసంగించారు.

స్నేహితుల మధ్యలోనే పదవి కోల్పోయానను: అంజయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7:

స్నేహితుల మధ్యలోనే తాను పదవి కోల్పోయానని మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య తెలిపారు.

పాటిగడ్డ సంజీవయ్య పార్కులో సంజీవయ్య 10వ వర్ధంతి సభలో మాట్లాడుతూ, తన మీద రిగానే సంజీవయ్య కూడా స్నేహితులను పూర్తిగా నమ్మేవారని వారే ఆయన అధికారానికి ముప్పు తెచ్చారని అంజయ్య అన్నారు.

అలాగే ప్రకాశం పంతులుగారి మన్ని హితులే ఆయనను పదవి నుంచి దించటానికి కుట్ర పన్నారు. అధికారం నుంచి తప్పుకున్న తర్వాత ప్రకాశం యోగక్షేమాలు విచారించని వారు లేరు. ఇప్పుడు మాత్రం కొందరు బయల్దేరి, ఆయన త్యాగాలను గుర్తిస్తున్నారు. అని పేర్కొన్నారు.

"తెలుగుదేశం కర్ణాటక దేశం అంటూ పార్టీలు వెలిశాయి. మనదేశానికి పేదరికాల దేశం, ఈ ప్రాంతీయ పార్టీలు మటుకు స్వర్గదేశమో, పాతాళదేశమో చేరడానికి చూస్తున్నాయో" అని అన్నారు. జీవితం అంతా కుటుంబం బాగోగులు చూసుకోవటం. ఇప్పుడు రాజకీయాలలోకి ఎదో దొరుకుతుందనే ఆశతో ప్రవేశించాడు కాని, ఆశయాలతో కాదని నిందించారు.

భవనంకు సహకారం

"హరిజన సర్పంచ్‌లను వేధిస్తున్నారనేది మనో వేదనతో చెప్పానే కాని, ముఖ్య మంత్రిని విమర్శించడానికి కాదు. నా కోరికలు కాదు. శ్రీ వెంకట్రాంకు నా సహకారం సదా వుంటుంది హరిజన సర్పంచులను అధికారులుగా గౌరవించాలనేదే నా అపేక్షనా" అని శ్రీ అంజయ్య అన్నారు.

ముఖ్య మంత్రి శ్రీ భవనం వెంకట్రాం దీనికి సమాధానం చెబుతూ, శ్రీ అంజయ్య సన్నిహితులే ఆయన పదవీ భ్రష్టత్వానికి కారణమనే విషయం తనకు చాలా బాధ కలిగిస్తుందని అన్నారు. ఆయన స్నేహితులు ఎలాంటివారో అనేకసార్లు చెప్పినా అంజయ్య విన్నింపుకో లేదని, వారిని అమాయకంగా వెనుక వేసుకొని తిరిగే వారని చెప్పారు. ఇది తనకు చాలా బాధ కలిగించేదని అన్నారు.



ఫాక్‌లాండ్స్‌లో బ్రిటన్ దిగ్బంధం విస్తరణ

లండన్, మే 7:

ఫాక్‌లాండ్ దీవులచుట్టూ జలగగనమార్గాలలో దిగ్బంధనాన్ని బ్రిటన్ విస్తరించింది. దీని ప్రకారం అర్జెంటైనా తీరంనుండి 12 నాటికలు మైళ్ళవరకు ఈ దిగ్బంధం ఉంటుంది.

అర్జెంటైనా జరిపే బోటిక్రాస్ట్రాలు దాడులను ముందుగానే నివారించడానికి బ్రిటన్ త్వరలో విమానాలు అక్రాంతంలో ప్రవేశ నిషేధ విమానాలను ప్రవేశపెడుతుందని రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

బ్రిటన్, అర్జెంటైనాల మధ్య విభేదాలను తగ్గించడానికి సమితి ప్రధాన కార్యదర్శి తమ కృషిని ప్రారంభించారు.

బ్రిటన్‌లో అవగాహన కుదిరే అవకాశం ఉన్నదని అర్జెంటైనా విదేశాంగ మంత్రి శ్రీ మెండెజ్ ఆశాభావాన్ని వెల్లడించారు.

ఫాక్‌లాండ్స్ సమీప దీవుల్లో భూకంపం

హాంగ్‌కాంగ్, మే 7

ఫాక్‌లాండ్స్ దీవులను ఆనుకుని ఉన్న సౌత్ సాండ్‌విచ్ దీవులలో నేడు తీవ్రమైన భూకంపం సంభవించింది.

కుటుంబ పింఛన్ పథకం సవరణ

న్యూఢిల్లీ, మే 7:

కుటుంబ పింఛను పథకంలో చేరిన వారికి ఎక్కువ ప్రయోజనాలను కలిగించడానికి గాను ప్రభుత్వం ఆ పథకాన్ని సవరించింది.

ఈ పథకంలో చేరినవారు ఒక ఏడాది తర్వాత ప్రయోజనాన్ని పొందుతారు. ఈ సదుపాయం ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది. ఇదివరలో చేరిన రెండేళ్ళ అనంతరమే ప్రయోజనం పొందేవారు. ఈ విషయమై అధికార ప్రకటన వెలువడింది.

ప్రభుత్వం కనీస పింఛనును నెలకు రు. 50 గా నిర్ణయించింది.

విజయవాడలో ముఖ్యమంత్రి

విజయవాడ, మే 7

ముఖ్యమంత్రి శ్రీ టి. వెంకట్రామ్ ఈ రోజు ఉదయం ఇక్కడికి వచ్చారు

ఉష్ణోగ్రత

గరిష్ట	38 సెం. డి.
కనిష్ట	27 సెం. డి.
గాలిలో తేమ	22 శాతం

రాష్ట్ర కాంగ్రెస్ (ఎస్) వ్యవస్థలో కార్యకర్తలకు ప్రాధాన్యత

హైదరాబాదు, మే 7:

కార్యకర్తల ప్రాతినిధ్యతపై రాష్ట్రంలో పార్టీని నిర్మించాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ (ఎస్) కమిటీ నిర్ణయించింది. కార్యవర్గ సమావేశం ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు విలేకరులతో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు.

ఇప్పుడు కార్యకర్తలలో పాలు ప్రాతినిధ్యాన్ని కూడగట్టడం రాతాలని నిర్ణయించిందన్నారు.

గ్రామీణ రైతులను, చేతి పనివారినీ, వ్యవసాయ కార్మికులనూ తమ పక్షం వైపుకి తెచ్చి ఈ నిరాలలో చురుకైన వారికి పార్టీ కార్యకలాపాలలో శిక్షణ యివ్వటానికి తమ పార్టీ పూనుకుంటుందని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసన సభలకు ఎప్పుడు ఎన్నికలు జరిగినా పోటీ చేయాలని తమ పార్టీ నిర్ణయించినట్లు శ్రీ రాజు వెల్లడించారు. ఇందిరా కాంగ్రెస్‌ను గద్దెదించే నిమిత్తం తమ పార్టీ అన్ని శిబిరాలలో మా కనీసం 300 మందికి శిక్షణ యివ్వడం జరుగుతుంది

కాంగ్రెస్ పార్టీ అక్టోబరులోపాయిలో సంస్థాపరమైన ప్రాతినిధ్యత ఎలాగూ లేదనీ, ప్రజాభిమానం పైనే యింత వరకూ చెప్పుకుంటూ వచ్చిందని శ్రీ వి. బి. రాజు అన్నారు. తమ పార్టీ యిప్పుడు కార్యకర్తలలో పాలు ప్రాతినిధ్యాన్ని కూడగట్టడం రాతాలని నిర్ణయించిందన్నారు.

ప్రతి వవలెలోనూ సీట్ల సర్దుబాటు నిసుకుంటుందని ఆయన అన్నారు.

ఇందులో తప్పేమీలేదని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. ఈ ఎన్నికలలో సిద్ధాంత సంబంధమైన వివాదాలు లేవనీ, రాజకీయంగా కార్యసాధన ముఖ్యమనీ ఆయన అన్నారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు తక్షణం ఎన్నికలు జరిపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా రాష్ట్రపార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

మాజీ ముఖ్యమంత్రి గత సంవత్సరం క్రితం శంకుస్థాపన చేయబడిన పోలవరం ప్రాజెక్టుని ప్రారంభం కాకుండా ఆపవ్రం జరుగుతున్నదని, యుద్ధ తాత్కాలికం స్థపించి జరుగుతున్నదని ప్రధాని తెలియ జేశారు.

శ్రీమతిగాంధీ అనేక ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగించారు, పార్టీనుంచి వెళ్ళిపోయిన కార్యకర్తలు పూనుకుంటుంటారని ప్రజలు ధైర్యంగా ఎదుర్కొని వారిని శాశ్వతంగా తూపుమాపాలని ఆమె సూచించారు.

పార్టీనుంచి కార్యకర్తలు తమ పార్టీ సమావేశాలకు అంకితభావం కలిగివున్నారని ఆమె చెప్పారు. కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు హత్య చేయబడిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు.

ప్రధాని విలేకరులతో మాట్లాడుతూ సమావేశాలను జరుపుకో నివ్వకపోతే అదేం ఎన్నికలని ప్రశ్నించారు. తాము ఓట్లు వేయలేకపోతామేమోనని వలుపులు తయారుచేస్తున్నారని ఆమె చెప్పారు

దౌష్ట్యాలను అరికట్టాలని ఎన్నికల సంఘాల ప్రజలు నిర్భయంగా ఎటువంటి ప్రమాదం లేకుండా ఓటు వేసేటు చూడాలని ఆమె కోరారు.

కాంగ్రెస్ (ఐ) లోని అంతఃకలహాలే దౌర్జన్యాలకు, అరాజకానికి కారణమంటూ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు చేసిన ఆరోపణలను ఆమె ఖండించారు.

ఫాక్‌లాండ్ ఉపద్రవం గురించిమాట్లాడుతూ ఇప్పటికైనా ఈ సమస్యలు చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చునని శ్రీమతి గాంధి అన్నారు

రహస్య పర్యటనను వాయిదా వేసుకోవడానికి కారణం ఎమిటని ఒక విలేకరి ప్రశ్నించగా "నాకు ఇక్కడ అతి ముఖ్యమైన పనులు ఉన్నాయి" అని ఆమె జవాబిచ్చారు.

అణ్వాస్త్ర యుద్ధ ప్రమాదం: దేశ ప్రజలకు ప్రధాని హెచ్చరిక

కంకర్తి, మే 7:

అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం పొంచి ఉన్నట్టు ప్రధాని శ్రీమతి గాంధి దేశ ప్రజలను హెచ్చరించారు. ఎటువంటి అవాంతర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవడానికి వీలుగా దేశాన్ని పటిష్టం చేయాలని, అది ప్రతి భారతీయుని విధ్యుక్త కర్తవ్యమని ఆమె తెల్పారు.

అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం విషయంలో ప్రపంచ నాయకులు తన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నారని ఆమె చెప్పారు.

ఇప్పటికే సోయుజ నష్టపర్యవసానాలు జరుగుతున్నాయని, యుద్ధ తాత్కాలికం స్థపించ బడుతున్నదని ప్రధాని తెలియ జేశారు.

శ్రీమతిగాంధి అనేక ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగించారు, పార్టీనుంచి వెళ్ళిపోయిన కార్యకర్తలు పూనుకుంటుంటారని ప్రజలు ధైర్యంగా ఎదుర్కొని వారిని శాశ్వతంగా తూపుమాపాలని ఆమె సూచించారు.

పార్టీనుంచి కార్యకర్తలు తమ పార్టీ సమావేశాలకు అంకితభావం కలిగివున్నారని ఆమె చెప్పారు. కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు హత్య చేయబడిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు.

ప్రధాని విలేకరులతో మాట్లాడుతూ సమావేశాలను జరుపుకో నివ్వకపోతే అదేం ఎన్నికలని ప్రశ్నించారు. తాము ఓట్లు వేయలేకపోతామేమోనని వలుపులు తయారుచేస్తున్నారని ఆమె చెప్పారు

దౌష్ట్యాలను అరికట్టాలని ఎన్నికల సంఘాల ప్రజలు నిర్భయంగా ఎటువంటి ప్రమాదం లేకుండా ఓటు వేసేటు చూడాలని ఆమె కోరారు.

కాంగ్రెస్ (ఐ) లోని అంతఃకలహాలే దౌర్జన్యాలకు, అరాజకానికి కారణమంటూ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు చేసిన ఆరోపణలను ఆమె ఖండించారు.

ఫాక్‌లాండ్ ఉపద్రవం గురించిమాట్లాడుతూ ఇప్పటికైనా ఈ సమస్యలు చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చునని శ్రీమతి గాంధి అన్నారు

రహస్య పర్యటనను వాయిదా వేసుకోవడానికి కారణం ఎమిటని ఒక విలేకరి ప్రశ్నించగా "నాకు ఇక్కడ అతి ముఖ్యమైన పనులు ఉన్నాయి" అని ఆమె జవాబిచ్చారు.

గ్రామీణ నీటిసరఫరా పథకాలకు అదనంగా 3.35 కోట్లు

హైదరాబాద్, మే 7:

వర్తమాన సంవత్సరంలో గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలకు ప్రణాళికా కేటాయింపులు రు. 21.65 కోట్ల నుండి రు. 25 కోట్లకు పెంచడం జరిగింది.

ఉన్నతస్థాయి సమావేశంలో మంచి నీటి సమస్యను సమీక్షించిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ టి. వెంకట్రామ్ పైవివరాలను వెల్లడించారు. సమావేశానికి అధ్యక్షమంత్రి శ్రీ కె. ప్రభాకరరావు, పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ రాం భూపాల్ రెడ్డి, గ్రామీణమంచినీటి సరఫరా మంత్రి శ్రీ పి. గోవిందరెడ్డి హాజరయ్యారు.

గ్రామంలో మంచి నీటి వసతులు కల్పించేందుకు అదనంగా యివ్వడం జరుగుతుంది. రు. 3.35 కోట్లు కేటాయించేందుకు నిర్ణయించారు.

ఆరవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో అన్ని గ్రామాలకు మంచినీటివసతి కల్పించేందుకు రు. 168.4 కోట్లు అవసరమవుతుందని అంచనా వేయడం జరిగింది. రు. 138.64 కోట్లు ఈ వరకే కేటాయించబడింది. తక్కిన రు. 30 కోట్లు సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోబడుతున్నవి.

పి. ఎఫ్. పై వడ్డీ రేటు పెంపు

న్యూఢిల్లీ, మే 6:

1982-83 సంవత్సరానికి ప్రావిడెంట్ ఫండ్ పై యిచ్చే వడ్డీరేటును 8.75 శాతానికి పెంచారు.

1981-82 సంవత్సరానికి యిచ్చిన వడ్డీరేటు కన్నా యిది 25 పైసలు ఎక్కువని అధికారప్రకటనలో తెలియజేయబడింది.

కలెడోస్కోప్

'మంచినీళ్ళు అడిగావు కాని వేడిగా ఓ కప్పు కాఫీ అయితే వెంటనే యిస్తానంటుంది మా ఆవిడ'

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

ప్రకటన

ప్రొద్దుటూరు మునిసిపల్ ఏరియాలోని ఇరాయం ఏరియా పోలీసు బీటు కు కడుటుగా కొత్తగా కట్టబడిన ఏడు టెండర్ల షాపు రూములు 1-6-1982 తేదీ నుండి 31-3-1985వ తేదీ వరకు గుత్తలకు ఇచ్చుటకు 20.5.1982తేది గురువారము ఉదయం 11 గంటలకు మునిసిపల్ ఆఫీసులో కమిషనరు వారిచే బహిరంగ వేలము చేయబడును.

వేలములో పాల్గొనువారు ధరావత్తు ఒక్కొక్క షాపునకు రు. 1500/-ల చొప్పున చెల్లించి సొల్వెన్సీ మరియు ఎంకంబరెన్సు సర్టిఫికేట్లు జతపరచి పాల్గొనవచ్చును. ఇందులకు పూర్తి వివరములు ఆఫీసు పనివేళలు కాలములో మునిసిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును.

ఎ. సుందరరాజన్, కమిషనర్

ప్రొద్దుటూరు మునిసిపల్ కమిటీ. తేది 1-5-82

అయినంపూడి గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

కృష్ణా జిల్లా, పెనుగ్రు పంచాయితీ సమితిలో అయినంపూడి గ్రామ పంచాయితీ పరిధిలో గల ఊరి దిగువ మదుపాలించిన పనికి సీలు చేసిన టెండర్లు వరదు పంచాయితీ వర్కుస్ గారిచే ది. 17-5-1982 తేదీ సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. సదరు టెండర్లు ఆరోజు సా. 4.30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

పని పేరు: 1. గ్రామంలోని రామాలయం పిరికి మట్టివేసి రబ్బీసువేయుట, ఎస్టిమేటు విలువ రు. 5,800

రు. 290.

(సం) ఎస్. కుటుంబరావు, అయినంపూడి, పర్యంత్. తేది 2-5-82.

ఎస్. ఎస్. ఎల్. సి. పాసై తరువాత 'బాలాజీ' టీచరు ట్రైనింగ్ పూర్తిచేసి ఎయిడెడ్ కాన్వెంట్‌లో 1నెలకు రు. 450/- జీతంతో టీచరుగా పనిచేస్తూ 32 సం. వయసు కలిగి చక్కటిరూపు విడాకులు తీసికొని సుమారు 50, 60 వేల ఆస్తి కలిగి ఉన్న 'కమ్మ' తువరికి అదే కులానికి చెందిన, వరుడు కావలెను. భార్య చనిపోయిన, విడాకులు తీసుకున్న వరుడయిన పరవాలేదు. ఏదైన ఉద్యోగం చేస్తున్న గుణవంతుడైన వరునికి ఆస్తి లేకపోయినా పరవాలేదు.

వివరములకు : బాక్స్‌నెం.626

కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ.

ఏజెంట్లు కావలెను

1983 కాలెండర్లకు అర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. 500 దిక్షినులు. 50% కమీషను. ఆకర్షణీయమైన బోనసు. ఉచిత వివరాలకు వ్రాయండి. Vimal Fine Arts, Sivakasi.626123.

ఏజెంట్లు కావలెను

1983 క్యాలెండర్లకు అర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. 50% కమీషను. చక్కని బోనసు, ఉచిత వివరాలకు వ్రాయండి. Gwalior Printographs, P.B.No 345, Sivakasi- 626123.

ఏజెంట్లు కావలెను

1983 కొత్తముల క్యాలెండర్లు మరియు కీ చైనులకు అర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. ఎక్కువకమిషన్, బోనసు

Sri Viswam Fine Arts, P.B. No. 317, Sivakasi-626123.

కావలెను

(1) రిటైర్డు బి.ఇడి., (2) బి.ఇ.డి (పూర్తి కానివారైనను) (3) పోస్టు గ్రాడ్యుయేట్స్, (4) తెలుగు, హిందీపండితులు, (5) వర్కరునుండి 5సంవత్సరాల (లోపున అనుభవంగల ట్రైనింగ్‌కానివారైనను —(స్త్రీలు), (6), బి.ఇ.టి. (పురుషులు) విశ్వభారతి విద్యానికేతన్ గుడివాడ—521301, కృష్ణా జిల్లా.

సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాదు

గ్రూపు 'సి' & 'డి' ఉద్యోగుల యూనిఫారమ్స్‌కొరకు 12500 మీటర్ల ఖాకీ డుయాటి ఫాబ్రిక్‌ను బిడ్డింగ్ పద్ధతిలో సరఫరాకు సీలు చేసిన టెండర్లు 31.5.82 నాడు సా. 3. గం. వరకు అందుకోబడి, 1.6.82 నాడు ఉ. 11 గం.లకు డైరెక్టర్ సిత్ సెంట్రల్ సర్కిల్, సర్వేలన్ ఇండియా, హెచ్. నెం. 3-4-526/38, బర్కత్‌పురా, హైదరాబాద్—50002. వి. వి. వారిచే కోరబడుచున్నవి. సదరు పత్రములు (1) అంగుళానికి 29/30 పోగులు (డబుల్) (2) అంగుళానికి పిక్స్25నుండి 28వరకు (డబుల్) (3) పొడవు మీటరు250 నుండి 270 గ్రాముల వరకు బరువు, (4) వస్త్రం వెడల్పు 69/70 సెంటీమీటర్లు వుండాలి. టెండరు డాక్యుమెంట్లు ఈ డైరెక్టరేట్ యొక్క డైరెక్టర్‌గారి పేర్న రు. 5 లకు డిమాండు డ్రాఫ్టుతో వ్రాతమూలకమైన అభ్యర్థనకు జతపర్చి పంపి 8.5.82 నాడు అంతకు ముందుగా పొందవచ్చును. విజయం పొందిన టెండరు దారుడు పనిగ్రి విలువలో 5% పర్ సెక్యూరిటీ డిపాజిట్ క్రింద డిమాండు డ్రాఫ్టు/బ్యాంకు డ్రాఫ్టుద్వారా చెల్లించి పంపి వుంది. davp 514(4)/82

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

పోలవరం ప్రాజెక్టుపై త్వరలో నివేదిక

రాజమండ్రి, మే 8: పోలవరం బ్యారేజి నిర్మాణం కార్యక్రమంపై రాష్ట్ర నీటి వనరుల శాఖ ఉన్నత విభాగం తన పూర్తి నివేదిక జూన్ నెలాఖరుకు పంపగలదని, ఆ తరువాత కేంద్ర జలసంఘం వివిధ శాఖలు ఈ నివేదికను సమగ్రంగా పరిశీలించగలవని కేంద్ర జల సంఘం చైర్మన్ శ్రీ ఆర్. ఘోష్ మొన్న రాత్రి ఇక్కడ పత్రికలవారితో ముచ్చటిస్తూ తెలిపారు.

పోలవరం బ్యారేజి నిర్మాణం స్థలం విషయంలో కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ ఇంజినీరు శ్రీ కె. ఎల్. రావు అనుమానాలు వ్యక్తం చేసినట్లు తమకు తెలియదని, ఆ విషయంలో కేంద్ర జలసంఘానికి అధికారపూర్వకంగా ఎటువంటి అభిప్రాయాలు డా. రావు తెలుపలేదని శ్రీ ఘోష్ ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

డాక్టర్ రావు తన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపి ఉండవచ్చునని, వారి వద్ద నుంచి సూచనలు, సలహాలు వచ్చిన ఎడల వాటిని పరిశీలించగలమని అయిన చెప్పారు.

పోలవరం బ్యారేజి నిర్మాణం కార్యక్రమానికి కేంద్ర జలసంఘం ఆమోదం 1983వ సంవత్సరాంతమునకు తెలుపగలదని శ్రీ ఘోష్ తెలిపారు.

ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 7వ పంచవర్ష ప్రణాళిక కాలంలో బ్యారేజి నిర్మాణ కార్యక్రమం మరుకుగా సాగగలదని చెప్పారు. బ్యారేజి నిర్మాణ కార్యక్రమం 15 సంవత్సరాలకు పైగా పట్టవచ్చునని అయిన అన్నారు.

బ్యారేజి నిర్మాణానికి కావలసిన నిధులు సమకూర్చుకొనడంలో రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని అయిన చెప్పారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం గురించి ప్రయత్నించవచ్చు గదా అని ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా శ్రీ ఘోష్, ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వమే తన నిధులను సమకూర్చుకొని నిర్మాణ కార్యక్రమం ప్రారంభించవలసి ఉంటుందని ఆ తరువాత ప్రపంచ బ్యాంకును సంప్రదించవచ్చునని తెలిపారు.

బ్యారేజి నిర్మాణ కార్యక్రమం విషయంలో ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జలసంఘానికి పంపించిన నివేదిక సంతృప్తికరంగా ఉందని శ్రీ ఘోష్ అన్నారు.

దేశంలోని నదీ జలాలను పూర్తిగా వినియోగించుకొనేందుకు ఒక సమగ్రమైన కార్యక్రమం చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ నీటి వనరుల అభివృద్ధి సంస్థను ఏర్పాటుచేయనున్నదనీ, ఇందు కోసం ప్రభుత్వం 107 కోట్ల రూపాయలు కేటాయించిందని. శ్రీ ఘోష్ చెప్పారు. ఈ సంస్థ దేశంలోని వివిధ నదులలో అవసరంగా ఉన్న వరదలను పరిశీలించి ఒక సమగ్ర నివేదికను సమర్పించగలదని అయిన తెలిపారు.

శ్రీ ఘోష్ మొన్న పోలవరం బ్యారేజి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అంతకు ముందు ఆయన విశాఖపట్నంనుండి వస్తూ బ్యారేజి ఎడమ కాలువ మార్గములో ప్రధాన ప్రాంతాలను సందర్శించారు.

200 కిలో మీటర్ల పొడవు ఉండే ఈ కాలువ ద్వారా విశాఖ ఉక్కు కర్మాగారానికి నీరు సరఫరాఅవుతుంది.

శ్రీఘోష్‌వెంట కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీరు శ్రీ జి. ప్రసాద్, డిప్యూటీడైరెక్టరు శ్రీ ఎస్. ఆర్. టోలే రాష్ట్ర దర్యాప్తు విభాగం చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. వి. ఎం. కృష్ణ, సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ ఎస్. వి. రాజపతిరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఆర్. ఎస్. ఎస్. మూర్తి ఉన్నారు.

శ్రీ ఘోష్ మొన్న సాయంత్రం ధవళేశ్వరంలోని గోదావరి బ్యారేజినిర్మాణమును సందర్శించారు. బ్యారేజి చీఫ్ ఇంజనీరు శ్రీ డి. శ్రీనివాసులు, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆప్పారావు, సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ రూల్‌బేగ్ తదితర అధికారులు ఉన్నారు. శ్రీ ఘోష్ నేడు హైదరాబాదులో పోలవరం బ్యారేజి సమూనాలను ఇతర సాంకేతిక వివరాలను పరిశీలించి అధికారులతో చర్చలు జరుపుతారు. (కం)

మే 9 న విడుదల చేయబడనున్న శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ స్మారక తపాలా బిళ్ళ.

భూగర్భంలో అమెరికా అణుపాటవ పరీక్ష

వాషింగ్టన్, మే 7:

అమెరికా 6 వ తేదీన భూగర్భంలో అణుపాటవ పరీక్ష జరిపింది. దీనిశక్తి 20 కిలో టన్నులు.

నెవడాలో జరిగిన ఈ పరీక్ష ఈ సంవత్సరం అమెరికా జరిపిన అణుపాటవ పరీక్షలలో బిందపది.

పరకాల బంద్

వరంగల్, మే 7:

వరంగల్ జిల్లా పరకాల పట్టణంలో జి. జె. పి. ఆధ్వర్యంలో బంద్ జరిగింది.

వెంకటాపురం గ్రామ సర్పంచ్ హత్యకు నిరసనగా జి. జె. పి. ఈ బంద్ నిర్వహించింది. (హి.వ)

థియేటర్లలో ఈరోజు

హిందీ చలన చిత్రం. మీనాక్షి పంచరత్న కీర్తనలు, ఫిమిదిసాల్ సంగీత సృష్టి ప్రదర్శన.

మిర్యాలగూడలో యువకునిపై దాడి

మిర్యాలగూడ, మే 7:

ఈ పట్టణంలో గడియారాలు రిపేరు చేసే ఒక యువకుడిపై కొందరు వ్యక్తులు కత్తులు, గొడ్డళ్ళతో దాడి జరిపి తీవ్రంగా గాయపరచారు. పోలీసులు దాడి జరిగిన ప్రదేశానికి వెళ్ళి గాయపడ్డ యువకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. యువకుడు తరువాత హైదరాబాద్‌లో జరిపిన సర్జరీ మేజర్ సర్జరీ అని తెలిసింది. యువకుడు తన పై హత్యాప్రయత్నానికి కారణం, దాడి జరిపిన తీరులోని ఒకరికి చెల్లెలితో అక్రమ సంబంధం కలిగి ఉండటమని చెప్పుచున్నారు. పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

"మార్క్సిస్టులకు ఓటు, తిరోగమనానికి ఓటు"

మాలా (కేరళ), మే 8: మార్క్సిస్టు ప్రంట్ అధికారంలోకి వస్తదానికి వోటు వేయటమంటే కేరళ తిరోగమనానికి వోటు వేయడమేనని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి రాష్ట్ర ప్రజలకు హెచ్చరించారు.

కేరళలో మార్క్సిస్టులు నాయకత్వం వహించిన ప్రభుత్వం ప్రణాళిక సంఘం చర్చలలోగాని, జాతీయ మండలి చర్చలలోగాని, ఇతర సమావేశాలలో గాని కేంద్రంతో తలపడే విధానాన్నే అవలంబించిందని ఆమె అన్నారు.

కేంద్రంతో చేయి చేయి కలపడం ద్వారా రాష్ట్రంలో వివిధ అభివృద్ధి [illegible] అమలు జరుపవచ్చునని ఆమె అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్‌కు వోటు చేయవలసిందిగా మాలా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. (మాలా నియోజకవర్గం నుంచికూడా శ్రీ కరుణాకరన్ పోటీ చేస్తున్నారు). యు. డి. ఎఫ్. ప్రభుత్వం రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకొని రాగలదని ఆమె గట్టిగా చెప్పారు.

"మీరు మార్క్సిస్టు పరిపాలను కని చూశారు. ప్రతిచోటా రాజకీయ హత్యలూ ప్రజల వేధింపులే" అని ఆమె అన్నారు.

శ్రీ కరుణాకరన్ మాట్లాడుతూ రాష్ట్ర [illegible] మార్క్సిస్టుల [illegible] అలజడులు కాబోదని హామీ యిచ్చారు.

గురువాయూర్ గుడిలో

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గురువాయూర్ దేవాలయంలో నేటి ఉదయం గురువాయూరప్పను సేవించారు.

శ్రీమతి గాంధి కృష్ణ భగవానుని విగ్రహం ఎదుట 5నిముషాలసేపు మౌనంగా నిలబడి ప్రార్థనలు చేశారు. ప్రధాని దేవాలయం హుండీలో కానుక వేశారు.

గురువాయూరప్ప బొమ్మ ఉన్న ఒక లాకెట్‌ను, భూలోక వైకుంఠం అన్న గ్రంథం అంగ్లం, హిందీ ప్రతులను దేవస్థానం [illegible]

అప్పు తీసుకొనకపోయినా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 8: అప్పు తీసుకొనకపోయినా రిజిస్టరు నోటీసు మాత్రం జారీ అయిన ఉదంతం తెలియవచ్చింది.

పెడగురాళ్లకు చెందిన శ్రీ పున్నం వెంకటేశ్వర్లు స్టేటు బ్యాంకు నుంచి ఏ రుణం తీసుకోన లేదు. కాని, బ్యాంకు నుంచిరు. 800ల అప్పు ,దానికివడ్డీతో కలిపి మొత్తం రు. 920.23 పైసలు చెల్లించాలని ఆ వ్యక్తికి రిజిస్టరు నోటీసు మాత్రం జారీ అయింది.

నోటీసును తీసుకొని బ్యాంకు వెళ్లి అడిగినపుడు ప్రశ్నిస్తే ఆక్కడి వారు కటువుగా మాట్లాడారు.

బినామీ బదలాయింపుల ద్వారా పెద్ద మొత్తాలను స్వాహా చేయడమే గాక అమాయకులైన గ్రామీణులను వేధిస్తూండటాన్ని తెలుగు దేశం నాయకుడు డా.యలమంచిలి శివాజీ ఒక ప్రకటనలో ఖండించారు.

పట్టణ భూమి భూముల వ్యవహారం

పట్టణాలలో పెద్ద ఎత్తున భూమి స్థలాలు గలవారు సరియైన పట్టం నుంచి మినహాయింపు పొందేందుకు కొందరుబడా వ్యక్తులు ముఖ్య మంత్రి, తదితరులపై వత్తిడి తెస్తున్నారని డా. శివాజి ఆరోపించారు.

గత నాలుగైదేళ్ల కాలంలో పట్టణాలలో అన్నుల విలువ 20 రెట్లు కు పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

పట్టణ భూ పరిమితి వ్యవహారాలను చూసేందుకు ఏర్పాటైన కార్యాలయాలు వసూళ్ల కేంద్రాలుగా మారాయని, ఎకరాకు పది వేలు చొప్పున వసూలు చేయబడుతున్నదని, ఎంత తక్కువగా అంచనావేసినా వంద కోట్ల రూపాయలు ఈ కార్యాలయాలకు ముట్టిందని ఆయన ఆరోపించారు.

ఈ కార్యాలయాల నిర్వహణ కోసం సిబ్బంది పై కోట్లు ఖర్చు అవుతున్నా, ఇంతవరకు మిగులు భూమిని చూపించలేక పోయాయని, పీ దరఖాస్తు త్రోసివుచ్చకుండా లోపాయికారిగా వ్యవహరిస్తున్నాయని ఆయన వివరించారు.

ప్రభుత్వం ఈ చర్యల పట్ల మేల్కొనాలని ఆయన హెచ్చరించారు.

రాష్ట్రంలో ప్రభుత్వం పని తీరును కూడా ఆయన నిశితంగా విమర్శించారు.

రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే అసలు ప్రభుత్వం అనేది ఉన్నదా అనే అనుమానం కలుగుతున్నదని, హత్యలు, బస్సుల ప్రమాదాలు, చూస్తుంటే శాంతి భద్రతలు ఏ రీతిన ఉన్నదీ అవగతమవుతుందని, రాష్ట్రంలో ప్రభుత్వ పని తీరు పట్ల ప్రజలు అత్యంతంగా వ్యవహరించాల్సిన తరుణం ఆసన్నమైందని డా.శివాజీ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

ఆయుర్వేదం వైద్యంద వైఖరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 8: ఆయుర్వేద వైద్య విధానంపట్ల, ఆయుర్వేద వైద్య విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృంద వైఖరిని అవలంబిస్తున్నదని విజయవాడలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. రమణరాజు ఒకప్రకటనలో పేర్కొన్నారు.

ఆయుర్వేద కోర్సు చదువుతూ, ఆధునిక అవుషధాల వాడకాన్ని అనుమతించాలని ఈ విద్యార్థులు కోరుతూండటంలోగల అవుచిత్యం నివిటన్న అనుమానం కలగడం సహజమని, అయితే అందుకు తగిన కారణాలు ఉన్నాయని ఆయన వివరించారు.

23ఏళ్లగా ఆయుర్వేద విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

1970లో నియమించబడిన కుర్రా కమిటీ తన నివేదికలో ఆయుర్వేద వైద్య విద్యార్థులు ఆధునిక అవుషధాలను వాడేందుకు వీలుగా స్వల్పకాలికమైన శిక్షణ ఇవ్వవలసిందిగా సిఫార్సు చేసి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

పోలియో, క్షయ, కుష్ఠు రోగాంటిజెన్, కలర, మసూచి, అట్టమ్మ మున్నగు వ్యాధుల నిరోధానికి ఆయుర్వేదంలో తగిన ఇంజక్షన్లు లేవని కూడా ఆయన వివరించారు.

విజయవాడ, వరంగల్లు, హైదరాబాద్‌లలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులకు ఏటా రు. 80 వేల విలువైన 60 రకాలైన ఆధునిక అవుషధాలను సరఫరా చేస్తూ, ఆయుర్వేద వైద్యులకు చట్టపరమైన రక్షణ కల్పించకుండా ప్రభుత్వం ద్వంద వైఖరిలో వ్యవహరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ఆధునిక అవుషధాలు వాడకుండా శస్త్ర చికిత్సలు, మెటర్నిటీ, ఇంకా ఇతర అత్యవసర విభాగాలను నిర్వహించడం సాధ్యంకాని విషయమని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ కోర్కెను సానుభూతితో చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రచయితలకు సహకార పథకం

విజయవాడ, మే 8: రచయితలు,విమర్శకులకు సహాయ పడేందుకు గాను పుస్తక ప్రచురణ సహకార పథకాన్ని ఒక దానిని సాంస్కృతిక సమాఖ్య (యువ సాహితి) ప్రారంభించింది. వివరాలకు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. శరత్‌కుమార్, నున్న, విజయవాడ 521212 చిరునామాను సంప్రదించవచ్చును.

రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి

హైదరాబాదు, మే 7:

రాష్ట్ర నృత్య అకాడమీ, సాహిత్య అకాడమీ, హైదరాబాద్ బెంగాలీ సమితి సమిష్టి ఆధ్వర్యాన రవీంద్రభారతిలో జరిగిన ఒక సమావేశంలో పలువురు వక్తలు రవీంద్రనాథ్ ఠాగూరుకు వివాళులర్పించారు.

త్రిపురనేని శివ, కళాకారుడు, స్వాతంత్ర్య సమర యోధుడు డా॥ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ ప్రసంగాన్యాసం చేస్తూ శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ ఒక అత్యుత్తమమైన పుష్పంవంటివారని. మన సాహితీ ఉద్యానవనంలో ఇటువంటి పుష్పం ఇప్పటివరకు వికసించలేదని అభివర్ణించారు. "విశ్వకవి" శ్రీ ఠాగూర్ ప్రపంచంలో చూడదగ్గవారు. అందువలనే స్వాతంత్ర్య సమర కాలంలో విదేశీ వస్త్రాలను తగులబెట్టండి అని మహాత్మా గాంధి ఇచ్చినపిలుపును ఆయన వ్యతిరేకించారని డా. చటోపాధ్యాయ తెలిపారు. శ్రీ రవీంద్రనాథ ఠాగూర్ కు నివాళి హేతువులో ప్రస్తుతం బతికున్న వారిలోగాయుడుకరమని ఆయన చెప్పారు.

సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బి. రామకృష్ణంరాజు సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ రవీంద్రుని జీవితాన్ని ప్రచారం చేయాల్సిన అవసరతను గురించి నొక్కి చెప్పారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

టక్, టక్, టక్ - సంధ్య 35, మీనా, శ్రీదేవి
మరాఠా దొంగ - కోదండ 70
చేటగాడు - సంగం
మరో మలుపు - పాలస్
గడసరి అత్త
పొగసరి కోడలు - శారద
ప్రేమాభిషేకం - విజయలక్ష్మి
లవకుశ - సత్యం 70
మాయాబజార్ - శ్రీ లక్ష్మీటాకీస్
బంగారుబాబు - శ్రీ కృష్ణచిత్రమందిర్
మామా అల్లుళ్ళ సవాల్
- బసంత్, పారడైజ్
పట్టం మొగుడు-
పట్టాలిరాని పెళ్ళాం - సత్యం 70
ఇంటి రామయ్య-
వీధిలో కృష్ణయ్య - శాంతి, చిత్రాలీ
బాలనాగమ్మ - సుదర్శన్ 35
డ్రైవర్ రాముడు - తారకరామ
ప్రేమమూర్తులు - వెంకటేశ్, రాజేశ్వర్
వివసాయం - సంధ్య 70, అలంకార్
డాక్టర్ - విజయాకర్ - సుధ, అంజలి, శోభన
కృష్ణార్జునులు - సుదర్శన్ 70, అప్సర, తిరుమల
గృహప్రవేశం - దేవి 70, వర్క
కోడలుపిలిపిస్తాం - బాలాజీ

హిందీ :

డయల్ 100 - విక్రాంతి, మనోహర్, సుధ 35, అంబ 70, గోకుల్ 70, స్కైలైన్, రాజాదీలక్స్
మేరాదారహా - రామకృష్ణ 70, శ్యామ్, సుదాదీలక్స్, సిటరాజ్, యశోధరా
షాకిర్ - పర్హీన్ 70
అమర్ - లత
యాస్ పట్ - దిలీప్
వారిస్ - సద్భావతి
పాగల్ - రామకృష్ణ 35
లైలా మజ్ను - కమల్
ధర్మాత్మ - శ్రీరమణ 70
వతన్ కోసమ్ - అశ
తీస్రీ ఆంఖ్ - ప్రభాత్ 35,
పక్ పక్ కి బాత్ - సన్న 35,
దేశ్ ప్రేమీ - వెంకటరమణ
అప్నా బనాలో - రామకృష్ణ 70
శ్రీమాన్ శ్రీమతి - పద్మావతి
డేవన్‌ధారా - రాయల్
ఉస్తాది ఉస్తాద్‌సే - ప్రభాత్ 70
అంగూర్ - సవ్‌రంగ్ విజయ్
ఉమ్రావ్ జాన్ - మహేశ్వరి 70
పూనమ్ - కల్పన
జెమినార్ - శాయిటాకీస్
జీతహిత్‌తోహ్ - అల్కా
ది గ్రేట్ గాంబర్ - మినర్వా

ఇంగ్లీషు :

లవ్‌బగ్ - పెర్లింగ్
వన్‌నిక్ ఎట్ హోంగింగ్ రాక్ - ప్లాజా
ది సెడ్యూసర్స్ - తపోన్
ఇన్వేషన్ ఆఫ్ ఆస్ట్రో నూన్‌స్టర్ - ఆనంద్
ది సమ్మర్ టైమ్ కిల్లర్ - అమరావతి 70
ఫ్లాస్టాచ్యూ - మినర్వా
ది నైలేంసర్స్ - కోర్ట్
డైమన్ ఆర్ పార్ - ఎవర్ - వరమేశ్వరి
ది లాస్ట్ బిట్ - జ్యోతి
మాడ్ మాక్స్ - వంశోద్ 70
ది 36వ్ చాంబర్ ఆఫ్ షావాలిన్ - శ్రీనివాస 35
ఫిస్ట్ ఆఫ్ ఫ్యూరీ - సంగీత్ 70

మలయాళం :

గుహ - ప్రింలాండ్

బాలమిత్రుల కథ - శ్రీ లక్ష్మీటాకీస్
ఎదురులేని మనిషి - కిషోర్
నేనూ మనిషినే - శాంతి
పట్టం మొగుడు.
పట్టాలిరాని పెళ్ళాం - సుదర్శన్ 70, చిత్రాలీ
ఇంటి రామయ్య-
వీధిలో కృష్ణయ్య - లత
మల్లె పందిరి - సుదర్శన్ 35
గృహప్రవేశం - అంజలి
ధారా పై డార్లింగ్
- దేవి 70, పారడైజ్
మాంగల్య బలం - శ్రీనివాస 35
సీతావతి సంసారం - శారద
యుగపురుషుడు - అలంకార్
కలుపుతీరం - తిరుమల 70
పెళ్ళినిచూడు - సత్యం 70
నూరవరోజు 116 - బసంత్
సత్యహరిశ్చంద్ర - సత్యం 70
కొత్త కోడలు - పద్మావతి

హిందీ :

తుమ్ హారేలిఏ - సరస్వతి, సంగీత్ 70
దో బదన్ - రాయల్
బొంబాయికా మహారాజా - సవ్‌రంగ్
మేరా గావ్ మేరా దేశ్ - ప్రభాత్ 70
జాదూ టోనా - ప్రభాత్ 35
అంగూర్ - మంజు
జెమిపాల్ - మహేశ్వరి 70
ప్యారా తెగాన - వంశోద్ 70
పాయల్ కి జంకార్ - దిలీప్
పీయా ఉస్తాద్ - అశోక్
వకీల్ - పర్హీన్ 70
అహసాన్ - పద్మావతి
ఆన్ - సన్న 35

ఇంగ్లీషు :

వర్ ఆఫ్ ఆస్ ఫిస్ట్ - సంగీత్ 70

మరాఠీ :

దాసీ - ప్రభాత్ 35

తమిళం :

మంగుడిమైనర్ -
47 నాటక్ -
పరస్పతిశపథం -
రాజవర్మయి - మినర్వా
పెట్టి - పద్మావతి, సెల్లిలో

హైదరాబాద్ సిటీ గ్రంథాలయ సంస్థ

కార్యాలయం, లైబ్రరీ రోడ్, అశోక్ నగర్, హైదరాబాద—500 020 (ఆం.ప్ర.)

లైబ్రరీ పుస్తక సేకరణ (లేక) బహిరంగ ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్. నెం. 1217 ఎడ్యుకేషన్ తేది25.10.81 ప్రకారం హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ మునిసిపల్ పరిధిలో ఇంటి పన్ను & ఆస్తి పన్ను యొక్క ప్రతి రూపాయిపైన 8 పైసలు వంతున పెంచిన రేటు ప్రకారం 1—4—1981 తేదీ నుండి పన్నులను విధించాలని గ్రంథాలయ సంస్థ తీర్మానించింది.

1960 పబ్లిక్ లైబ్రరీస్ చట్టం 20వ సెక్షన్ యొక్క సబ్ సెక్షన్(1) క్రింద విధించిన పన్నులను హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాలలో మునిసిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిచే వసూలు చేయబడును.

పై నిబంధన ఎరుక నిమిత్తమై ప్రకటించడమైనది.

(సం) ఇక్బాల్ ముజాఫర్ అహ్మద్, సెక్రటరీ, హైదరాబాద్ సిటీ గ్రంథాలయ సంస్థ.

DIPR No. 842/Advt/C2/82

ఉదయం సినిమాలు

తెలుగు :

టక్ టక్ టక్ - రాజేశ్వర్
డాక్టర్ చక్రవర్తి - అమరావతి 70
మోసగాళ్ళకు మోసగాడు - వెంకటేశ 70
కళానాయకుని కథ - కోదండ 70
అంగడి బొమ్మ - సంగం

హిందీ :

తుమ్ హారేలిఏ - సరస్వతి, సంగీత్ 70
దో బదన్ - రాయల్
బొంబాయికా మహారాజా - సవ్‌రంగ్
మేరా గావ్ మేరా దేశ్ - ప్రభాత్ 70
జాదూ టోనా - ప్రభాత్ 35
అంగూర్ - మంజు
జెమిపాల్ - మహేశ్వరి 70
ప్యారా తెగాన - వంశోద్ 70
పాయల్ కి జంకార్ - దిలీప్
పీయా ఉస్తాద్ - అశోక్
వకీల్ - పర్హీన్ 70
అహసాన్ - పద్మావతి
ఆన్ - సన్న 35

ఇంగ్లీషు :

వర్ ఆఫ్ ఆస్ ఫిస్ట్ - సంగీత్ 70

మరాఠీ :

దాసీ - ప్రభాత్ 35

తమిళం :

మంగుడిమైనర్ -
47 నాటక్ -
పరస్పతిశపథం -
రాజవర్మయి - మినర్వా
పెట్టి - పద్మావతి, సెల్లిలో

DIPR No. 842/Advt/C2/82

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — రహదార్లు మరియు భవనముల శాఖ

ప్రజాపనుల విభాగము
పోను నెంబరు—863

తంతి—మూవరుమేం, రోడ్సు బిల్డ్
మూవరింటెండింగ్ ఇంజనీయరు
రహదార్లు మరియు భవనముల శాఖ
వారి కార్యాలయము, కర్నూలు.

చిట్ టెండరు నోటీసు నెం. 1/82-83 తేది: 30-4-82

ఈ దిగువ కనబరిచిన పనులకు 'టెమినస్' కంట్రాక్టు పద్ధతిపైన మూవరింటెండింగ్ ఇంజనీయరు రహదార్లు మరియు భవనముల శాఖ, 'బి' క్యాంపు కర్నూలు వారిచే పిలవబడిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖలో తదనుగుణంగా తరగతులలో నమోదు చేయబడుచున్న కాంట్రాక్టర్లు వారిచే పేరు పొందిన కంపెనీల నుండి క్రింది 8 వ కాలములో కనబరిచిన కంట్రాక్టర్లు నుండి 10—6—82 వ తారీఖున పొయాంత్రము 3 గం.ల వరకు (హిందూదేశ కాలమానము (ప్రకారము) తీసుకోబడును. అదేరోజు 3.30 గం.లకు మూవరింటెండింగ్ ఇంజనీయరు వారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేత గాని తెరువబడును.

1. టెండరు షెడ్యూల్సు కొరకు సంప్రదించిన దరఖాస్తులు 6 వ కాలములో ఉదహరించిన ఆయా పనులకు స

టీవల రాష్ట్ర రెవిన్యూ శాఖామాత్యులు శ్రీ యస్. జనార్దనరెడ్డి సిద్దవటం తాలూకా సోమశిల ప్రాజెక్టు మునకకు గురికాబోతున్న రైతులనుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం.

కస్టమ్స్ గోడౌన్స్‌లో బంగారం, వజ్రాలు, కరెన్సీ

న్యూఢిల్లీ, మే 7: 1981 డిసెంబర్ 31 నాటికి కస్టమ్స్‌వారి గోడౌన్‌లో 42 కోట్ల రూపాయల విలువయిన దొంగరవాణా వస్తువులు గుట్టలు పడి ఉన్నాయి.

ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ ఎన్. ఎన్. ఒకోడియా నిన్న రాజ్యసభలో ఈ విషయాన్ని వెల్లడించారు. కస్టమ్స్ గోడౌన్లలో ఉన్న వస్తువులలో బంగారం, వెండి, వజ్రాలు రత్నాలు, మాణిక్యాలు, కరెన్సీ, గడియారాలు, మద్యం, విద్యుత్ సాధనాలు, సింథటిక్ వస్త్రాలు ఉన్నాయి.

సింథటిక్ వస్త్రాలు మొదలయిన విదేశీ వస్తువులను సహకార వినిమయ సంఘాలు, సూపర్ బజార్లు, సహకార భాండార్ల ద్వారా ప్రజలకు విక్రయించడానికి జాతీయ సహకార వినిమయ సమాఖ్యకు అప్పగించడం జరుగుతోందని మంత్రి చెప్పారు.

బి. జె. పి. మతతత్వం శ్రీమతిగాంధి విమర్శ

కొచ్చిన్ మే 7: భారతీయ జనతాపార్టీ మతతత్వంతల పార్టీగా ప్రధాని శ్రీమతిగాంధి అభివర్ణించారు. ఈ పార్టీ సభ్యులను సమీపించడానికి పట్టుదలతో కృషి సాగిస్తున్నదని ఆమె ఆరోపించారు.

కేరళలో సన్నిక ప్రచారసభలలో మాట్లాడుతూ ఆమె బి. జె. పి. తన ధోరణిని మారుస్తూ ఉన్నది. కాంగ్రెస్ (ఐ) తమతో చైనాతో స్నేహంగా ఉండాలని ప్రయత్నించినప్పుడు బి. జె. పి. తమను ఎగతాళి చేసిందని, అమెరికా చైనాతో స్నేహం చేసినప్పుడు ఆపార్టీ తన వైఖరిని మార్చుకుందని భారత్ చైనాపట్ల అవలంబిస్తున్న విధానం సరైనదికాదని అన్న

(4 వ కాలం చూడుడు)

త్పాల్ మహారాజ్ పవచన ప్రాధాన్యం

హైదరాబాద్ మే 7: మానవధర్మ సమ్మేళన్ ఇక్కడి [illegible] గాంధ్యులో ఇటీవల జరిగింది. దేశం [illegible] మూలలనుంచి వచ్చిన [illegible] ఉత్తమ సేవాసమితి ప్రతినిధు లేపాటు అన్నివర్గాలకు చెందిన వేలు [illegible] ఈ సమ్మేళన్‌లో పాల్గొని సత్పాల్‌జీ మహారాజ్ బోధనలను [illegible]గా విన్నారు. మానవజాతిలో కనిపించే విన్నత్వాలు తొలగిపోవడానికి ఆధ్యాత్మికజ్ఞానం ఒక్కటే మార్గమని మహారాజ్ అన్నారు. విద్యామంత్రి [illegible]. కేశవరావుకూడా ఈ సమ్మేళనలో పాల్గొన్నారు. మహారాజ్ బోధల [illegible] ఆయన మెచ్చుకున్నారు.

21 వ పాట్నాలో [illegible]జయ్‌గాంధీ [illegible] తల సమావేశం

పాట్నా, మే 7: శ్రీమతి మేనకా [illegible] ఈ నెల [illegible] ఇక్కడ జరుగనున్న సంజయ్ సమర్థకులా సమావేశంలో ప్రసంగిస్తారని తెలిసింది.

స్వర్గీయ సంజయ్‌గాంధి ఆదర్శాలను ప్రతిపాదించిన కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారంచేసి వాటిని క్రియాత్మకంగా అమలు జరిపేదుకే ఈ సమావేశాన్ని [illegible] నేస్తున్నామని బీహార్ యూత్ కాంగ్రెస్ (ఐ) మాజీ ప్రధానకార్యదర్శి నూతనంగా ఏర్పాటయిన సంజయ్ విచార్ మంచ్ అధ్యక్షుడు శ్రీ లలిత్ మోహన్‌సింగ్ నేడిక్కడ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. (హి స.)

నిడదవోలు ఆర్.ఎం.ఎస్ స్థితి

నిడదవోలు, మే 7: నిడదవోలు ఆర్. యం. యస్. భవనము 100 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించ బడినది. అందు 2 గదులు ఒక హాలు వున్నవి. ఒక గదిలో కార్డులు కవరు అమ్ముమా తపాలా ఆఫీసు పనిని నిర్వర్తిస్తారు. దాని వెనుక గదిలో తపాలా సంచులలోవచ్చిన ఉత్తరములు కేటాయింపు జరుగుతూ వుంటుంది.

దీనికి నిడదవోలు పరిసర ప్రాంతములు తపాలా సంచులే కాక, జంగారెడ్డిగూడెం సోలంపరం సుదూర ప్రాంతాలనుండి నల్లపురం కొవ్వూరు ప్రాంతముల నుండి తపాలా సంచులు వస్తాయి. ఈ సంచులు రోజూ వందల సంఖ్యలో తీసుకు రాబడి అదే రోజు కేటాయింపులు పూర్తయి తిరిగి పంపించడం జరుగుతుంది.

ఈ ఆఫీసు 24 గంటలూ పని చేస్తుంది. పోస్టాఫీసు పని పగలూ రాత్రి కూడా పని చేస్తుంది. గంట నుండి 2 గంటల తేడాలో తపాలా సంచులు, మెయిలు, గోదావరి, బావురా, మద్రాసు జనతా, కోణార్క్, సర్కార్ ఎక్స్‌ప్రెస్, విజయవాడ—వాల్టేరు పాసింజరు యెగువ వాలు బండ్లకు యెగుమతి చేసేదింపు కుంటూ వుండాలి.

సాయంత్రం 4 గంటల నుండిఉదయ 9 గం.వరకు యీలా యెగుమతి దిగుమతి కాబడే తపాలా సంచులు గుట్టలు లెక్కకు మించి వుంటాయి. దానికున్న ఆ హాలులో స్థలం సరిపోదు. గుట్టలుజాగా వుంచడానికి స్థలం సరిపోనపుడు కేటాయింపుకు బాధగా వుంటుంది. అందుచే ప్లాట్ ఫారం కూడా వాడుకుంటున్నారు. అక్కడనే కేటాయింపు, బట్లకు యెగుమతి చేసే సంచులు లాటు వుంచుచున్నారు.

అక్కడ ఆచ్ఛాదన రక్షణ యేమీలేదు యేవర్షం పడినా ఆ సంచులన్నీ తడిసిపోతాయి. ఆ సంచులు నీటి రక్షణ కల్పించే గుడ్డతో చేసినదైనా నలిగి నీరు లోపలకు ప్రవేశించి పుత్రరములు తడిసే ప్రమాదం కాస్త అదే కాక వాటికి రక్షణలేదు.

నిడదవోలు ప్లాట్‌ఫారము యెల్లపుడూ జనంతో నిండి వుంటుంది. పైగా రాజమండ్రి వైపు పోయే బండు యీ ఆర్. యం. యస్. ప్రాంతంలోనే అగుతాయి. వచ్చే పోయే వారేకాక, బట్లు యెక్కేవారు దిగేవారుతో త్రొక్కిసలాటగా వుంటుంది. యెవరయినా కొంపతీతనికో లేక పంచెనో పనికి వస్తుందనే దురుద్దేశ్యంతోనూ ఒక సంచి చేజిక్కించుకున్నా తెలిసే అవకాశం లేదు.

ఈ సిబ్బంది 70 మంది మాత్రమే వున్నట్లు చెప్పారు. అందు ఒక సిబ్బంది 20 మంది వుంటారట. సంచులు బట్లకు యెగుమతి చేయడం, దిగుమతి చేసే తీసుకు కావడం సంచులు సిద్ధపరుచడం, కేటాయించడం, తిరిగి సరిచేసి కట్టడం యీ పనులు 20 మంది పట్ల జరగడం కష్టసాధ్యమన్నదని మరి కొంత సిబ్బంది అవసరమని ఆ ఉద్యోగులు వాపోయారు.

కొంత మందిని రోజు పేపరు ఇచ్చే పత్రికపై తాత్కాలికోద్యోగులను నియమిస్తున్నారని, అనుభవములేని వారిచే పని చేయించడం కష్టసాధ్యమైనదని, యెవరి పొరపాటు జరిగినా తపాలా ఆలస్యము, విమర్శలకు గురికావడము జర్గుతోందని ఆ ఉద్యోగులు బాధ పడ్డారు.

రక్షణ, ఆచ్ఛాదనతో కూడిన స్థలము వచ్చే పోయే సంచులను కనరిపోయేది వుండాలన్ని, సిబ్బందిని పెంచాలన్ని కోరుతున్నారు.

బయటగుండెకాయతో పుట్టిన వింత శిశువు

బీజింగ్, మే 7: చైనా దక్షిణ ప్రాంతంలోని గాంగ్‌డంగ్ రాష్ట్రంలో రెండు కుటుంబానికి చెందిన స్త్రీకి ఆడశిశువు జన్మించింది. ఆ శిశువు రొమ్ము కుడిభాగంపై గుండెకాయ బయట ఉండటం ఆశ్చర్యపడ్డారు. చైనా డెయిలీ అనే పత్రిక ఆ చిత్రాన్ని ప్రకటించింది. ఏప్రిల్ 25 న పుట్టి పట్టినపుడు ఆ శిశువు బరువు 3.1 కిలోలు. గుండెకాయ బయట ఉండటం తప్ప ఆ శిశువు క్షేమంగా ఉంది.

నిశ్శబ్దం అమూల్యమైనది

ఖేతాన్

ఖేతాన్ ఫ్యాన్ పాటిలేనిది

విజయ ఎలెక్ట్రికల్స్
8—107, R.N.T. రోడ్
వరంగల్—506 002
ఫోన్: 4533

ఎక్కువ కాలం మన్నిక మరింత వెలుగుకు

INCEMA

ఇన్‌సీమా®

ఇప్పుడు [5] నాణ్యత ముద్ర గలది

సీమా బల్బులను మరియు ట్యూబులను హంగేరి దేశపు టంగ్‌స్రామ్ వారి సాంకేతిక సహకారముతో తయారు చేయబడినవి. ప్రతి సీమా బల్బు, ట్యూబు నిశితమైన అన్ని పరీక్షలకు లోనవుతూ 300 ఓల్టుల విద్యుచ్ఛక్తికి తట్టుకో గలదు.

APAR

అపార్ ప్రై. లి.

శేషపతి ప్రగతి నేడే

అపార్ ప్రై. లి., 24, ఎన్. ఎ. (బెర్రీ రోడ్, బొంబాయి-400 001.
ఫోన్: 251017, 254699 టెలెక్స్: 011-2726
టెలిగ్రామ్: 'INSULAST' బొంబాయి.

madison/APL/Tel.72046

స్టాకిస్టులు: మాధవి సేల్స్ కార్పొరేషన్, కొత్తపేట, మెయిన్ రోడ్, విజయవాడ (ఏ.పి.) ఫోన్: 77961 భారత్ ఏజెన్సీస్, 7-2-401, అశోక్ నగర్, మిషన్ స్కూలు వీధి, సికింద్రాబాద్ (ఏ. పి.) ఫోన్: 76595

వనితలకి మంచి అవకాశం!

జంట నగరాలలో

వనితల సమస్యలు

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో వనితా లోకం ఎన్నో రకాల సమస్యలు ఎదురుకుంటోంది.

వీటివి నలుగురి దృష్టికి తీసుకువస్తే అవి పరిష్కారం అయ్యే అవకాశాలు అధికం అవుతాయి.

ఇప్పటికే ఆంధ్రపత్రికలో వనితావాణి, విద్యారంగం — వేట సమస్య, నేటి గృహ సమస్య వంటి శీర్షికలద్వారా ఎన్నో రకాల సమస్యలకి పరిష్కారాలు చేశాము.

దాదాపు ఇరవయ్యి లక్షల జనాభా గల జంట నగరాలలో నివసించే వనితల కోసం ఒక ప్రత్యేకమైన శీర్షిక ప్రారంభిస్తే బాగా ఉంటుందని **జంట నగరాలలో వనితాలోకం సమస్యలు** అన్న శీర్షికని మొదలు పెట్టాము.

ఈ కొత్త శీర్షిక హైదరాబాదు, సికింద్రాబాదులలో నివసించే వనితలకి మాత్రం పరిమితం అయి ఉంటుంది.

జంట నగరాలలో వనితలు ఎన్నో సమస్యలు ఎదురుకుంటున్నారు.

ఏ సమస్యని గురించి అయినా సరే వనితలు తమకు తోచినది రాసి పంపితే మా కోరిక.

రచనలు 500 నుంచి 1000 అక్షరాల దాకా ఉంటే బాగా ఉంటుంది. ఇంతకు మించిన వాటిని వెయ్యటం కష్టం.

రాజధానిలోని వనితా లోకం కు కొత్త శీర్షికలో ఉత్సాహంతో పాలుగొని దానిని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము.

ప్రచురించిన ప్రతి రచనకీ రూ. 20 అ. పారితోషికం పంపుతాము.

రచయితలు తమ రచనలతో బాటు పోటోలు కూడా పంపితే రచనలతో బాటు వాటిని వెయ్యగలము. పోటోకి వెనుక రచయిత్రి సంతకం ఉండాలి.

నిబంధనలు:

★ రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే, కాగితానికి ఒక వంపు మాత్రమే పిరాతో రాసి ఉండాలి.

★ రచనలు సంపాదకుడు, ఆంధ్రపత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాదు—29 కి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

★ రచనలలో బాటు తమ స్వంత చిరునామా, గ్రామ మాత్రం పోస్టు జిల్లాగల కవరును జతపరచినవారికి ప్రచురణకి స్వీకరించబడని రచనలూ, పోటోలు త్రిప్పి పంపగలము.

★ తుది నిర్ణయము సంపాదకునిదే. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపటానికి వీలు ఉండదు.

★ రచనలు పంపే కవరు మీద స్పష్టంగా "జంట నగరాలలో వనితాలోకం సమస్యలు" అని రాసి ఉండాలి.

★ ప్రతి రచనతోనూ ఈ క్రింది కూపను జతపరచాలి. కూపను జతపరచని రచనలు ప్రచురణకి పరిశీలించడం జరుగదు. వ్రాత ప్రతిమీద వ్యాసం రచయిత్రి పేరు, పూర్తి చిరునామా రాసి ఉండాలి.

పేరు _____

పూర్తి చిరునామా _____

_____

_____

_____

తా. శ. స.

మార్క్సిస్ట్, ఇం. కాం. పై వాజ్‌పేయి విమర్శ

కొచిన్, మే 7: బి. జె.పి. మతతత్వ పార్టీగా పేర్కొన్న కాంగ్రెస్ (ఐ) మార్క్సిస్ట్ పార్టీలను భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీవాజ్‌పేయి నేటి రాత్రి తీవ్రంగా విమర్శించారు.

మార్క్సిస్ట్ పార్టీ అనుసరిస్తున్న హింసాయుత రాజకీయాలకు ప్రజాస్వామ్యంలో తావు లేదని ఆయన అన్నారు. కేరళలో తన 3 రోజుల ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు.

కాంగ్రెస్ (ఐ) అనుసరించిన తప్పుడు విధానాలే ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమని ఆయన అన్నారు.

"బి. జె.పి. లౌకిక భారతదేశానికి కట్టుబడి వుందే కాని, హిందూరాజును కోరడం లేదు. మైనారిటీలకు హక్కుల రక్షణకు గలదని ఆయన అన్నారు.

బి. జె.పి. కట్టుబడి ఉంది. అయితే మెజారిటీ వారి శ్రేయస్సుకు మాత్రం భంగం కలగరాదు" అని ఆయన అన్నారు.

ప్రజలు ప్రశాంత జీవనం గడపడం కోసమే కేరళలో మూడవ ఫ్రంట్‌ను తమ పార్టీ రూపొందించిందని శ్రీ వాజ్‌పేయీ వివరించారు.

అయితే కాంగ్రెస్ (ఐ) తో చేతులు కలపడం తనకు ఇష్టం లేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వంటి కాంగ్రెస్ (ఐ) పాలన గల రాష్ట్రాలలో కూడా నేడు సుస్థిరత లేదని, అందువల్ల కేరళలో కాంగ్రెస్ (ఐ) నాయకత్వాన గల ఫ్రంట్ ఏ విధంగా సుస్థిర ప్రభుత్వాన్ని కల్పించ గలదని ఆయన అన్నారు.

హేతుబద్ధంకాని మందుల మిశ్రమాలను ఏరివేసే కృషి

న్యూఢిల్లీ, మే 7: హేతుబద్ధం కానట్టివి లేదా అనవసరమని భావించిన 18 రకాల నిర్ణీత మోతాదు మందులను పూర్తిగా లేదా పాక్షికంగా ఏరివేయ్యాలని, (డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్) చట్టం ప్రకారం శాసనబద్ధంగా ఏర్పాటయిన మందుల సాంకేతిక సలహా మండలి చేసిన సిఫారసును ప్రభుత్వం ఆమోదించింది.

పెట్రోలియమ్, రసాయనాలు, ఎరువులశాఖ మంత్రి తరపున రైల్వే శాఖ మంత్రి శ్రీ పి. సి. సేథీ రాజ్యసభలో కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ యీ సంగతి వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని అమలు జరిపేందుకనగా మైన ఆదేశాలు రాష్ట్రాలలోని కేంద్ర మందుల అధికారులకు జారీ చేశారని, ఎందుకనంటే యీ మందులను తయారు చేయడానికి అవసరమైన రైసెన్సులను వారే మంజూరు చేశారని ఆయనచెప్పారు.

శ్రీ సేథీ తన సమాధానం కొనసాగిస్తూ 18 రకాల మందుల మిశ్రమాలను తయారు చేసే బహు జాతుల సంస్థలూ, భారతీయ సంస్థలు కూడా విక్రయిస్తున్నాయన్నారు. దేశంలో తాజా సంస్థలు అనుసరిస్తున్న తయారు చేస్తున్న మందుల జాబితా జరిగింది. వర్తమాన దేశాలలో తయారైన ఆ మందులలో కొన్ని మందులు అవుషధ శాస్త్ర రీత్యా హేతుబద్ధం కానట్టివి, అనవసరమైనవని, చాలా మందులున్నాయనే విమర్శ వచ్చింది. ఆ విమర్శను దృష్టిలో పెట్టుకుని మందుల తయారీ, సలహా సంప్రతింపుల సంఘం నిర్ధారించిన మోతాదులో తయారవుతున్న 32 మందుల మిశ్రమాలను పరిశీలించేందుకు ఆ సంప్రతింపుల సంఘం ఒక ఉప సంఘాన్ని నియమించింది. మందుల తయారీ సంప్రతింపులు సలహా సంఘం 32 రకాల నిర్ధారిత మోతాదులో తయారయ్యే మందుల మిశ్రమాలను పాక్షికంగా లేదా పూర్తిగా ఏరి వెయ్యాలని తుదకు నిర్ణయించిందని మంత్రి వివరించారు.

(5 వ కాలం తరువాయి)

దని ప్రధాని తెల్పారు.

అన్నిదేశాలతో సత్సంబంధాలను కలిగి ఉండటమే భారత విదేశాంగ విధానమని ఆమె స్పష్టంచేశారు.

UPSC Advt. No. 19

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS

Ministry of Agriculture
1. One Asstt Lecturer in Engg & Surveying, Forest Res Instt & Colleges, Dehra Dun.
Pay : Rs. 650-1200. Age : Not exceeding 30 yrs. EQ : (i) Deg in Civil Engg or eqv. (ii) 3 yrs pract or teaching exp in the line.

Ministry of Commerce
2. One Sr Lecturer in Weaving, Dev Commissioner's Office for Handlooms, New Delhi. *(Resvd for SC).*
Pay : Rs. 700-1300. Age : Not exceeding 40 yrs. EQ : (i) Deg in Textile Tech or eqv OR Dip in Hondloom Tech or eqv. (ii) 3 yrs pract exp (5 yrs in the case of Dip holders in Handloom Tech) in a textile weaving/production establishment / Instt out of which at least 1 yr shd have been in Handlooms.

Ministry of Defence
3. One Scientist 'C', Aeronautical Dev Estt, Bangalore, R & D Orgn.
Pay : Rs. 1100-1600. Age : Not exceeding 30 yrs. EQ : (i) 2nd Cl Bachelor's Deg in Electronics Engg or eqv. (ii) 4 yrs exp in the design & dev of precision servo systems or stabilisation techniques for aerospace electro-optics systems.
4. One Scientist 'C', Aeronautical Dev Estt, Bangalore, R & D Orgn.
Pay : Rs. 1100-1600. Age : Not exceeding 30 yrs. EQ : (i) 2nd Cl Master's Deg in Physics or Applied Physics or eqv. (ii) 4 yrs exp in the design, Dev & evaluation of optical techniques for infrared & laser systems.
5. One Principal Design Offcr (Construction), Indian Navy.
Pay : Rs. 1300-1700. Age : Not exceeding 45 yrs. EQ : (i) Deg in Naval Architecture or eqv. (ii) About 8 yrs pract exp in Construction of Ships.

Ministry of Energy
6. Two Sr Programmers. *(1 post resvd for ST). Note :* Candidates called for Interview, may, if deemed necessary by the Commn, be required to appear for a written test before the interview.
Pay : Rs. 1100-1600. Age : Not exceeding 40 yrs. EQ : (i) Master's Deg in Maths/Statistics/Operations Research/Computer Sc or Deg in Engg or eqv. (ii) 5 yrs exp in programming on an Electronic Computer.

Ministry of Health & Family Welfare
7. One Lecturer in Surgery, Lady Hardinge Medical College & Smt. S.K. Hospital, New Delhi. *(Resvd for SC failing un-resvd).*
Pay : Rs. 1100-1800.+NPA on the following rates : 1 to 3 stages—Rs. 300, 4 to 6 stages—Rs. 350, 7 to 9 stages—Rs. 400, 10 to 12 stages—Rs. 450, 13 to 14 stages—Rs. 500 P.M. Age : Not exceeding 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad Deg quals in Surgery General. (iii) At least 3 yrs exp in Surgery as Registrar/Tutor/Demonstrator in a Medical College/Teaching Instn.
8. One Paediatrician (Polyclinic), Delhi Admn. *(Resvd for SC failing un-resvd).*
Pay, NPA & Age : Same as in Item 7 above. EQ : (i) A recog medical qual. (ii) Post-grad quals in Paediatrics. (iii) At least 3/5 yrs exp in a respons position connected with the speciality in case of Post-grad Deg/Dip holders respectively.
9. One Pathologist, C.G.H.S., Calcutta.
Pay, NPA & Age : Same as in Item 7 above. EQ : (i) A recog medical qual. (ii) Post-grad quals in Pathology. (iii) At least 3/5 yrs work in a respons position connected with the speciality in case of Post-grad Deg Dip holders respectively.
10. One Lecturer i E.N.T., Maulana Azad Medical College, New Delhi. *(Resvd for SC).*
Pay & NPA : Same as in Item 7 above. Age : Not exceeding 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad Deg qual in the speciality. (iii) At least 3 yrs exp in the concerned speciality as Registrar/Tutor/Demonstrator in a Medical College/Teaching Instn.
11. One Asstt Prof of Epidemiology, All India Instt of Hygiene & Public Health, Calcutta.
Pay : Rs. 1100-1800+Rs. 100 Spl pay & NPA same as in Item 7 above. Age : Not exceeding 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad Deg qual in Public Health. (iii) At least 3 yrs exp as a Lecturer or in an eqv Teaching post in a Medical College/Teaching Instn after the requisite Post-grad qual.
12. One Assoc Prof of Plastic Surgery, Jipmer, Pondicherry.
Pay : Rs. 1100-1800+Rs 200 P.M. Spl pay & NPA same as in item 7 above. Age : Not exceeding 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad Deg in Plastic Surgery. (iii) At least 5 yrs exp as Reader/Asstt Prof in Plastic Surgery in a Medical College/Teaching Instn after the requisite post-grad deg qualn.

Ministry of Home Affairs
13. Four Investigators, Office of the Registrar General of India. *(1 post each resvd for SC & ST).*
Pay : Rs. 550-900. Age : Not exceeding 30 yrs. EQ : (i) Master's Deg in Statistics or Maths or Economics or Commerce (with Statistics). OR Deg with Maths or Statistics or Economics as a subject plus a recog Dip obtained after at least 2 yrs Post-grad Trg in Statistics. (ii) About 2 yrs exp of Statistical work involving collection compilation & interpretation of Statistical Data.

Ministry of Law, Justice & Company Affairs
14. One Sr Tech Asstt.
Pay : Rs. 550-900. Age : Not exceeding 30 yrs. EQ : A qual recog for enrolment in the Register of Members of the Instt of Chartered Accountants of India or of the Instt of Cost & Works Accountants of India or eqv. OR Assoc Member of the Instt of Company Secretaries of India. OR 2nd Cl Master's Deg in Commerce with Advanced Accountancy as one of the subjects or eqv. OR (i) 2nd Cl Bachelor's Deg in Commerce or eqv. (ii) Deg in Law or eqv.

Ministry of Labour
15. One Sr Scientific Offcr, Gr II (Psychology), D.G.E. & T. *(Resvd for SC).*
Pay : Rs. 700-1300. Age : Not exceeding 40 yrs. EQ : (i) 2nd Cl Master's Deg in Psychology or Education with either (a) papers in mental testing, (b) Dip in Guidance. (ii) 3 yrs exp in the construction & use of aptitude tests. Promotion Prospects : As Sr Scientific Offcr, Gr I, Rs. 1100-1600.

Ministry of Rural Development
16. One Asstt Marketing Offcr, Group I, (Grading Scheme Sub-Group), D'te of Marketing & Inspection. *(Resvd for ST failing un-resvd).*
Pay : Rs. 550-900. Age : Not exceeding 30 yrs. EQ : M.Sc. Deg in Agri/Agril Economics/Botany or eqv. Promotion Prospects : As M.O. Group I (Rs. 650-1200).

Ministry of Supply & Rehabilitation
17. One Asstt Dir (Tech), National Test House, Calcutta. *(Resvd for SC).*
Pay : Rs.700-1300. Age : Not exceeding 45 yrs. EQ : (i) Master's Deg in Physics (Pure or Applied) or Deg in Mech Engg or Metallurgy or eqv. (ii) 3 yrs pract exp in Mech Testing of Engg materials of diverse types & acquaintance with modern methods of Engg measurements.
18. One Asstt Dir (Physical), National Test House, Calcutta.
Pay : Rs. 700-1300. Age : Not exceeding 40 yrs. EQ : (i) Master's Deg in Physics (Pure or Applied) or Chemistry (Pure or Applied or Industrial) or Deg in Chemical Tech or Deg in Civil Engg or eqv. (ii) 3 yrs exp in a recog testing Lab dealing with testing & evaluation of Cement & allied products, timber or building & road materials or sanitary appliances or fire fighting appliances or refractory materials or heat insulating materials.
19. One Asstt Dir (Chemical), National Test House, Calcutta.
Pay : Rs. 700-1300. Age : Not exceeding 40 yrs. EQ : (i) Master's Deg in Chemistry (Pure or Applied or Industrial) OR Deg in Chemical Engg OR Chemical Tech or eqv. (ii) 3 yrs exp in Industry or a Lab in any of the following : (a) Analysis of organic & inorganic Materials. OR (b) Analysis & investigation of Petroleum products incl oil & lubricants. OR (c) Analysis of metals, alloys, minerals etc. OR (d) Analysis & investigation of Paints enamels, lacquers, varnishes OR (e) Analytical exp in one or more of the following instrumental methods of Physics-Chemical analysis :— Spectrography, Spectrophotometry, Polarography, Electro-Chemical analysis, Potentiometry.

Ministry of Tourism & Civil Aviation
20. One Sr Instructor (Navigation), Office of Dir General.
Pay : Rs. 1100-1600. Age : Not exceeding 40 yrs. EQ : (i) Deg in Engg Maths or Physics. (ii) Trg in Air Navigation in an Instn giving Civil air crew licences or in an Instn organised by air forces. (iii) 1st Cl Flight Navigator's licence issued by the Indian Aeronautical authorities or the Min of Civil Aviation in UK or eqv quals.

Employees State Insurance Corporation
21. One Specialist in Anaesthesia, New Delhi. *(Post resvd for SC failing un-resvd).*
Pay & NPA : Same as in Item 7 above. Age : Not exceeding 45 yrs. Relaxable for Govt. servants & employees of E.S.I.C. EQ : (i) A recog medical qual. (ii) Post-grad Deg/Dip qual in the concerned speciality. (iii) 3/5 yrs work in a respons position connected with the speciality for Post-grad Deg/Dip holders respectively.

Delhi Administration
22. One Asstt Labour Commissioner, Labour Deptt. *(Resvd for SC).*
Pay : Rs. 840-1200. Age : Not exceeding 45 yrs. EQ : (i) Deg pref in Economics or Social Sc. (ii) Successful trg in Social Work in a recog Instt such as the Tata Instt of Social Sc or the Kashi Vidya Pith, Banaras or other Instns affiliated to Universities. (iii) About 3 yrs exp in Labour problems in a respons capacity in a Govt. Estt or in Industry or in a trade Union Orgn. Promotion Prospects : Dy Labour Commissioner (Rs. 1100-1600).

Govt. of Goa, Daman & Diu
23. One Prof of Psychiatry & Human Behaviour, Goa Medical College, Panaji.
Pay : Rs. 1800-2250+NPA @Rs. 600 P.M. Age : Not exceeding 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) A post-grad Deg qual in Psychiatry. (iii) About 12 yrs standing in the profession with at least 6 yrs teaching exp in the concerned subject in a Medical College/Teaching Instn as Assoc Prof/Asstt Prof/Reader.
24. Fifty Medical Offcrs/Rural Medical Offcrs, D'te of Health Services, Panaji. *(8 posts resvd for SC failing un-resvd, 4 posts resvd for ST failing for SC & failing both un-resvd).*
Pay : Rs. 650-1200+NPA on the following rates : 1 to 7 stages—Rs. 150, 8 to 13 stages —Rs. 200, 14 to 16 stages—Rs. 250 P.M Age : Not exceeding 40 yrs. EQ : (i) A recog medical qual. (ii) Completion of compulsory rotating internship. Promotion Prospects : In the grade of Rs. 700-1300.

Lakshadweep Administration
25. One Ayurvedic Physician, Kavaratti.
Pay : Rs. 650-1200+NPA : on the following rates : 1 to 8 stages — Rs. 150, 9 to 13 stages—Rs. 200, 14 stages onwards—Rs. 250 P.M Age : Not exceeding 35 yrs. EQ : (i) A recog Deg/Dip in Ayurveda of not less than 4 yrs duration. (ii) Enrolment on a State or the Central Register of Indian Medicine. (iii) 5 yrs professional exp incl 2 yrs hospital exp after obtaining Deg/Dip. Other Concessions : (a) Compensatory allowance @ 10% of pay subject to a maximum of Rs. 150 P.M. (b) Island spl allowance @ 35% of pay subject to a maximum of Rs. 400 P.M. This concession is not admissible to persons belonging to Lakshadweep when posted to their native islands. (c) Rent free unfurnished accommodation or House Rent Allowance in lieu there of at the rate fixed by the Govt. of India from time to time. Islanders when posted to their native islands in Lakshadweep are not entitled for this concession. (d) Free travel concession for self & family once in a yr while proceeding on & returning from leave subject to the orders issued from time to time.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS : June 7, 1982
(June 21, 1982 for candidates abroad and in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh Division of J & K State & Sikkim).

- For application forms, write to Secretary, Union Public Service Commission, New Delhi-110011 with unstamped self-addressed envelope (23 x 10 cms) giving name of posts, item & Advt. No. or obtain from counter of (a) UPSC, New Delhi on working days; (b) University Employment Bureax; (c) Secretary, State Public Service Commissions; (d) Office of the Union Territories Administration at Port Blair, Aizawl, Pondicherry, Panaji, Itanagar & Asstt. Employment Officer, Kavaratti or from (e) Station Directors, All India Radio, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Pasighat, Tezu, Tawang, Jeypore, Panaji, Silchar, Gauhati & Calicut. For details of posts, candidates may refer to Weekly Employment News also.
- Candidates belonging to SC/ST may also ask for Caste Certificate forms along with application forms.
- Age on 7.6.1982 (age concession for displaced persons, SC, ST & Govt. servants unless stated otherwise).
- Qualifications relaxable for the above posts at Commission's discretion.
- Fee in Crossed Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application. Candidates abroad may pay fee to Indian Embassy and forward the receipt issued by the Embassy along with the application. Such candidates may apply on plain paper, in respect of recruitment to the posts otherwise than on the basis of examination, if printed application forms are not available. The fee should in no case be enclosed with request for application forms.

davp 560 (7)/82

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. వైశాఖ శు. పూర్ణిమ : శనివారం

1982 వ సం. మే 8, శనివారం, పూర్ణిమ : ఉ. 6.15, వికాళ : రా. 1.41. శ. వర్జ్యం : 7.14 వరకు.

1982 వ సం. మే 9, ఆదివారం, పాడ్యమి: వ. 8.05, అమా : తె. 4.22, వర్జ్యం : ఉ. 6.07 ల 7.54 వరకు

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. వైశాఖ శు. పూర్ణిమ : శనివారం

ఎన్నికల ప్రచారం

—★—

శ్రీమతి ఇందిరాగాంధీ తమ కేరళ పర్యటనలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కోసం తమ పార్టీకి ఓటు వెయ్యమని జనాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ లేకుండా అభివృద్ధి కోసం పాటుపడే ప్రభుత్వం వచ్చేట్లు చూడమని ఆమె ఓటరులకి విజ్ఞప్తి చేశారు. తమ ప్రసంగంలో శ్రీమతి గాంధీ ప్రపంచం అంతటా ఏర్పడిన ఆర్థిక మాంద్యాన్ని గురించీ, ప్రజాస్వామ్య వ్యవస్థని గురించి, రాజకీయ హత్యలని గురించి చెప్పారు. ఇంచుమించు రెండున్నర దశాబ్దాల కింద కేరళలో అప్పటి అవిభక్త భారత కమ్యూనిస్టు పార్టీవారు ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చి మంత్రివర్గాన్ని సయితం ఏర్పరుచుకుంటే శ్రీమతి గాంధీ ఒక "ప్రజల ఉద్యమం" సహాయంతో దానికి వ్యతిరేకంగా మంచి ప్రచారం లేవదీసి చివరికి ఆ రాష్ట్రంలో అధ్యక్షుడి పరిపాలన పెట్టించారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతులకి వ్యతిరేకం అన్న విమర్శ అప్పుడు బాగా వినపడేది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో గమనించతగిన విశేషాలలో ఇదొకటి. ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేనివారు ఎన్నికలలో పోటీచేసి గెలిచే అవకాశం ఈ వ్యవస్థలో కనపడుతుంది. కేరళ ఈ దేశంలోని చిన్న రాష్ట్రాలలో ఒకటి. భారత ద్వీపకల్పానికి దక్షిణ భాగంలో ఉంది. ఇక్కడ ఒక కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావటం వేరు; కేంద్రంలో అధికారంలోకి రావటం వేరు. చెకోస్లొవాకియా, తూర్పు జర్మనీ, పోలాండ్ వంటి దేశాలలో స్థానిక కమ్యూనిస్టు పార్టీలు ఎలాగ అధికారం సంపాదించుకున్నాయో వేరే చెప్పనక్కరలేదు. తూర్పు యూరోపులో ఎన్నికలు జరిగినా అవి భారతదేశంలో కాని, బ్రిటన్‌లో కాని జరిగే ఎన్నికలని పోలి ఉండవు. భారతదేశంలో ఒక మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీమతి గాంధీని ఎంత తీవ్రంగానైనా విమర్శించటానికి వీలు ఉంటుంది. చీనాలో కాని, రష్యాలో కాని, ఉత్తర కొరియాలో కాని అక్కడి ప్రభుత్వాన్ని లేదా అధికారంలో ఉన్న ప్రముఖులని కాని బహిరంగంగా విమర్శించే అవకాశం జనంలో ఎవరికీ ఉండదు. పాశ్చాత్యదేశాలలో, జపాన్‌లో కార్మికులకి లభిస్తున్న సౌకర్యాలని పోలినవి చీనాలో కాని, రష్యాలో కాని లభించవు. కీ. శే. మావ్‌జెడుంగ్ అస్తమించిన అనతి కాలంలోనే ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనని స్తుతించిన ఆయన మాజీ అనుచరులు వీలైనంత వేగంగా "అధునీకరణం" కోసం ప్రయత్నిస్తున్నారు. సోవియట్ యూనియన్‌లో ప్రస్తుతం కీ.శే. జోసెఫ్ స్టాలిన్‌కి చెప్పుకోతగిన స్మారక చిహ్నాలు ఏవీ లేవు. దక్షిణ కొరియా వంటి ఒకటి రెండు దేశాలని మినహాయించినట్లయితే నియంతలు పాలించే ఆసియా, ఆఫ్రికా దేశాలలో గణనీయమైన అభివృద్ధి ఏమీ జరగటంలేదు. సౌదీ అరేబియా, ఇరాన్ మొదలైన దేశాలకి చమురు నిలువలు బాగా ఉండటంచేత మాత్రమే వాటి "జాతియ ఆదాయాలు" పెరిగాయి కాని, అవి అన్ని విధాలుగానూ వెనుకబడిన దేశాలే. భారతదేశంలో కొన్ని శతాబ్దాల పాటు కొనసాగిన నియంతృత్వపు సంప్రదాయాలు బలహీనం కావటానికి బ్రిటిష్ పరిపాలన తోడుపడింది. (పాకిస్తాన్ కావాలన్నవారు "అధునిక ధోరణుల"కి దూరంగా ఉండటానికే నిశ్చయించుకున్నారని అనుకొనక తప్పటంలేదు. ఇప్పటికీ ఆ దేశంవారికి కొన్ని పశ్చిమ ఆసియా దేశాలే నమూనాలుగా కనిపిస్తున్నాయి). సోషలిజం పేర అనుసరించిన విధానాలు భారతదేశంలో ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవటమేకాక, నియంతృత్వపు పద్ధతులు తల ఎత్తేట్లు చెయ్యటానికి సహాయపడ్డాయని కూడా అనిపిస్తుంది. సర్వజ్ఞులమని భావించే కొందరి నిరంకుశ పాలన కన్నా జనసామాన్యంలో ఉన్న ఉత్సాహం వలననే ఎక్కువగా అభివృద్ధి జరుగుతుందన్న అభిప్రాయానికి భారతదేశంలో మరింత గుర్తింపు వస్తోందని కూడా అనిపిస్తుంది. అయితే శ్రీమతి గాంధీ పార్టీలో చొరవకి విలువలేదని అనుకోనాలి. ప్రజాస్వామ్యం పార్టీ బయటే కాకుండా పార్టీ లోపల కూడా అవసరమే.

జనరల్ జియా చైనా,అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, మే 7: పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా ఉల్ హాక్ అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ ఆహ్వానాన్ని అంగీకరించినట్లు, ఈ సంవత్సరాంతంలో తాము అమెరికాపందర్శించనున్నట్లు లాహోరులో నిన్న విలేఖర్లకు చెప్పినట్లుగా పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఈ సంవత్సరంలో జియా చైనాను కూడా పర్యటించనున్నట్లు ఇటీవల బీజింగ్ వెళ్లి వచ్చిన పాక్ విదేశాంగ మంత్రి సాహబ్‌జాదా యాకూబ్‌ఖాన్ తెలియజేశారు.

చూడి పశువుల ఆలనపాలన: కొన్ని సూచనలు

పశువులలో కృత్రిమ గర్భదానం ఉపయోగించి పాల చార గల సంకరజాతి దూడల ఉత్పత్తి గురించి, గత వ్యాసములో తెలుపబడింది. అయితే ఇలా పుట్టిన దూడ పాల చార గలదైనా, దాని పాలచార అనుభవములోకి రావాలంటే, గర్భములోనుండి దాని పెరుగుదల విషయమై జాగ్రత తీసికోవాలి. అంటే చూడి పశువుసంరక్షణ బాగా వుంటేనే పెరుగుతున్న దూడ, ఆరోగ్యముగా పెరిగి, పుట్టిన తరువాత దాని పోషణను బట్టి సకాలములో ఎదకు వచ్చి, చూలు కట్టి, ఈని, ఎక్కువ పాలు యిస్తుంది. అందుచేత చూడి పశువు సంరక్షణ ఎలా గుండాలి?

లాభసాటి పాల ఉత్పత్తిలో అతిముఖ్యమైనవిషయము , చూడి పశువుల ఆలన పాలన , సాధారణముగ యీ విషయంలో మన గ్రామీణుల అశ్రద్ధ వల్ల పాల ఉత్పత్తి, దూడల పెరుగుదల, నష్టపోతున్నాయి. చూడి పశువు పాలనలో రెండు విషయాలు గమనించాలి.

1. చూడి పశువు తన గర్భములో పెరుగుతున్న దూడను ఆరోగ్యవంతముగా పెంచాలి. 2. పశువు ఈనిన తరువాత దూడకు, మనకు పాలు ఎక్కువగా యివ్వాలి. ఈ విషయాలలో అశ్రద్ధ వహిస్తే పశువుఈనిన తరువాతరక్తములో ధాతువుల లోపమువల్ల, వ్యాధి నిరోధక శక్తి తగ్గి పోయి అనేకమైన వ్యాధులకు గురి అయ్యే ప్రమాదం వుంది. పాల ఉత్పత్తి తగ్గి పోతుంది. దూడ కూడ నీరసముగా పుట్టి, పాలు చాలక, సరిగా ఎదగక ఉత్పాదక శక్తి కోల్పోతుంది. అందుచేత చూడి పశువు ఆలన పాలన చాల ముఖ్యమైన విషయము. యీ సందర్భములో క్రింది విషయములు గ్రహించడము చాల అవసరము.

1. కొన్ని పశువులు ముదరచూలులో కూడా పాలు యిస్తూ వుంటాయి. ముఖ్యముగా సంకరజాతి పశువులు యిలా అవి ఈనే వరకు పాలు తీస్తూ వుంటే ఈనిన తరువాత పాల ఉత్పత్తి తగ్గి పోతుంది. పశువు నీరసించిపోతుంది. అందుచేత యిటువంటి పశువు ఈనటకు ముందు, అధమం రెండు మాసముల నుండి పాలు పితుకుట మానేయాలి. పాలు పితుకుట మానేయడం క్రమంగా జరగాలి. అంటే ముందు కొద్ది రోజులు, రోజుకి ఒక్కసారి తరువాత రోజు విడిచి రోజు తరువాత వారమున కొకసారి పాలు పితకాలి. తరువాత పూర్తిగా పాలు పితుకుట మానేయాలి. ఇలా చేస్తే పొదుగులో పాలు ఉండి పోవడం వల్ల పొదుగుకు కలిగే గ్లాని ఉండదు.

2. చూడి పశువుకు సరియైనగాలి, వెలుతురు వచ్చే వసతి ఉండాలి. పశువుల శాలలో పేడ, నీరుడు పేరుకు పోకుండ శుభ్రముగా ఉంచాలి. నేల చదునుగా ఉండాలి. ఎగుడు, దిగుడుగా ,జారుడుగా ఉండకూడదు. రెండు మాసములకు ఈనుతుందనగా పాల చుట్టూ దడికట్టి శాలలో పశువుని స్వేచ్ఛగా తిరగనివ్వాలి.

3. చూడి పశువుకు, మాంసకృత్తులు శక్తిజనకములు, విటమినులు ఖనిజ లవణములు గల సమీకృత పోషక ఆహారము యివ్వాలి. తొలి చూలు పశువుకు, దాని పెరుగుదలకు, ఆరోగ్య వంతంగా ఉండేందుకే గాక గర్భములో దూడ సక్రమ పెరుగుదలకు కావలసిన ఆహారము యివ్వాలి. పాలు యిస్తూ,చూలున్న పశువుకు దాని ఆరోగ్యవంతమైన జీవనానికి, అది యిచ్చే పాలకు, దాని గర్భంలో పెరుగుతున్న దూడకు సరిపడిన ఆహారము యివ్వాలి. పాలుయివ్వకుండా, చూలున్న పశువుకు , దాని ఆరోగ్యవంతమైన జీవనానికి , దాని గర్భంలో దూడ ఆరోగ్యవంతమైన పెరుగుదలకు తగినంత ఆహారము యివ్వాలి. పశువు ఆరోగ్య వంతమైన జీవనానికి, పోషకపదార్థములు గల మంచి వచ్చిమేత(గిసిగడ్డి, పారాగడ్డి, కొట్టెజనుము పిల్లి పెసర మొదలగునవి), పరిగడ్డి యిచ్చి, పాల ఉత్పత్తికి, దూడ పెరుగుదలకు కావలసిన సమీకృత మిశ్రమ దాణా అదనంగా యిస్తే అర్థికంగా లాభదాయకము . యీ దాణా రోజుకు ఎంత పెట్టాలి అన్నది పశువు బరువు, దాని వయస్సు, దాని పాలఉత్పత్తి , ఎన్ని మాసముల చూలు, అన్న విషయములపై ఆధార పడి ఉంటుంది. యీ వివరములు సంబంధించిన డాక్టరుగారితో సంప్రదించి క్షుణ్ణముగా తెలుసుకోవచ్చు. అయా ప్రాంతములలో దొరికే పశువుల మేత దినుసుల బట్టి తగిన సలహాలు పొందవచ్చు.

4. చూడిపశువుకు, రోజులో ఒహ పర్యాయములు దానికి కావలసినంత పరిశుభ్రమైన చల్లని నీరు పెట్టాలి. ఎల్ల వేళలందు పరిశుభ్రమైన, చల్లని నీరు , దానికి అందుబాటులో ఉండేలా చూస్తే మంచిది. శీతకాలంలో మరి వెచ్చటి నీరు అందుబాటులో ఉండాలి.

5. ఎల్లవేళలందు కట్టుకొరుదగ్గిరే మెసిలే చూడి పశువులు ఈనేటప్పుడు కష్టములకు లోనవుతాయి. అందుచేత చూడి పశువులకు తగు మాత్రము శరీర వ్యాయామము అవసరము. అలాగని ఎక్కువ వ్యాయామము పనికి రాదు. అందుచేత వాటిని, స్వేచ్ఛగా తిరగనిచ్చి,యితర పశువులతో పోట్లాడ కుండా ఎక్కువగా పరుగెత్తనివ్వక, జారి పడకుండ జాగ్రత్త పడాలి. ముఖ్యంగా గుట్టల పైకి ఎక్కి దిగకుండాచూడాలి లేక పోతే గర్భములోని దూడ అడ్డ తిరిగి ప్రసవము కష్టమయ్యే ప్రమాదం ఉంది.

6. చూడి పశువును తగు మాత్రం "మాలీసు" చేస్తూ ఉండాలి. యిలా చేస్తే దాని శరీరముపై పేరుకొన్న దుమ్ము, దూగర పోయి, చర్మమునకు రక్త ప్రసరణ అధికమై చర్మము ఆరోగ్యముగా నిగనిగలాడుతూ పురటుంది.

7. మలువులు దించి ఈనుటకు సిద్ధముగా నున్నప్పుడు చాల జాగ్రత్తగా ఉండాలి. అవసరమైతే తప్ప దూడను బలవంతముగా తీయుటకు ప్రయత్నించకూడదు. అవసరమనిపిస్తే దగ్గరగా నున్న వెటరినరీ డాక్టరుగారి సహాయముగాని, గ్రామీణ పశు వైద్య శాలలో నున్న తర్ఫీదు పొందిన వెటరినరీ కంపౌండరు గారి సహాయము గాని పొందాలి. ఎట్టి పరిస్థితులలోను పశువు అవయవ నిర్మాణము, తెలియని నాటు పశు వైద్యులను కలుగజేసకోనివ్వకూడదు. సాధారణముగా పశువు ఈనవప్పుడు ముందరగా ఉమ్మ తిత్తి వగిరి అందలి ద్రవ పదార్థముయోని ద్వారాదూడ బారుడుగా చేసి దూడ సునాయాసంగా జారి బయటకు పడేందుకు తగిన వాతావరణము కలుగుతుంది. తరువాత దూడ కాళ్లు ముందు వస్తాయి. తరువాత దూడ పూర్తిగా జారి బయట పడుతుంది. ఇలా దూడ కాళ్లు కనిపించి దూడ పూర్తిగా బయటకు వెట్టబడేందుకు సుమారు రెండు గంటల కాలము పడుతుంది. ఈ సమయము తరువాత కూడా బయట పడక పోతే దగ్గరగానున్న వెటరినరీ డాక్టరు గారినిగాని, గ్రామీణ పశువైద్య శాలలో తర్ఫీదు పొందిన కంపౌండరు గారిని గాని పిలిచి వారి సహాయము పొందాలి. ఎట్టి పరిస్థితిలోను నాటు వైద్యుల తోడ్పాటు కలిగించి పశువును బాధ పెట్టకూడదు. యిందువల్ల పశువు ప్రాణమునకే అపాయము సంభవిస్తుంది.

8. దూడ బయట పడగానే దాని ముక్కు చలమలు కళ్లు, నోరు, చెవులు శుభ్రము చెయ్యాలి. దూడ శరీరము శుభ్రమైన గుడ్డతో తడాతేటట్లు తుడవాలి. యిలా చేస్తే దూడకు వూపిరి బాగా ఆడుతుంది. రక్త ప్రసరణ ఉత్తేజపడి దూడ చలాకీగా అవుతుంది. సాధారణముగా దూడ బయటపడినప్పుడు తల్లిని, పిల్లని కలిపే బొడ్డు చేరు దానంతటదే తెగి పోతుంది. అలా తెగనప్పుడు దూడ బొడ్డు నుండి రెండు అంగుళముల దూరములో బొడ్డు చేరును శుభ్రమైన కత్తెరతో కత్తిరించి టించరు అయోడీను అద్దాలి. యిలా నాలుగు రోజుల పాటు మందు రాస్తూ ఉంటే బొడ్డు చేరు మాడి పోతుంది. దూడను తల్లి నాకేటట్లు చూడాలి.

9. ఈనిన తరువాత తల్లి శరీరం వేడి నీళ్లలో తడిసిన శుభ్రమైన గుడ్డలో తుడవాలి. నేల శుభ్రము చేసి, శుభ్రమైన గడ్డి పరచాలి. ఈదురు గాలులు, శీత గాలులు, వీచకుండాజాగ్రత్త పడాలి. ఈనిన గంటకు గంటి జావ, కొంచెము బెల్లము కలిపి పెట్టాలి. పొదుగు వేడి నీళ్లతో శుభ్రము చేసి, దూడను ముర్రు పాలు తాగనివ్వాలి. మాని దానంతటదే పడిపోతుంది. అప్పటికి పడక పోతే దగ్గరగా నున్న వెటరినరీ సిబ్బంది సహాయము పొందాలి.

10. దూడ పుట్టిన మొదటిరోజునే ముర్రుపాలు బాగా తాగనివ్వాలి. ఎందుకంటే ముర్రు పాలలో రోగ నిరోధక శక్తినిచ్చే పదార్థాలు, విటమినులు ఎక్కువగా ఉంటాయి. అది కాకుండా ముర్రు పాలు దూడ ప్రేవులు శుభ్రపరుస్తాయి. తరువాత దూడకు మలబద్ధకమ రాదు. నాలుగు రోజులు నుండి, మూడు మాసముల వరకు రోజుకు మూడునుండి నాలుగు లీటర్ల పాలు తాగించటము అవసరము. అప్పటికి దానికి, మేత, గడ్డి, తిని అరిగించుకొనే శక్తి వస్తుంది. అప్పుడు దాణా, లేత వచ్చి మేత యిస్తూ క్రమముగా తల్లి నుండి నేరు చేయవచ్చు. యిలా చేస్తే ఈనిన 90 రోజుల తరువాత తల్లి నుండి ఎదకు వచ్చి చూలు కట్టుటకు సిద్ధ మవు తుంది. అప్పుడు తల్లిని చూలు కట్టించాలి. ఈ పద్ధతి అవలంబిస్తే ప్రతి సంవత్సరము ఒక దూడ వస్తుంది. ఆర్థిక లాభము కలుగుతుంది.

ఈ విధముగా చూడి పశువు ఆలన పాలన చూస్తే పశువు మనకు పాలు యిస్తూ, రేపటి అవును గాని, గిత్తను గాని తయారు చేస్తుంది.

— బి. డి. బి. ప్రసాదరావు

తేఖలు

ప్రాంతీయ పార్టీ

ఆర్యా! గత30 సంవత్సరాలకు పైగా కళాసేవ చేస్తూ తెలుగువారికి అత్యంత అభిమానమైన 'సందమూరి' ఈనాడు ప్రజానాయకునిగా "తెలుగుదేశం" ప్రాంతీయ పార్టీ నెలకొల్పటం గర్వించదగ్గ విషయం. "తెలుగుదేశం" ప్రణాళికా లక్ష్యములు చాలా బాగున్నాయి. ఈనాడు యువకులకు ఎంతో మేలు చేసేవిగా యున్నాయి. "విద్యా విధాన" లక్ష్యంలో "సెక్స్—సైన్స్" కూడా ప్రవేశపెడితే బాగుంటుందని వత్తికా ముఖంగా, 'తెలుగుదేశం' వ్యవస్థాపకులు డా. యన్.టి. ఆర్. గార్కి తెలియచేస్తున్నాము. కాంగ్రెస్ (ఐ)కు కంచుకోట్టై నిలచిన ఆంధ్ర ప్రదేశ్‌లో ఈసారి కాంగ్రెస్ (ఐ) వోడి పోవడం తథ్యమని భావిస్తున్నాన్నాము.

—కె. నరసింహమూర్తి (కన్వీనర్) తెలుగుదేశం యువజన కార్యాలయం, నరసింహదేవరపేట, ఆలమూరు—533233.

ఆవరణ సమస్య

ఆర్యా ! మా గ్రామములోని ఎలిమెంటరీ స్కూలు ఆవరణలో గెడెల మల మూత్రములు విసర్జించుచున్నారు. అందుచేత పిల్లల ఆటస్థలము కూడా లేదు. ఆ దుర్వాసనచే బడిలో పిల్లలు కూర్చొనలేక పోతున్నారు. ఈ విషయమై మూడ్నెల్లు మెంబరుకుగాని గ్రామసర్పంచ్‌కు గాని ఎన్నోసారులు పిర్యాదు చేసినాము. ఈ విషయము పట్టించుకున్న వారుడు లేడు.

షేక్ మహాబూబ్, షేక్ షేక్ సయ్యద్ బాజీ, పెనమలూరు, విజయవాడ తాలూకా (కృష్ణా)

కర్చు – సేవ

ఆర్యా ! మన రాష్ట్రం అవినీతి పరులకు నిలయమైన ఇందిరా కాంగ్రెస్‌కు కంచుకోట. ఇలాంటి కంచుకోటను బద్దలు చేయడానికి పుట్టిందే రామారావుగారి తెలుగుదేశం. కానీ ఇది తెలుగు ప్రజలను ఎంతవరకూ ఆకట్టుకోగలదన్నదే మనకు కావలసింది. అవినీతి పరులకు ఈ పార్టీలో ప్రవేశంలేదు అన్న రామారావు మాట ఎంతవరకూ సమర్థించగలం ? ఇన్‌కంటాక్సు ఎగవేతగాళ్లను తెలుగు ప్రజలు ఎన్నుకోగలరా ? అపరభవం. ప్రజలకంటూ పైసా కర్చు పెట్టని రామారావు ప్రజలకు సేవా చేస్తానడం హాస్యాస్పదం. ఈ పార్టీని ఎన్నుకోవడం ఎంతవరకూ సమంజసమనేది ప్రజలే నిర్ణయించాలి.

ఆర్.కె.ఆచంట, నర్సీపట్నం (శ్రీకాకుళం)

ధర్మం చెయ్యాలి

ఆర్యా ! రామారావుగారు ప్రాంతీయ పార్టీ స్థాపించారు. తాను ఎన్నో ఘన కార్యాలు చేస్తానని చెపుతున్నారు. ఆ ఘన కార్యాలేమిటి ? వరద బాధితులకు, అగ్నిబాధితులకు సహాయం చేశారు. అద్దెనా పూరు పూరా ప్రదర్శన లిచ్చి ఆ వచ్చిన డబ్బులో ఐర్సులపేరు మిగిలినది తన పేరుమీదుగా యిచ్చారు. దీనినే సామ్మె కడిది సోకొకడిది అంటారు. సినీమాలో కృష్ణుడు, రాముడు పాత్రలు పోషించినంత మాత్రాన అభినవ దేవుడవుతాడా ? తమిళనాడు ముఖ్యమంత్రి రామచంద్రన్ ఎన్నో దానధర్మాలు చేశారు. రిక్షాలు లేనివారికి రిక్షాలు కొనిచ్చారు. పలిలో పణుకుతుంటే పేద ప్రజలకు వస్త్రాలు, దుప్పట్లు దానధర్మం చేశారు. ఇప్పటికీ చేస్తూనే వున్నారు. అందుకే ఆయన ప్రజలలో మంచిపేరు తెచ్చుకున్నారు. రామారావుగారుకూడా ఆయనలాగే పేరు తెచ్చుకోవాలంటే తను సంపాదించిన ఆస్తిలో కొంతభాగాన్ని ధర్మంచేయాలి. "ధర్మదాత"అని వారు పేరుతెచ్చుకోవాలి. తన పేరు చెప్పినంత మాత్రానా ప్రజలు వోట్లు వేస్తారను కోవడం చాల పొరపాటు. ప్రజలు నోట్లుకి అలవాటు పడ్డారు. ఇప్పటికే ప్రజలకు ఎన్నికలయందు, పార్టీలయందు విసుగు కలిగింది. ప్రతిపార్టీ ఎన్నికల ముందు ఒక ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తుంది అందరికీ అన్ని సదుపాయాలు చేకూరుస్తామని. తీరా గెలిచిన తరువాత ప్రజలకు మిగిలేది కష్టాలే సుఖాలుకాదు. కాబట్టి రామారావుగారు తను సంపాదించిన ఆస్తిని ప్రకటిస్తూ దానిలో కొంత భాగాన్ని దేనికైనా సహాయార్థం ప్రకటించవలసిందిగా కోరుచున్నాను.

వి. పద్మావతి మెయిన్‌రోడ్ బిక్కవోలు (తూ. గో)

మార్కులు

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ టెక్నికల్‌బోర్డు వారు నవంబరునెలలోనిర్వహించిన లోయర్ టైపు రైటింగ్ యొక్క మార్కులజాబితాను ఇంత వరకూ పంపలేదు. పరీక్షా ఫలితములు వచ్చి రెండు నెలలకు పైగా కావస్తున్నా మార్కుల జాబితారాకపోవడం విద్యార్థులమైన మాకు ఉత్సాహకరముగా లేదు.

డి. తిరుమలాచారి, శ్రీ శ్రీనివాస టైపు రైటింగ్ ఇన్‌స్టిట్యూట్, ఆళ్లగడ్డం (కర్నూలు).

గరుత్మంత ఎయిర్ లైన్స్

ఆర్యా ! పక్షులలో నేను గరుత్మంతుడను అనగ భగవానుని మోక్ష ప్రకారము, మన సనాతన సంస్కృతికి చిహ్నముగా ఇండియన్ ఎయిర్‌లైన్స్ అనుటకు బదులు 'గరుత్మంత ఎయిర్ లైన్స్' అని పేరిడుట మిక్కిలి సమంజసము.

చేరెడ్డి శ్రీరామిరెడ్డి, పాదలకొండపల్లె, గిద్దలూరు తాలూకా (ప్రకాశం)

పార్టీలు నుంచి .....

ఆర్యా, మన నందమూరి గారి ప్రాంతీయ పార్టీలో చేరిన ధునులంతా కాంగ్రెసు (ఐ)లో తమ పనులను విరమించి మళ్లీ క్రొత్త పార్టీలో చేరుట శోచనీయము. ఎందుకంటే (ఐ) లో పని చేయుటకు ఏ పనీ లేదు. పిసిమాయకుల ద్వారా తమ పేరు ప్రతిష్ఠ అమసంపాదించుకొనుటకు తప్ప వీరివల్ల ఏ ఉపయోగము లేదు. పార్టి పిరాయింపు దారుల పార్టీగా చేయవలదని శ్రీ రామారావు గార్కి ప్రత్రికా ముఖంగా తెలియపరుచుచున్నాను.

రాపూరి నరసింహ వర్మ, రాపాకులవారి వీధి, బాపట్ల— 522101

హోమియోపాథిక్ వైద్యశాల పెట్టాలి

ఆర్యా, ఆత్మకూరు పట్టణంలో హోమియో వైద్యశాలను పెట్టవలసిన అవసరం ఉన్నది.

సామాన్య ప్రజలకు హోమియో వైద్యం అందుబాటులో ఉంటుంది. ప్రతి 20 వేల జనాభా గల పట్టణాలలో హోమియో వైద్య శాలలను పెట్టవున్నట్లు, ఇటీవల ప్రభుత్వము యోచిస్తున్నట్లు పత్రికలలో ప్రకటించారు. చాలా మంది ప్రజలకు ఈ హోమియో వైద్యాన్ని గురించి తెలియదు. ప్రభుత్వము ఈ వైద్యాన్ని గురించి మరింత ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

బి. నిజామొద్దీన్, శ్రీశైల ఆత్మకూరు, (కర్నూలు)

లోటు

ఆర్యా, ''రాయలసీమ ప్రత్యేకాంధ్రం'' ప్రచురించినందుకు హర్షిస్తున్నాను. కానీ ఆ వత్రికలోనే ''రాయలసీమలో ఆలయాలు'' ప్రచురించారు. కాని ప్రభుత్వ గాంధిన శ్రీ భద్రి లక్ష్మీ నృశింహుని గూర్చి వ్రాయక పోవడం, పోటో ప్రచురించక పోవడం మమ్ములను చాలా బాధ పెట్టాయి. 1953 అక్టోబరు 1 న ఆంధ్ర వత్రికి "రాష్ట్రావతరణ"సందర్భిక విడుదల చేసింది. అందులో 43 వ పేజీలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, రంగమంటపం పోటో ప్రచురించిన మన వత్రికి ఈ రోజు అనంతపురం జిల్లా, కదిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని గూర్చి వ్రాయడం కాని, పోటో ప్రచురించడం కాని చేయలేదు. పదచేసి యిక ముందు ప్రచురించే వాటిలోనైనా భద్రి స్వశింహుని గురిస్తారని ఆశిస్తూ

పోరుగంటిభక్త వత్సలం, 1—231 పోరుగంటి వీధి. కదిరి, (అనంతపురం.)

తెలుగుతల్లి దీనస్థితి

ఆర్యా, తెలుగు గడ్డపైపుట్టి తమ తేనెలొలుకు తేట మాటల తెలుగు తమ జీవితపు బాటకు వెలుగు నిమ్మందని ఎంతో ఆశతో సుమారు 5 సంవత్సరాలు ఆ తల్లిని ఆరాధించి పెంచి పుచ్చుకుని తన ఎదుటే ఉపాధిలేకుండా తిరుగుతున్న తెలుగు భాషా పండితుల దీనస్థితి చూసిన తెలుగుతల్లి దీన స్థితిలో మండదా? వీరి గోడు వినేవారెవరు? మాజీ ముఖ్యమంత్రి అంజయ్య గారు1000మందితెలుగుపండితుల నియామకాన్ని అమలు చేస్తామన్నారు. ఇంత వరకు జరుగలేదు.

బి. సత్యనారాయణ, తెలుగు పండితుడు, మెట్టకీర్క వలస, ఆమదాలవలస (శ్రీకాకుళం)



వార్తాకదంబం

శ్రీహరికోటలో మే దినోత్సవం

వెంకటగిరి, మే 7 : నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట తాలూకా శ్రీహరికోటలో 'షార్ కార్మికుల' ఆధ్వర్యమున మే దినోత్సవం జరిగింది. ఈ సందర్భమున ఏర్పాటు చేయబడిన సభకు షార్ ఉద్యోగుల సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర రెవెన్యూ విద్యుత్‌శాఖామంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

షార్ కేంద్ర ఉద్యోగులు, నివాసితులు తరపున — షార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి ఒక నివేదికను మంత్రికి సమర్పించారు.

శ్రీహరి కోటలో 1970 సంవత్సరములో అంతరిక్ష పరిశోధనాకేంద్రము వివిధ శాఖలలో ఈనాడు 2500మంది ఉద్యోగులున్నారని పెరుగుతున్నసంఖ్యకు అనుగుణంగా సరియైన విద్య, రుణం, క్రయ విక్రయ సదుపాయాలు కలుజేయబడలేదని ఇక్కడఉన్న కేంద్ర అధికారులు ఏ విధమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని రాష్ట్ర ప్రభుత్వము జోక్యము చేసుకొని విద్య, వైద్య, పౌర రంగాలలో సౌకర్యాలను కలుగచేయాలని ఆ నివేదికలో కోరారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వోరేపల్లి వెంకట సుబ్బయ్య మే దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

సర్వేపల్లి శాసనసభ్యుడు శ్రీ సి.వి. శేషారెడ్డి కూడా ప్రసంగించారు.

మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తన ఉపన్యాసంలో శ్రీహరికోట షార్ ప్రాజెక్టులో పని చేయుచున్న ఉద్యోగస్తుల కార్మికుల సమస్యలను గూర్చి వారికి బాగా తెలుసునని, కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి సముచిత రీతిలో సమస్యలను పరిష్కరించుటకు తోడ్పడగలనని హామీ యిచ్చారు.

మే దినోత్సవాన్ని ప్రత్యేకముగా షార్ ఉద్యోగస్తులు జరుపుకొంటున్నందులకు వారి సంతోషాన్ని వెలిబుచ్చారు.

శ్రీ బి.వేణుగోపాలరెడ్డి ప్రసంగించారు.

తదనంతరం ట్రేడ్ యూనియన్ సెమినార్ నిర్వహింపబడింది. ఈ సెమినార్‌లో శ్రీయుతులు కె. శేషయ్య, పి. సత్యనారాయణ గారు, పి. మస్తాన్‌రెడ్డి, టి. రాజారావు పాల్గొన్నారు. (వి.

ఖమ్మం స్టేషన్‌లో సదుపాయం

ఖమ్మం,మే7: ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ప్రతి కంపార్టుమెంట్ వద్ద ప్రయాణీకులకు చల్లని మంచినీరు లభించే సౌకర్యం కల్పించారు.

రైల్వేవారు వారికి గల సిబ్బందికాక అదనంగా స్థానిక "లియో" క్లబ్ వారి సహకారంతో కొంత మంది సహకారం తీసుకుని స్టేషన్‌లో రైలు ఆగటంతోటే ప్రతికంపార్ట్‌మెంట్‌వద్ద ప్రయాణీకులు రైలుదిగకుండానే చల్లని మంచినీరు లభించే ఏర్పాట్లు చేశారు.

స్థానిక బట్టల దుకాణంయజమాని కూడా ఈ విషయంలో సహకరించారని, ఇలాంటి మానవతా చర్య గైకొంటున్నందువల్ల ఇటీవల కాలంలో శ్రీరాములుగార్కి 100 రూపాయలు నగదు బహుమతి వచ్చిందని, అది మొత్తం ఖమ్మం స్టేషన్‌కే గర్వకారణమని పార్సిల్‌మాస్టర్ శ్రీ భాస్కర ప్రసాద్ గారు చెప్పారు. (క)

వరంగల్ విద్యార్థి హత్యపై ఖండన

బాపట్ల, మే 7 : గత నెల 29వ తేదీ వరంగల్‌లో విద్యార్థి పరిషత్ నాయకుడు శ్రీ జగన్మోహనరెడ్డిని దారుణంగా పొడిచి చంపడాన్ని స్థానిక విద్యార్థి పరిషత్ ఒక ప్రత్రికా ప్రకటనలో తీవ్రంగా గర్హించింది. ఈహత్యకు ఉగ్రవాదులు కాడెకల్స్ కారణమంటూ అట్టి ఆరాచక శక్తులను వెంటనే అణచి వేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

[నిన్నటి సంచిత తరువాయి]

45

మొగల్ సామ్రాజ్యంలో పదివేలమంది రసపుత్రులున్నారు. శత్రు స్థావరాల నడుమ వీరావతారులైన రసపుత్రుల నాయకులతో తగాదా తెచ్చుకోవడం మంచిదికాదని అతనికి బాగా తెలుసు. అందుకే రసపుత్ర పదం ప్రయోగించకుండా నిగ్రహించుకున్నాడు.

అయినా జస్వంతసింగు బుసలుకొడుతూనే వున్నాడు.

"ఏది ఏమైనా సరే, ఏండ్లుపూండ్లు పట్టినాసరే, దక్కన్‌కు పట్టిన మరాఠీ పీడ విరగడ చేసిగాని మేము మళ్ళీ జహాపనావారి సమీక్షానికి పోదలచలేదు. సైతాన్ శివాజీని నామరూపాలు లేకుండా చెయ్యడమే మన లక్ష్యం. ఈ వర్షాకాలం వెళ్ళేదాకామే మన ఈ పుణే నివాసం. ఈలోగా మనం చాలా జాగరూకులమై ఉండాలి. శివాజీ బహుమాయావి అని వింటున్నాం" అంటూ అటూ ఇటూ చూసి "కొత్వాల్" అని పిలిచాడు షయిస్తఖాన్.

"జీ హుజూర్!" అంటూ పుణే కొత్వాల్ సలామ్‌చేస్తూ వచ్చి వినయంగా నించున్నాడు.

"ఈ బస్తీలో ఆదినుంచీ ఉన్న మరాఠీలు తప్ప మరెవ్వరూ రాకుండా, పోకుండా కట్టుదిట్టం చేస్తున్నావా?"

"జో హుకుమ్ హుజూర్! తమ ఆజ్ఞప్రకారం అన్నీ సక్రమంగా జరుగుతున్నాయి. పట్టణంలోనికి రాకపోకలన్నీ వెయ్యి కళ్ళతో కనిపెట్టి వున్నాను."

ఆ తరువాత మాట్లాడవలసింది ఏమీ తోచక గవాక్షంగుండా బయటికి చూస్తూ ఉండిపోయాడు ఖాన్.

మనుడు కొంచెం తగ్గినట్లే ఉంది.

చిరాకుకుతోడు ఆకలి కూడా అధికరిస్తోంది. ఆ స్థితిలో అతనితో ఏ విషయం ప్రస్తావించడానికీ సర్దార్లందరికీ జంకుగానే ఉంది. ఒక్క జస్వంత సింగు తప్ప అందరూ ఒదిగి ఒదిగి కూచున్నారు.

జస్వంతసింగు మాత్రం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ ఆసనంపై జేరగిలపడి కూచున్నాడు. మొగల్ రాజ ప్రతినిధిని, అమీర్ ఉల్ ఉమ్రాను ఇంతగా అల్లాడిస్తున్న శివాజీ నామం అతనికి చాలా సంతోషం కలిగిస్తోంది. రసపుత్రులూ, మహారాష్ట్రులూ కలిసికట్టుగా విజృంభిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన అతనికి తట్టకపోలేదు. కాని అంతలోనే అది జరిగేపనికాదని తలచి మనస్సును మరల్చుకుంటున్నాడు. దేశాన్నంతటినీ ముంచెత్తే మొగల్ ఫౌజుముందు శివాజీ ఎక్కువకాలం నిలవగలడన్న నమ్మకం అతనికి కలగటంలేదు.

అయినా దూరాన గోచరించే పర్వతాలూ, వాటిపై లీలగా కనిపించే దుర్గాలూ అతని దృష్టిని మాటిమాటికీ ఆకర్షిస్తున్నాయి.

మహారాష్ట్ర శౌర్య పర్జన్య ఘోష

పుణేకు పదకొండుమైళ్ళ దూరానఉన్న దుర్భేద్యమైన సింహగఢ్ దుర్గం అంతర్భాగాన శివాజీ తన ముఖ్యానుచరులతో తీవ్రంగా సమాలోచన జరుపుతున్నారు.

షయిస్తఖాన్ అంతు తేల్చడానికే రాయగఢ్ నుండి సింహగఢ్ చేరుకున్నాడతడు.

"దక్షిణ కొంకణం అంతా మనకు పాదాక్రాంతమై ఉంది. బీజాపూరు సుల్తానుతో పోరు ప్రస్తుతానికి నిలిచిపోయింది. ఒక్క షయిస్తఖాన్ మాత్రమే మనకు ప్రక్కలో బల్లెమై కూచునివున్నాడు"

శివాజీ మాటలకు మరాఠీ మంత్రులూ, సర్దార్లూ తలలూపారు. వీరంతా పుణే దిశగా కొండకోనల మీదుగా దృష్టి ప్రసరించివున్నారు.

"దాకణ్ కోటకోల్పోయిన దగ్గర్నుంచీ నేటివరకూ మూడేళ్ళపాటు మన స్వరాజ్య సైనికులు విశ్రాంతి అన్నమాట ఎరక్కుండా రాత్రింబవళ్ళు హోరాహోరీ పోరాడుతూనే ఉన్నారు. కాని మిడతల దండులా తరలివస్తున్న మొగలాయీలను అపటం సాధ్యం కావటంలేదు" మోరోపంత్ పింగళే విడ్డూరాడు.

"మార్వాడ్ రాజా జస్వంత్‌సింగు పదివేల ఫౌజుతో వచ్చి కలిశాట్ట! పోటీ హిందువులం అన్న ఆలోచనకూడా లేకపోయింది" అన్నాడు కన్హోజీ బహుజీ కసిగా.

"రసపుత్రులు ఇప్పుడు మొగలాయిల తొత్తులు" అన్నాడు తానాజీ.

"అంత మాట అనకు తానా! రసపుత్ర శౌర్యం ఇంకా చావలేదు. ప్రస్తుతం వాళ్ళంతా నివురు గప్పిన నిప్పులు. మళ్ళీ ఒక్కుమ్మడిగా ప్రజ్వలించే కాలం రాకపోదు" అన్నాడు శివాజీ.

"రసపుత్రుల సంగతి అలా ఉంచండి. ముందు మొగలాయీల సంగతి చూడండి. వర్షాకాలం వెళ్ళాక మిగిలిన కోటలమీద విరుచుకు పడటం ఖాయం. మనం ఏం చేసినా వర్షాకాలంలోనే చెయ్యాలి" అన్నాడు యశాజీ కంక్

"ఏం చెయ్యగలం యశాజీ? ఆసేతు హిమాచలం వారికి పాదాక్రాంతం అవుతోంది. వారిని ముఖాముఖీ ఎదుర్కొని నిలవరించడం చాలా కష్టం. మరేదైనా ఉపాయం చూడాలి" అన్నాడు మోరోపంత్.

ఉపాయాల పుట్టలు మరాఠీ మనస్సులు ఉపాయాలగుట్టలు పడమటి కనుమలు. సింహగఢ్ అవసరం అయితే సృగాలగఢ్ కూడా కాగలదు. ఎడతెగని ముసురులో నాని నాని ఉన్న కొండ కోనలనుండి ఉపాయాల మొలకలు వెలువడుతున్నాయి. ప్రతాప్‌గఢ్ సమీపంలో అఫ్జల్‌ఖాన్ ఉదరం చీల్చిన పులి గోళ్ళు సింహగఢ్ సమీపంలో షయిస్తఖాన్ పాలిటి సింగపు పంజాగా అవతరించకపోదు.

"మీరు పలికింది వేదవాక్కు పంతులుగారూ! ముఖాముఖి యుద్ధాలు మొగలాయీల యెడ ఫలించవు. పుణేలో ప్రవేశించి షయిస్తఖాన్‌నే చావుదెబ్బ తియ్యటం మినహా వేరే ఉపాయం కనిపించడంలేదు" నిబ్బరంగా, నిశ్చలంగా, విదానంగా పలికాడు శివాజీ.

శివరాయిడి సాహస వాక్కులకు ఉలిక్కిపడి ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు మహారాష్ట్ర వీరులు.

"ప్రభూ! చూస్తూ చూస్తూ సింహగుహ్వారంలోనికి జొరబడతారా! అది ఆత్మ హత్యా సదృశం కాదా?" అన్నాడు మోరోపంత్.

"క్షాత్రధర్మం అవలంబించాక చావు బ్రతుకులు ఎప్పుడూ కత్తి మొన మీదనే ఉంటాయి పంతులుగారూ! రంగంలోకి ప్రవేశించాక వెనుకచూపులూ, ప్రక్కచూపులూ పనికిరావు. విజయమో వీరస్వర్గమో ఇదే మన లక్ష్యం. వేల కొలది స్వరాజ్య యోధులను ఘొగలాయీలకు బలిపెట్టేకన్న నేరుగా పుణేలో ప్రవేశించి షయిస్తఖాన్‌ను హతమారుస్తాను, ఆ ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినా నాకై మీరెవ్వరూ చింతించవద్దు"

[ఇంకా వుంది]

సహృదయులు శ్రీ సంజీవయ్య

నిన్న ప్రియతమ నాయకులు శ్రీ దామోదరం సంజీవయ్య పదకొండవ వర్ధంతి ఉత్సవం చేసుకొన్నాం. ఈ నాడు వారినిసంస్మరణతోనే సరిపెట్టకుండా వారిని మనం అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

దేశ చరిత్రలో సాంఘిక రాజకీయ పరిణామాల దృష్ట్యా సంఘంలో నవ చైతన్యం కలిగించటానికి కొందరు జన్మిస్తారు. ఆ జననం సంపూర్ణ సాఫల్యం పొంది బహుజనాదరణ, బహుజనాకర్షణ పొంద గలిగిన వ్యక్తులు కొద్ది మందే వుంటారు. అటువంటి బహుకొద్ది మంది కోవకు చెందిన మహామనీషి శ్రీ దామోదరం సంజీవయ్య.

పేదరికం గూడుకట్టుకొన్న కుటుంబంలో పుట్టిన శ్రీ దామోదరం సంజీవయ్యగారు పేదరికపు బాధలువారిని వెంటాడాయి. విద్యార్థి దశ అంతా అనేక కష్టాలతో గడిచింది. కర్నూలుజిల్లా కేంద్రమయిన కర్నూలుకు ఐదువ్వెళ్ళదూరంలో ఉన్న పెద్దపాడు గ్రామం నుంచి రోజూ నడిచివెళ్లి నాల్గవతరగతి నుంచి స్కూలు ఫైనల్‌వరకు చదివారు.

తరువాత అనంతపుర ఆర్ట్స్ కాలేజీలోచేరి 1942 సంవత్సరంలో పట్టభద్రుడయ్యారు. పట్టభద్రుడైన శ్రీ సంజీవయ్యకు ఆర్థికంగా పరిస్థితి సరిగా లేనందున సివిల్ సప్లయిస్ ఇన్‌స్పెక్టరుగా పనిచేసి తన బాధ్యతలను చాలా చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ మంచిపేరు ప్రతిష్టలు సంపాదించుకొన్నారు. పొదుపుగా జీవితాన్నివెళ్లబుచ్చుకుంటూ, పొదుపుచేసిన డబ్బులో మద్రాసువెళ్లి 'వ్యాయశాస్త్రం' పట్టభద్రుడైయారు శ్రీ సంజీవయ్య. తరవాత కొన్నాళ్ళుబాస్తి మహాలక్ష్మమ్మ వద్ద అప్రెంటిస్‌గా చేశారు. శ్రీసంజీవయ్య మరుకుతనం గౌరవ నాయకులదృష్టికి వచ్చింది. 1950 సంవత్సరంలో పార్లమెంటుకు సభ్యత్వం లభించింది.

1952 సంవత్సరంలో మదరాసులో జరిగిన సాధారణ ఎన్నికల్లో గెలిచిమద్రాస్ శాసనసభలో సభ్యుడయ్యారు. రాజాజీ మంత్రివర్గంలోసభ్యునిగా శ్రీ సంజీవయ్యను తీసుకొన్నారు.

తర్వాత టంగుటూరిప్రకాశంపంతులు, శ్రీ నీలంసంజీవరెడ్డి, శ్రీ గోపాలరెడ్డి గార్లు మంత్రివర్గంలో సభ్యునిగా వివిధ శాఖలను నిర్వహించారు. పంచాయితీ రాజ్య వ్యవస్థ బహుముఖాలుగా వ్యాప్తి చెందటానికి ఎంతో దోహదం చేశారు. అనేకసంస్థలు ఎంతో ప్రగతినిసాధించాయి. తర్వాత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు.

దేశంలో ఒక రాష్ట్రానికి హరిజనుడు ముఖ్యమంత్రి కావడం అదే ప్రథమం. అదే విధంగా అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికైన తొలి హరిజనుడు శ్రీ సంజీవయ్య.

ముఖ్యమంత్రిగా వున్న సమయంలో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలను, కార్యక్రమాలను రూపొందించి, అమలు పరచారు. సమాజంలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న జన బాహుళ్యం లోనయ్యేకష్టాలన్నీ స్వయంగా చవిచూసి, వారిసేవకు శ్రీ సంజీవయ్య అంకితమయ్యారని చెప్పవచ్చు.

ముఖ్యమంత్రిగా ఉండగా భూసంస్కరణ అక్షరాల అమలులోనికి తెచ్చిన ఘనత శ్రీ సంజీవయ్యకే దక్కింది. ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు పంచిపెట్టారు. చట్టాలను అమలు పరచటానికి ఎదురయ్యే సమస్యలను వివరించి చట్టాలను అవసరమైన మేరకు సవరించటానికి, సమన్వయ పరచటానికి స్టేట్ లా కమిషన్ ఏర్పాటు చేశారు.

ప్రభుత్వానికి ప్రజలకు సన్నిహిత సంబంధాలు పెరగాలంటే ప్రభుత్వ యంత్రాంగం ప్రజల భాషలోనే ఉత్తరప్రత్యుత్తరాలు జరపాలని, అందుకు తెలుగు భాషలోనే ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని ఆదేశించారు. రాష్ట్రం పారిశ్రామిక పథంలో ముందడుగు వేయాలనే ఆశించారు. భారీ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు, గనుల అభివృద్ధికి విడివిడిగా మూడు కార్పొరేషన్లు స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలుగా రూపొందించారు శ్రీ సంజీవయ్య.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ రాజ్యంలో పురోగమించేందుకుగాను సాంఘిక సంక్షేమ పథకాలను ఆనాడే అమలు పరచిన కీర్తి శ్రీ సంజీవయ్యకే దక్కింది.

రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపుతున్నప్పటికీ, కాలయాపన, అవినీతిపనులు జరుగుతున్నాయని తెలుసుకొని ఎంతో కలవరపడ్డారు. అప్పుడే ప్రత్యేకంగా అవినీతినిరోధక శాఖను ఏర్పాటు చేశారు శ్రీ సంజీవయ్య. మునలి వారికి ఉచితభత్యం లాంటి సాంఘికభద్రతా కార్యక్రమాలను అమలు పరచారు.

సంజీవయ్యగారు ముఖ్య మంత్రిగా అయ్యే నాటికి ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగుల మధ్య ఉన్న సంబంధాలకంటే మరింత సన్నిహితంగా చేయటానికి తీవ్రంగా కృషి చేశారు. ఉద్యోగుల సమస్యలు చర్చించటానికి వీలుగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మన రాష్ట్రంలో మొట్టమొదటగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వోద్యోగులను సమాధానపరచి పని చేయించటమే ఉభయత్రా మంచిదని శ్రీ సంజీవయ్యగారి విశ్వాసం. ఆంధ్రప్రదేశ్ గడించిన అనుభవం ఆధారంగానే కేంద్రంలోస్టాఫ్‌కౌన్సిల్ ఏర్పాటుఅయ్యాయి. ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనా నియమావళిని కూడా సరళం చేసిన ఖ్యాతి సంజీవయ్యగారికే దక్కింది. ప్రభుత్వోద్యోగులు రాజకీయాలు మినహా మిగిలిన అన్ని విషయాలపై సాహిత్యకృషి చేయవచ్చునన్న నియమాన్ని చేసి ప్రభుత్వోద్యోగులలో ఉన్న రచనా పాటవశక్తి పెంపొందటానికి దోహదం చేశారు.

కార్మికుల స్థితిగతులు ఏమిటో? ఏ రంగ ప్రగతికైనా వారి పాత్ర ఏమిటో పూర్తిగా అవగాహన చేసుకొన్న సంజీవయ్యగారు కార్మికులకు ప్రయోజనకరమైన 'బోనస్' యిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టారు.

కేంద్రంలో కూడా కార్మిక శాఖ, పరిశ్రమల శాఖ మంత్రిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధి మంత్రి వర్గంలో శ్రీ సంజీవయ్య పని చేశారు. కాంగ్రెసుపార్టీకి అధ్యక్షులుగా రెండు పార్లు పనిచేశారు.

ముఖ్యమంత్రిగా సంజీవయ్యగారు తెలుగు భాషా వికాసానికి ఎనలేని కృషి చేశారు. భారతదేశంలో ఉన్న తెలుగు రచయితలనందరినీ ఒకేవేదికపై తీసుకొనివచ్చి అఖిల భారత తెలుగు రచయితల సమావేశాన్ని తొలిసారిగా ఏర్పాటు చేసిన ఖ్యాతి శ్రీ సంజీవయ్యకే దక్కింది.

షెడ్యూల్డు కులాల, జాతుల, వెనుకబడిన తరగతుల వారికి నిర్దేశించిన ఉద్యోగాల నియామకం విషయంలో నియమాలను ఖచ్చితంగాపాటించేలా కృషి చేశారు శ్రీ సంజీవ[illegible]

స్వీయ [illegible] ఎదిగిన శ్రీ సంజీవయ్యలో ప్ర[illegible]త్తులు కాక పట్టుదల, కర్తవ్యపాలన, [illegible]యితీ వీటన్నిటిని మించి సరళ స్వభావం, స్నేహ సౌశీల్యం అన్నిటికి మించి విజాయితీ—వారిని ప్రగతి పథకునిగా తీర్చిదిద్దాయి. వారి జీవితం నిజంగా ఈనాటి యువకులకుఎంతో ఆదర్శనీయం, వారు ఏ ఆశయ సాధన కోసం శ్రమిస్తూనే ఉన్నారో ఆ ఆశయం పూర్తి కాక ముందే అతి చిన్న వయస్సులోనే 51 సంవత్సరాల ప్రాయంలోనే 1972 సంవత్సరం మేనెల ఏడవ తేదీన కీర్తిశేషులు కావడం నిజంగా మన దురదృష్టం.

— సిద్ధాని నాగభూషణం

8-5-1982 శనివారం

శక సం. 1904 వైశాఖం— 18

ఫలం

* మేషం : ఏ ప్రయత్నం, ఏ రంగానికి సంబంధించినా ప్రయత్నలోపం లేకుండేటట్లు, ఈదినం అనుకూలదాయకమే. అధికారుల ఆదరానికి యత్నించటం శ్రేయం.

* వృషభం : దుష్టసహవాసానికి దారి తీయగల పరిస్థితులుంటాయి. దూర దేశాలనుండి ఉత్తర ప్రత్యుత్తరాలు రావచ్చు. ఆదాయంఉన్నది.

* మిధునం : సులభంగా ఒకానొక కార్యం నెరవేరేమార్గంఉంటుంది. అన్నివిధాలా అనుకూలకాలంగా భావించి, ఈ దినం ప్రయత్నానికి దిగాలి.

* కర్కాటకం ఆదాయంలో వృద్ధి. బహుశా కళాసాహిత్య రంగరీత్యా సంభవం. మీ ప్రయత్నాలు సుకరంగా సాగిపోయే మార్గంఉన్నది. ఆరోగ్య లోపం లేదు.

* సింహం: బంధువర్గియులమూలంగా గాని, మిత్రులవలనగాని లేని పోని యిబ్బందులకు గురికావలసిన పరిస్థితులు ఏర్పడవచ్చు. ఎంతజాగ్రత్తగా వ్యవహరిస్తే అంతమేలు.

* కన్య : ఉద్యోగ సంబంధంగా యిబ్బందులురాకుండా చూచుకోవాలి. కొందరకు నూతనప్రయత్నాలకు అనుకూలమైనదినమే.

* తుల : అనుకూల వాతావరణంగల దినం, అందుచేత అన్నివిధాలా యత్నించటం శ్రేయం. నూతన విషయసేకరణకు అనుకూలదినమే.

* వృశ్చికం: కళాసాహిత్యరంగాలలో వ్యాపారంలో, నిత్యకృత్యంగా జరిపే వ్యవహారాలలో మీకు అనుకూలతయే గాక, లాభదాయకదినమే.

* ధనుస్సు : సుఖశాంతులు లోపించటం, అన్నివిధాలా చికాకులు ఏర్పడడం గమనించగలుగుతారు. ఏదో రకంగా ధనలబ్ధికి కూడా అవకాశంగల దినం.

* మకరం : శాంతంగా, నిదానంగా చాలదినాలుగా నిలచిన, వ్యవహారాలను సర్దుబాటు చేసికోండి. నూతనవ్యవహారాలలో జోక్యం ఉంటుంది.

* కుంభం : దూరప్రయాణాలు చాలమంది విషయంలో చెప్పబోతున్నది. కొందరకు సభా కార్యక్రమాలలో జోక్యం, అవకాశం ఉండటం తథ్యస్థిస్తుంది.

* మీనం : ఆదాయలోపం లేదు. నూతనవ్యవహారాలు లాభదాయకం, సాయంకాలానికి ఒకానొక వ్యవహారం అనుకూలప్రదమని గ్రహించాలి.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

మాఊరిసమస్య

(ఈక్రింది మాఊరిసమస్య పంపిన వారందరికి ఒక నెలరోజులపాటు ఆంధ్ర పత్రిక పంపుతాము, సౌకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.)

పిడపర్రు

మా ఊరికి బస్ సదుపాయం లేదు.

చింతపల్లి రమణశ్రీ, పిడపర్రు తెనాలి తాలూకా, (గుంటూరు)

రాచపాలెం

మాఊరి రోడ్‌మీద తారువేసి చాలా కాలం అయింది. గతుకులు - అధికంగా కలవు.

రమణమ్మ సింగరాజు, గోవిందరాజు శింగరాజుగారి కుమార్తె, రాచపాలెం (బి. వొ.) పుత్తూరు తాలూకా (చిత్తూరు)

వీర్నపెల్లి

మా ఊరిలో కరెంటు ఉందికాని వీధిదీపాలు వెలగవు.

కె. రాములు, వీర్నపెల్లి, వేములవాడ తాలూకా (కరీంనగర్)

పరిచయం

ఎన్. గోపాలకృష్ణ



ఇటీవల విడుదలయిన "భలేకాపురం" చిత్రం దర్శకుడు ఎన్. గోపాలకృష్ణ విద్యావంతుడు, ఆధునిక భావాలుగలవాడు. సమూలంగా మార్పులు రాకపోతే తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆ మాటకొస్తే మొత్తం భారతీయ చలనచిత్ర పరిశ్రమ భవిష్యత్తు అంధకారమని ఆయన అభిప్రాయం. ఆయన దర్శకత్వంలో "లక్ష్మణరేఖ", "స్వర్గానికి నిచ్చెనలు", "మరో సీత కథ", "చిన్నారి చిట్టిబాబు" "భలే కాపురం" చిత్రాలు ఇంతవరకూ తయారయ్యాయి. "భలేకాపురం" కుటుంబగాథా చిత్రం. సత్యనారాయణ, జయమధు యీ చిత్రంలో బాగా నటించారు. మరి కొన్ని కథలు శ్రీ గోపాలకృష్ణ పరిశీలనలో వున్నాయి.

—వి. ఎస్. అవధాని

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

4వ సర్గ

పాదపానవ భంజంతో
వికర్షంత స్తథాలతాః 89
విధమంతో గిరివరాన్
ప్రసూనః ప్లవగర్షభాః

సహజములైన జాతివైష్టలను ఇష్టం వచ్చినట్టు ప్రదర్శిస్తూ వెళ్లతూన్నారు. చెట్లనువిరిచి పోగు పెట్టుతూన్నారు. తీగలనుత్రెంపి చిందరవందర చేస్తున్నారు. కొండలను తగలబెట్టుతున్నారు.

వృక్షేభ్యోన్యే తుకపయః
నర్తంతో మదుదర్పితాః 90

కొందరు మదుపానమత్తులై చెట్లమీంచి చెట్లమీదికి దుముకుతూ వెళ్తున్నారు.

అన్యేవృక్షాన్ ప్రపద్యంతే
ప్రపతంత్య పిచాపరే

కొందరు మదుపానమత్తులై చెట్లమీంచి క్రిందపడుతూ చప్పున లెలివిలెచ్చుకుని తుప్పునఎగిరి మళ్లీ చెట్లనుచేరుకుంటున్నారు.

భభూవ వసుధాతైస్తు
సంపూర్ణా హరియూథపైః
యథాతల మకేదారైః
పక్వైరివ వసుంధరా 91

ఆ వానర సైనికులతో నిండియున్న భూమి పంటచేలతోనిండి కలకలలాడుతూన్న పొలములాగా ఉంది.

మహేంద్ర మథసంప్రాప్య
రామోరాజీ వలోచనః
అధ్యారోహ న్మహాబాహు
శిఖరం ద్రుమభూషితమ్ 92

అలాగు రాముడు వానర సైన్యముతో మహేంద్రగిరినిచేరి చెట్లతో చూడముచ్చటగాఉన్న ఆ కొండశిఖరమెక్కాడు.

తతశ్శిఖర మారుహ్య
రామోదశ రథాత్మజః
కూర్మమీన సమాకీర్ణ
మపశ్యత విలాకరమ్ 93

ఆ గిరి శిఖరమెక్కి దశరథరాముడు సముద్రాన్ని చూశాడు. అంతదూరాన ఉన్న సముద్రములోంచి పెద్ద పెద్ద తాబేళ్లు, చేపలూ అప్పులలోంచి ఉప్పరానికి తుప్పున తుళ్లతూన్నాయి, స్పష్టంగా కనిపిస్తున్నాయి.

(పశేషం)

సామవేదరాణాయనీయ శాఖ ప్రచురణ

ఆత్మపరవంచనాత్మకమైన వివరణ

(గతసంచిక తరువాయి)

తెలుగులిపి వ్రాతప్రతినిపురస్కరించుకొని నాలుగైదుసార్లు దేవనాగరి లిపివ్రాత ప్రతిని పురస్కరించుకొని మరొక నాలుగైదు సార్లు టూరువెళ్లితే టి.ఏ. కోసం టూరు వేసుకున్నట్లవుతుంది. అటువంటి పనేమీ నేనుచెయ్యలేదు.

(5) స్వర పరిష్కరణ కార్యక్రమం శ్రీ శర్మగారే నిర్వర్తించగా అందుకై వారికి రు 5000 పారితోషికం యిచ్చిందని నేను స్పష్టంగా వ్రాశాను. "స్వర పరిష్కరణ కార్యక్రమం నేనే నిర్వర్తించానని" నేను వ్రాసినట్లు శ్రీ శర్మ ఒకటికి రెండుసార్లు పేర్కొన్నారు. అది అబద్ధం. వారికి దృష్టిదోషం రాలేదని భావిస్తాను. మరొకసారి నా వ్యాసం పరిశీలించడం మంచిది.

(6) శ్రీ గోవిందశర్మ తన వద్ద ఉన్న "కౌథుమ శాఖ" ముద్రిత ప్రతిని నాకివ్వగా దాన్ని అనుసరించి రాణాయనీయ శాఖలో ఋషిదేవతాదులను పరిష్కరించి వ్రాశానని వారన్నారు. కౌథుమ, జైమిని శాఖల ముద్రిత ప్రతులు అనేకం వున్నాయి. వాటి సన్నింటినీ నేను సేకరించాను. రాణాయనీయశాఖ కంటే "కౌథుమ-జైమిని" శాఖలు చిన్నవి. చిన్నదైన కౌథుమశాఖ ముద్రిత ప్రతి చూచి బృహత్తరమైన రాణాయనీయ శాఖ పరిష్కరణ కార్యక్రమం నేను పూర్తి చేశానని శ్రీ గోవిందశర్మగారంటున్నారంటే గ్రాంఫోను ప్లేటువలె సామవేదం అప్ప చెప్పగల శ్రీ శర్మగారికి తాము కంఠస్థంచేసిన రాణాయనీయశాఖ పట్లతమకే సరైన అవగాహన లేదని ఋజువవుతున్నది.

"రాణాయనీయ పూర్వోత్తర సంహితలో ఋక్కులు లేవు" అని నేను అన్నానని శ్రీ శర్మగారంటున్నారు. "ఋక్కులు లేవు" అని నేనెక్కడా వ్రాయనేలేదు. ఆంధ్రపత్రికలో లేనివాక్యాలు ఉన్నట్లు శ్రీ శర్మగారు భావిస్తున్నారంటే అందుకు కారణం ఊహకందడం లేదు. ఋషి దేవతాదులు తాళపత్ర గ్రంథాలలో లేనే లేవు. వారి వద్దనే ఉన్న ఆ గ్రంథాలను వారే పరిశీలించుకొనవచ్చును. ఓ.యం.యల్ లో వున్న వాటిమైక్రో ఫిల్ములను యెవరైనా చూడవచ్చును. ఋషిదేవతాదుల విషయమై తగిన పరిజ్ఞానం తమకు ఉండే ఉంటే స్వర పరిష్కరణ చేసినప్పుడు వారేవాటిని సుపరిష్కృతంగా వ్రాసి చేర్చి వుండవచ్చును గదా!

ఇంతా అసలు స్వరపరిష్కరణ చేశామన్న గోవిందశర్మ తామొక్కరే ఆ పని చెయ్యలేదు. తమ గురువైన శ్రీ ద్వివేదుల గోపాలావధానిగారి సహాయంతో ఆ పరిష్కరణ కార్యక్రమం పూర్తి చేసినట్లు వారి గురువుగారి సమక్షంలో శ్రీ శర్మగారే నాకు చెప్పారు.

(7) "దశతి" అనేది సాధారణంగా పదికి చిహ్నంగా పెట్టిన సంఖ్యావాచక పదమేగాని యిదేమీ పెద్ద వేదపరిభాషా పదమూ కాదు. పరిశోధనాంశమూ కాదు. ఇంత ప్రాథమికమైన "దశతి" గురించి కూడా శ్రీగోవిం[illegible] తెలియదు. పది [illegible]ల్నే కాదు, పది శ్లోకాల్ని, పది పద్యాల్ని, పది గద్యాల్ని, పది సూత్రాల్ని కూడా "దశతి" అనవచ్చు. వాడుకలోని పది మంది వచ్చారు "వంటి వాటిల్లో పది" శబ్దం వంటిదే యీ"దశతి". "దశతి" గురించి యింత వేదపరిభాషా పదంగా చెప్పిన గోవిందశర్మ పరిష్కరణలో ఋషిదేవతాదుల్ని వ్రాయని విధంగా ప్రారంభంలో కనీసం "1 వ దశతి-2వ దశతి" అనైనా దశతి సంఖ్యలు కూడా వ్రాయలేకపోయారు.

(8) "అసలు ఋక్కు అంటే వేదమంటే యేమిటో గోపాలకృష్ణయ్యగారికి తెలుసునా అని సందేహంకలుగుతుంది" అని యేమేమో చెప్పారు. నేను విద్యార్థి దశలో ఉండగానే 1949 లోనే వేదపరిశోధనపట్ల నాకు ఆసక్తి కలిగింది. వివిధ శాస్త్ర గ్రంథాలనుపరిశోధిస్తూ ఒక అవగాహనకువచ్చి వేద పరిశోధనకు దిగాను. పండిత కవిగా పరిశోధక వినుర్కుడుగా 1950 నాటికే నాకు విస్తృతమైన కీర్తి వచ్చినా మొట్టమొదట వేదవాఙ్మయం మీద నేను కలం పట్టి వ్రాసిన పరిశోధనాత్మక [illegible] వ్యాసాన్ని మిత్రులు శ్రీ [illegible]ందుప్రసాద్ గారు 1954 జూన్ [illegible] ఆంధ్రపత్రిక దినపత్రికలో ప్రకటించారు. అ తరువాత గత 26 సంవత్సరాలుగా వేదకగోష్ఠి పరిశోధనాంశాలతో నేను వ్రాసిన వ్యాసాలు అనేకందినపత్రికలలో ప్రకటితమయ్యాయి. అతిముఖ్యమైన వేద విజ్ఞాన పరిశోధనాంశాలున్న నారేడిమో ప్రసంగాలను ప్రముఖ వార్తా విశేషాలుగా భావించి లవి ప్రసారమైన మర్నాడు ప్రముఖంగా ఆంధ్రాంగ్ల దినపత్రికలు ప్రకటించిన సందర్భాలూ వున్నాయి.

వేదవాఙ్మయం మీద నేను కలం పట్టి తొట్టతొలి వ్యాసం వ్రాసిన 1954 లో శ్రీ గోవిందశర్మ ఏ దశలో ఉన్నారో నాకు తెలియదుగాని ఈనాటికి "గోపాలకృష్ణయ్యకు ఋక్కు అంటే యేమిటో వేదమంటే యేమిటో తెలుసునా?" అని వారి మాయ దేహానికి సందేహం కలిగింది.

(9) "సామవేద రాణాయనీయశాఖ ప్రచురణకు ప్రధానకారకులు గోపాలకృష్ణయ్యగారు" అని 77-7-4 ఆంధ్రజ్యోతిలో ప్రకటించడమే కాక యీ కార్యక్రమం చేపట్టినప్పటి[illegible] నా పట్ల యెంతో కృతజ్ఞతా భావం చూపిన శ్రీ గోవిందశర్మ హటాత్తుగా యెందుకింత విద్రోహబుద్ధితో ఆత్మ పరవంచనతో అవాస్తవిక విషయాలు ప్రకటిస్తున్నారో తెలియదు. "గోపాలకృష్ణయ్యగారు ప్రభుత్వంచేత యిప్పించిన 15 [illegible] రూపాయలతో యిల్లు కొనుక్కున్నాను" అని యెంతోమందికి చెప్పి నాపట్ల కృతజ్ఞత చూపిన శ్రీ గోవిందశర్మ 8-2-82 ఆంధ్రపత్రికలో పడిన వారిగోష్ఠి వ్యాసాన్ని విజయనగరంలోనే జిరాక్స్ కాపీ తీయించి వారి బందువు ద్వారా నాకీయవలసిందిగా పంపారు. ఆ గోష్ఠిలో తాను తెలివి తక్కువగా వెల్లడించిన విషయాలను నేను విమర్శించినందుకు శ్రీ గోవిందశర్మ అలిగి - సూర్యునిమీద ఉమ్మివెయ్యాలనుకున్నట్లు - నామీద అఖాండాలువేసి బురదదుద్దాలని చూస్తున్నారు. పవిత్రసామ వేదగానంచేసే నోటితోనే ఆత్మపరవంచనాత్మకంగా అబద్ధాలాడడం తనగోతిని తానే తవ్వుకొన్నట్లవుతుంది. తన కొంపను తానే కూల్చుకున్నట్లవుతుంది.

(అయిపోయింది)

డా॥ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

రచయితలకు సూచనలు

* ఆంధ్రపత్రికి ఆదివారం అనుబంధంలో సచిత్ర వ్యాసాలకు ప్రత్యేక ఆదరణ లభిస్తుంది. ఫొటోలు పంపే వారు అవి కాబినెట్ సైజు కన్నా చిన్నవి కాకుండా పంపాలి. చరిత్రాత్మకమైన సచిత్ర వ్యాసాలే గాక సాంఘిక జీవనానికి దర్పణం పట్టే పరిశోధనాత్మక వ్యాసాలు కూడా పంపవచ్చు. వ్యాసానికి బొమ్మ అదనపు అందాన్నిస్తుంది.
* వ్యాసాలు పంపేవారు వాటికిగల ఆదారాలను చివర పేర్కొనడం మంచిది. మీ రచనలతోగాక విడిగా స్టాంపులు

శాస్త్ర సాంకేతిక విషయాలపై 77 దేశాల మధ్య సంప్రదింపులు

న్యూఢిల్లీ, మే 7:

వరమాన దేశాలమధ్య శాస్త్రీయ పరిశోధన మున్నగు కార్యక్రమాలలో సంప్రదింపులకు ఏర్పాట్లు ఉండాలని 77 దేశాల శాస్త్రీయ సంస్థల అధిపతులు నాలుగురోజుల సమావేశం సూచించింది. వీరి ఈ సమావేశం గురువారం ఇక్కడ ముగిసింది.

ఇలా సంప్రదింపులకై ఏర్పాటు చేసే సంస్థలు ఒక దానికి ఒకటి పోటీ పడిగానే సహకరించి పనిచేయాల్సి ఉంటుందని సిఫార్సు చేసింది. 1981లో కారకాస్ సమావేశం సిఫార్సులను అమలు చేసేందుకుగాను జరిగిన ఈ సమావేశంలో భారత్‌తో సహా 77 దేశాల శాస్త్రీయ సంస్థల అధిపతులు పాల్గొన్నారు.

సాంకేతిక విజ్ఞానాన్ని అందనా వేసే వాటి ఐదిలీలను ఎప్పటికప్పుడు తెలిపే సామర్థ్యం గల సంప్రదింపుల సంస్థల జాబితా తయారు చేయాలని ఈ సమావేశం అంగీకరించింది.

ఇది ఇలా విజయవంతమైన సమావేశం అని ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ ఎం. జి. కె. మీనన్ అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఏవి విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలో గుర్తించబడిందని. ఏవి కార్యక్రమాలలో సహకరించుకోవాలో పరిశీలించే కార్యాచరణ సదస్సులు ఏర్పాటు కావాలని అన్నారు.

నిబ్బంది శిక్షణ, సమష్టి పరిశోధనా ప్రాజెక్టులు. పైలట్ కర్మాగారాలు, పరిశ్రమలు ఇప్పుడు అభివృద్ధి పరిక్షా నంతో ఏర్పాటు చేయడం మున్నగు వాటిలో ఈ దేశాలమధ్య సహకారం అవసరమని అంగీకరించారని ఆయన అన్నారు.

వచ్చే ఆగస్టుదాకా ఈ నిర్ణయాల అమలుకు భారత్ చర్యలు తీసుకోవాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆగస్టులో జరిగే వీరు మణీలాలో సమావేశం అవుతారు.

శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధికి గాను అన్ని దేశాలూ జాతీయాదాయంలో 7 శాతం 1990 నాటికి ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చేట్టు చూడాలని ఈ సమావేశం నిశ్చయించింది. ఆహారం, వ్యవసాయం, ఆరోగ్య రక్షణ. పోషకాహారం, విద్యుదుత్పత్తి అభివృద్ధి. చౌకగా ఇళ్ల నిర్మాణం. శాస్త్ర సాంకేతిక విధానాల విషయంలో సహకరించుకోవచ్చునని నిర్ణయించారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంనుండి వర్ధమాన దేశాలు తప్పుకోవాలని సలహా

న్యూఢిల్లీ, మే 7:

అణ్వస్త్ర దేశాలు తమ అణ్వాయుధాల సంఖ్యలను సగానికి తగ్గించుకోవటానికి నిరాకరించే పక్షంలో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుండి వైదొలగవలసిందని 10 వర్ధమాన దేశాలనూ అర్థించటం జరిగింది.

రక్షణ వ్యవహారాల ఆధ్యయన సంస్థ డైరెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నిరాయుధీకరణపై వచ్చేనెల జరుగనున్న ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశాల దృష్ట్యా తయారు చేసిన నివేదికలో పై విధంగా కోరడం జరిగింది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుండి వర్ధమాన దేశాలు అన్నీ మూకుమ్మడిగా వైదొలగకూడదని పిలుపునిచ్చే పక్షంలో అణ్వస్త్ర దేశాలు దిగి రాగలవని ఈ నివేదిక అభిప్రాయపడింది. ఒప్పందం లోని ఆరవ అధికరణ క్రింద తమకు గల ప్రధాన బాధ్యతను ఈ దేశాలు యింకెవరకూ నిర్వర్తించని విషయాన్ని ఈ నివేదిక గుర్తు చేసింది.

వర్ధమాన దేశాలు మూకుమ్మడిగా వైదొలగే పక్షంలో పారిశ్రామిక దేశాలలో ప్రజాదరణ పొందుతున్న శాంతి ఉద్యమాలకు పరిణతి ఐలం చేకూర గలదని ఈ నివేదిక అభిప్రాయపడింది.

అంతర్జాతీయ భద్రతకు సంబంధించిన సమస్యలపై తృతీయ ప్రపంచపు అభిప్రాయలనే ఈ నివేదికలో వ్యక్తం చేయటం జరిగిందని నివేదిక రచయితలు వివరించారు.

అణ్వస్త్ర దేశాలు తమ నిల్వలను ఒక సంవత్సరంలోగా సగానికి తగ్గించుకోక పోతే ఒప్పందం నుండి వైదొలగుతామని వర్ధమాన దేశాలు బెదిరించ గలవని ఈ నివేదిక హెచ్చరించింది.

అంతేకాక అణ్వస్త్రాలు ఐక్యరాజ్య సమితి వ్రణళిక పనుపరించి న్యాయమైన, చట్టబద్ధమైన రక్షణాయుధాల్లా వీటి ప్రయోగం చట్టబద్ధమా అన్న విషయాన్ని నిర్ణయించ వలసిందిగా ప్రపంచకోర్టును 77 దేశాల బృందం అర్థించాలనికూడా ఈ నివేదిక కోరింది.

ప్రపంచ కోర్టు తీర్పువల్ల అణ్వస్త్ర వ్యతిరేక ఉద్యమం బలపడుతుందని, లేక అణ్వస్త్రాలపై కొంది దేశాలు వెలాయిస్తున్న గుత్త ఆధిపత్యం అంతం కాగలదనీ జరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది.

పారిశ్రామిక దేశాలలో విరాయుధీకరణపై ప్రజాభిప్రాయం సాగుతున్న దర్శ అంతం కాకుండా చూడవలసిన బాధ్యత వర్ధమాన దేశాలపై వుందని కూడా ఈ నివేదిక సూచించింది.

అణ్వస్త్ర నిరోధక ఒప్పందం. అణ్వస్త్ర రహితమండలాలు అన్నవి ఆయుధాలను అదుపు చేయగల వనిగానీ, అణుశక్తికి సంబంధించిన రక్షణ సమర్థంగా పనిచేయగలవనిగానీ. అణ్వస్త్ర వ్యాప్తి ప్రమాదకరమనిగానీ, అనుకోవటంలో ఎంత మేరకు సత్యము వుందని ఈ నివేదిక ప్రశ్నించింది.

పారిశ్రామిక దేశాల మధ్య సాగుతున్న అణ్వస్త్రాల పోటీయే అసలైన ప్రమాదం అని ఈ నివేదిక వివరించింది. అతి ప్రధానమైన ఈ సమస్యమంచి ప్రజల దృష్టి మళ్ళించటానికి యితరసమస్యలు ప్రస్తావించబడుతున్నాయని ఈ నివేదిక అభిప్రాయపడింది.

ప్రాంతీయ పార్టీలు తలెత్తడానికి కేంద్ర విధానాలే కారణం: రాజు

(1-వ పేజీ తరువాయి)

బడేట్లు చూడాలని కూడ కార్యవర్గం గట్టిగా కోరింది.

వరికుడి నీటివనగర్ రైలుమార్గ నిర్మాణంలోను మాచెర్ల-గుంటూరు పెక్షనను త్రాడ్‌గేజ్‌గా మార్చటంలోను జరుగుతున్న వివరీతమైన జాప్యం రాష్ట్రాభివృద్ధి వల్ల కేంద్రం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని కార్యవర్గం అభిప్రాయపడింది.

హిందూస్థాన్ సమాచార్ యిలా తెలియ చేస్తున్నది.

దేశంలో పార్టీ విధానమనేది నాశనమవడానికి కారణం పార్టీని పటిష్టంగా రూపొందించ లేకపోవడమేనని. కుల ప్రాతిపదికగా పార్టీలు నిర్వహించడం లేదా అధికారంకోసం పార్టీలు ఏర్పాటు చేయడం చేస్తున్నారని 1969లో కాంగ్రెసులో చీలిక వచ్చినప్పుడు దానిని సమర్థించి పార్టీ విధానం నాశనం అవడానికి అందరం కారకులమయినామని, 1978 నంగిలో తిరిగి ఆ తప్పిదాన్ని చేయదలచుకో లేక పదిరిపేశామని శ్రీ రాజు అన్నారు.

తమ పార్టీ పేరుమీద ఎన్నికలలో గెలిచినూడా ఇతర పార్టీలలోకి సభ్యులు ఎందుకు వెళ్ళున్నారప్పుడు పరిశీలించామనీ. దీనికి కారణం పార్టీపై నరైన అదుపు లేకపోవడంతప్ప మరేమీ కాదని తేలిందని ఆయన అన్నారు.

నేడు దేశంలో రాజకీయ కార్యక్రమాలనేవి లేనివీ కేవలం రాజకీయాలను పాగిస్తున్నారని ఆయన విమర్శించారు. తమ పార్టీ మాత్రం అధికారం కోసం ప్రాకులాడక పటిష్టంగా రూపొందడానికి కృషి చెస్తోందని శ్రీ రాజు అన్నారు.

కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అధికార దుర్వినియోగం చెయ్యకుండా అడ్డుపడడమే తమ పార్టీ లక్ష్యమని శ్రీ రాజు తెలిపారు.

ప్రాంతీయపార్టీ గురించి అడిగిన ప్రశ్నకు శ్రీ రాజు సమధానమిస్తూ ప్రాంతీయతత్వం ప్రాంతీయపార్టీల ఆవిర్భావాని కేంద్రప్రభుత్వం అధికార పార్టీ అనుసరిస్తున్న విధానాలే కారణమన్నారు.

అధికారమంతా ఢిల్లీలో కేంద్రీకరించి ఉండడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉండవలసిన రీతిలో సంబంధాలు లేకపోవడంవల్ల, ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ పరిగెత్తుతున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రప్రజలు ఎన్నుకొన్న వ్యక్తిని గాక ఢిల్లీ నుండి ముఖ్యమంత్రిని నామినేట్ చేయడం రాష్ట్రంలోప్రజలను అవమానం చేయడమేనని ఆయన అన్నారు. మాజీముఖ్యమంత్రి శ్రీఅంజయ్యను కేవలంఒకపార్టీ మెంటు సభ్యుడు అందరిముందూ అవమానం చేయటం కూడా రాష్ట్ర ప్రజలను అవమానం చేయడమేనని ఆయన శ్రీ రాజీవ్ గాంధీని ఉద్దేశిస్తూ అన్నారు. ఇటువంటి పనులన్నీ చేయడంవల్ల ప్రజలు అపార్టీవల్ల పభావం పోవడంతో ఆస్థానే ప్రాంతీయపార్టీలవల్ల మొగ్గుచూపుతున్నారు. తప్ప మరేమీ కాదని శ్రీ రాజ అన్నారు,

ప్రాంతీయ పార్టీల ఆ విర్భావానికి కేవలం దిల్లీయే కారణమని ఆయన విశేషంగా విమర్శించారు.

రాబోవు ఎన్నికలలో పోటీ చేయడానికి తమ పార్టి నిర్ణయించి దానికి తగిన హంగులు తయారు చెసుకుంటున్నదని అంటూ తమపార్టి పేరుమ కాంగ్రెస్ (ఎస్)గా కాక ఇండియన్ కాంగ్రెస్ సోషలిస్ట్‌గా పేర్కొనవలసిందిగా కోరుతూ, దరఖా తమపార్టి చిహ్నమని తెలిపారు.

గాంధీభవనం విషయమై వివాదాలలోకి వెళ్ళదలచు కోక తాము గతంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యకు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ అజీజ్‌కు తర్వాత పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కోన ప్రభాకర రావుకు 1979లో సుప్రీంకోర్టు తీర్పు ప్రతులను వంపుతూ పరిస్థితి వివరించగా పరిశీలిస్తామని ముగ్గురూ హామీ ఇచ్చికూడా తమ మాట నిలబెట్టుకోలేక పోయారనీ, తమకు న్యాయంగా రావాల్సినవాటిని కోర్టుద్వారానే తిసుకోగలమని శ్రీ రాజు అన్నారు.

సుప్రీంకోర్టు తన తీర్పులో ఎలక్షన్ కమీషన్ కేవలం పార్టీ చిహ్నంపైన మాత్రమే తీర్పు ఇవ్వగలదుతప్ప పార్టీ అసలుపై గాదని పేర్కొన్నారు.

రాజకీయ పార్టీల మధ్య పరస్పర గౌరవం ఉండటం మంచిదని ఆయన అన్నారు.

కార్యవర్గ సమావేశంలో మొత్తం ఆరు తీర్మానాలు చేశారు.

లెవీ సిమెంటు ధర బస్తా రు. 60

న్యూఢిల్లీ, మే 7:

లెవీసిమెంట్ గరిష్ట ధరను బస్తా 1 కి రు. 60 లుగా సిమెంట్ ఉత్పత్తిదారుల సంఘం నిర్ణయించింది. ఈగరిష్ట ధరతో పాటు కొనుగోలుదారు అమ్మకంనన్ను ప్రాథిక పన్ను లు చెల్లించకోవలసి వుంటుంది.

ఈ గరిష్టధర వెంటనే అమలులోకి వచ్చినట్లు వైసంఘం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

స్వేచ్ఛ విపణిలో అమ్మే సిమెంట్ ధర జమ్మూ-కాశ్మీర్ ఈశాన్యరాష్ట్రాలు కేరళ, మహారాష్ట్రాలలో బస్తా ఒకటికి గరిష్టధర రు. 60 లుగాను తక్కిన రాష్ట్రాలలో రు, 56 లుగాను వుంది.

రైల్వేసేషన్‌కు 20 కి లో మీ టర్ దూరంలోపలవున్న గిడంగులలో వున్న నిల్వలకు యి న్నుడు ప్రకటించిన సిమెంట్ రేటు వరిస్తాయని, 20 కిలో మీటర్లకు మించిన దూరంలోవున్న గిడ్డంగులలోని లెవీ సిమెంట్ ధరకు తగినంగా చేర్చవలసిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి. ఏదేని రాష్ట్రాలు ఏదేహార్టరిలు సిమెంట్ సఫయి చేసేని విసరమైన పథకాన్ని తయారు చేసినట్లు సిమెంట్ ఉత్పత్తిదారుల సంఘం తెలియజేసింది.

సిమెంట్ ఫాక్టరీలులేని పెద్దకరువుపడిన జిల్లాలు లేదా ప్రాంతాలలో పరిశ్రమల నిర్మాణాలకు మాత్రమే లెవీ సిమెంటు లభిస్తుందని పరిశ్రమల మంత్రిత్వశాఖ వివరణ విచ్చింది.

సిమెంట్‌పై కంట్రోల్‌ను పాక్షికంగా తొలగించేందుకు నిర్ణయం తసుకున్న దరిమిలా రాష్ట్ర, కేంద్ర శాఖలు రాష్ట్ర కేంద్ర కార్పొరేషనులకు పాక్టరీ నిర్మాణ పరిశ్రమల ఉపయోగార్థమే లెవీ సిమెంట్ నష్టయిచేయడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

లెవీ సిమెంట్‌కు అర్హతయిన పారిశ్రామిక సంస్థల వర్గీకరణలను ఒక పత్రికా ప్రకటనలో వివరించడం జరిగింది. దీని ప్రకారం పరిశ్రమలేలేని జిల్లాలలోవెలసే పరిశ్రమలకు, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన వెనుకబడిన జిల్లాలు. ప్రాంతాలకు వెలసే పరిశ్రమలకు, ఉత్పత్తిలో 60 శాతం అంతకు మించి ఎగుమతి చేసే పరిశ్రమలకు లెవీ సిమెంటు యిస్తారు. సిమెంట్ కంట్రోలర్ అన్నా యిలోని పెంట్రిగ్ కోటానుండి లెవీ సిమెంట్ యిస్తారు.

20 లక్షల మేరకు మోసగించిన ఫిలింఫైనాన్షియర్

తిరుపతి, మే 7:

ఇరవైలక్షల రూపాయల మేరకు మోసగించిన రెండు కేసుల సందర్భంగా బుధవారమునాడు నెల్లూరు పోలీసులు ఇక్కడి ఫైనాన్షియర్ పోలీసులు ఇక్కడి అరెస్టు చేశారు.

ఇద్దరు నటీమణులతోసహా ఎనిమిది మందిపై ఈ కేసుల సందర్భంగా పటుకోవాల్సి ఉందని తెలియచేశారు. ఈ మోసంకేసులలో ఒకటి బెంగుళూరుకు. రెండవది విల్లుపురానికి సంబంధించినది.

బి.జె.పి–లోక్‌దళ్ పొత్తువల్ల అనర్థాలు:: రాజీవ్ వివరణ

నంపా (కోటక్), మే 7:

బి. జె. పి. లోక్‌దళ్ కలిసి కుట్ర. మరం. భాషా ప్రాతిపదికగా హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నో అవరోధాలు కల్పిస్తున్నారని పార్లమెంటు సభ్యులు శ్రీ రాజీవ్ గాంధీ విమర్శించారు.

ఎన్నికలకు ముందుగానే ఈ రెండు పార్టీలు కొలాహలం చేస్తున్నాయని ఐ లింగ్ అయిన తరువాత ఏం జరుగుతుందో చెప్పలేమని ఆయన అన్నారు.

శ్రీ గాంధీ లోక్‌దళ్ అయుపు పట్టు యిన సోనేపట్, రోటక్ జిల్లాలలో అనేక చోట్ల ఆయన కాంగ్రెస్ (ఐ) ఎన్నికల ప్రచార సభలలో ఉపన్యసించారు. గత రెండు రోజులు హర్యానాలో కాంగ్రెస్ (ఐ) పార్టీ జెండాలు, తోరణాలతో స్వాగతద్వారాలతో కలకలలాడుతూవుంది.

దారివెంట శ్రీ రాజీవ్ గాంధీకి అనేకమంది స్త్రీలు, బాలురు పార్టి జెండాలు వీస్తూ స్వాగతం చెప్పారు.

పార్లమెంటులోని కొన్ని ప్రతిపక్షాల ముఠాలు స్వలాభం కోసం పాటుపడుతున్నాయని వారుకాని అధికారంలోకి వస్తే దేశంలో అరాచకస్థితి తప్పదని ఆయన అన్నారు.

వీరికి పారిశ్రామికీకరణంవల్ల విశ్వాసం లేదని, పరిశ్రమాభివృద్ధి ప్రసక్తం అసి వేయటం వారిక్షమమని. పారిశ్రామిక ప్రగతివల్ల అందరికీ సమానంగా లాభం కలుగుతుందని, అవి గ్రామాలలో ఉంటేనేం, పట్టణాలలో ఉంటేనేమని ఆయన చెప్పారు. దేశం అభివృద్ధి కావాలంటే అన్నిరంగాలలోని ప్రజలు, అన్ని ఆర్థిక రంగాలు కలిసికట్టుగా పని చేయాలని ఆయనకోరారు. ప్రజలందరు సమైక్యతతో మెలిగితే విదేశ శక్తులనే కాకుండా దేశంలోని అరాచక శక్తులను ఎదిరించి ప్రగతి పథానికి బాటలు వెయ్యొచ్చునని ఆయన హితబోధ చేశారు.

ఇది ఇలా ఉండగా చాలా నియోజకవర్గాలలో కొత్త మొహాలను నిలబెట్టడం వల్ల పార్టీపని బాలాక్షంగా తయారయింది. కొంత మందిపై రాష్ట్రాలవారు కూడా పోటీకి నిలబడ్డారు. శ్రీ నరసారావన్నా అనేవ్యక్తి హర్యానాలో పుట్టి బొంబాయిలో పెరిగాడు. ఆయన పోనేపట్ జిల్లాలోని బాదువా నియోజకవర్గంలో పోటీ చేస్తున్నాడు. ఇక్కడే లోక్‌దళ్ నాయకుడు శ్రీ దేవిలాల్ గత పార్లమెంటు ఎన్నికలలో 50 వేల ఓటలో 35 వేలు సంపాదించి నెగ్గాడు. శ్రీ అరవిందశర్మ యువజన కాంగ్రెసు (ఐ) నాయకుడు. ఇతనికి రాజకీయాలు కొత్త. నంపా నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు.

సభలు-సమావేశాలు

సాయంకాలం 6 గంటలకు చౌనీ అతీబేగ్ యాకుతీపురాలో షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి మంత్రి శ్రీ జి వెంకటస్వామి శ్రీ టి. సమ్మయ్య ముఖ్యఅతిథులు.

★

చిక్కడపల్లి లోని 1—1.636/27 గృహంలో ఇండియన్ నేషనల్ థియేటర్ ఆధ్వర్యంలో "నవ్వండి నవ్వండి" కార్యక్రమం వక్త శ్రీ బోడుకూచి సాంబశివరావు.

★

రవీంద్రభారతిలో సాయంకాలం 6 గంటలకు సంగీత అకాడమీ ఆధ్వర్యంలో శిష్టాచార గాత్ర సంగీత కార్యక్రమం శ్రీ డి. పశుపతి. శ్రీ నేతి శ్రీరామశర్మ శ్రీ డి. వెంకటేశ్వర రావు ముఖ్య అతిథి. సాంస్కృతిక శాఖమంత్రి శ్రీ ఐ. రామకృష్ణరాజు.

పబ్లిక్ గార్డెన్స్‌లోని అబూల్‌కలాం ఆజాద్ ప్రాచ్య పరిశోధన సంస్థలో సాయంకాలం 6-30 కి సాహిత్య అకాడమీ, మౌలానా నెహ్రూ ఉర్దూ, సమైక్య కేంద్రం ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ తత్వశాస్త్ర ప్రొఫెసర్ ఏ. మధుసూదన రెడ్డి ప్రసంగం.

లిబర్‌టీ స్కూలు లైన్ థియేటర్ వద్ద ఆవరణలో సాయంకాలం 6-30 కి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి. డా. టోలుమీనన్న అధ్యక్షులు మంత్రి శ్రీ బి. వెంకటస్వామి ముఖ్య అతిథి.

అన్నపూర్ణా హోటళ్లలో నాసిరకం టిఫిన్లు

హైదరాబాదు, మే 7:

జంటనగరాలలో అన్నపూర్ణా హోటళ్ళలో అమ్మే సాంబారులు నాసిరకంగా ఉన్నాయనీ, పేదవారు: రిక్షావాలాలు కూడా అక్కడి అమ్మే ఇడ్లీ, దోసె, పూరీలాంటి తినలేక పోతున్నారని లేకపోతే రాష్ట్ర విభాగం కార్యదర్శి శ్రీ ఎ. నారాయణ ఒక ప్రకటనలో అన్నారు.

ఈ తినుబండారాలన్నింటా ఇతర ఉద్యోగులని, ఇతరసాంబారు చూసే చూసు కోవటంలేదని అన్నారు.

సామాన్యదెవరూఅన్నపూర్ణహోటళ్లలో అమ్మే తినుబండారాలు తినలేరు. ప్రయివేటు హోటళ్లలో తినడానికి అతనికి స్తోమత లేదని అన్నారు. ఈ పరిస్థితి కల్పించిన మంత్రి శ్రీ జి. వెంకటస్వామిని అభినందించాల్సిందే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

ఇక సివిల్ సప్లయిస్ వారి చక్కెర, పామాలిన్ లాంటి నిత్యావసరాలను గ్రామాలలోని వర్తకులు తెచ్చి అమ్మడం లేదని, వాటిని ఇదివరలో ఎల్లి ఇడాదుల అమ్మితే వచ్చే లాభాలు రాకపోవడమే అందుకు కారణమన్నారు. నహబూబ్‌నగర్ జిల్లా గ్రామాలలో ఈ డిపార్టుమెంటు సదుకులు ఏవీ కనిపించవని. కారణం తెలియదని అన్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఇవి గ్రామాలలో లభించేట్లు చూడాలని కోరారు.

జనతా పార్టీ ఎన్నికల వాగ్దానాలు

న్యూఢిల్లీ, మే 7:

నాలుగు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓట్లన్ని గెలిపిస్తే ప్రజాస్వామిక వికేంద్రీకరణ, పెక్కుళ్ల రిజం ఏకయామై రాజీపడకుండా ఉండ అమ్ము, గాంధేయ సోషలిజం సిద్ధాంతాలకు అంటిపెట్టుకని ఉంటానని జనతా పార్టి ఎన్నికల ప్రణళికలో వాగ్దానం చేసింది.

అయిదేండ్ల లో నిరుద్యోగులకు, అర్హతకు తగిన ఉద్యోగాలు లేనివారం డకి పని కల్పించేందుకు వీలుగా చిన్న తరహా, కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో కనీసవేతనాలు చెల్లించేటట్టు చూస్తామని, వస్త్రకిలహారం, అంత్యోదయ కార్యక్రమాలను తిరిగి చేపడతామని కూడా వాగ్దానం చేసింది.

పాఠశాల విద్యముగించుకొన్న విద్యావంతులైన నిరుద్యోగులందరికీ స్వయం ఉపాధి కార్యక్రమాలలో శిక్షణ ఇస్తామని, వారికి ఉపాధి లభించేదాకా నిరుద్యోగ భృతి ఇస్తామని కూడా జనతాపార్టి వాగ్దానం చేసింది.

అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ శాఖలలో, ఇతర సంస్థలలో రక్షణలు కల్పిస్తామని, ఎన్నికలలో అవినీతి పద్ధతులకు, పార్టీ ఫిరాయింపులకు అవకాశం లేకుండా కొన్ని సంస్కరణలు తెస్తామని ఎన్నికల ప్రణాళికను పదునుల చేస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ హెగ్డే అన్నారు.

వ్యవసాయ, పారిశ్రామికోత్పత్తులలో సాధ్యతదృష్ట్యా వాడదేశీయమై పైహక్కు, ఇప్పు లేనివారికి ఇప్పు, భూపంపిణీకరణ, చిన్న కారు రైతులకు సహకార సంస్థల ద్వారా ఋణాలు, చిన్నతరహా, కుటీరపరిశ్రమల ఉత్పత్తి చేసే వస్తువుల రిజర్వేషను, వృద్ధాప్య, అనారోగ్య పింఛనులు, కాలబద్ధమైన కనీసావసరాల కార్యక్రమం. కాజువల్, నైపుణ్యం లేని, కాంట్రాక్టు పనికోసం వలుచోట్లకు తిరిగే కార్మికులకు సాంఘిక భద్రత. పెట్టుబడికిరీతొలగింపు. సకాలంలో స్వేచ్ఛా ఎన్నికలు మున్నగునవి కూడా పార్టి వాగ్దానాలలో ఉన్నాయి.

1980 ఎన్నికలలో పెగెటివ్ ఓటు సహాయంతో ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దేశం ఎదుర్కొంటున్నసమస్యలను అపార్థనటిక్కు రించి జాలదని ఋజువు అయిందని పేర్కొన్నది.

పారి ఫిరాయింపులను ప్రోత్సహించి హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక. అస్సాం, కేరళ రాష్ట్రాలలో ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకివచ్చి, మళ్ళీ ఇప్పుడు "దుష్పరిపాలన ద్వారా గందరగోళం" తెచ్చిపెట్టేందుకు ప్రజలను ఓటిమ్మని అడుగుతోందని విమర్శించింది.

"నే చెప్తే విన్నారు కారు..."

భువనేశ్వర్, మే 7:

ప్రతిపక్షాలమధ్య ఐక్యతకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలించాలంటే ముందు యీ పార్టీల నాయకులమధ్యనులు కలతలని మాజీ ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

జనతాపార్టీ ఒరిస్సా రాష్ట్రకమిటీ సమావేశం సందర్భంగా యిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, మనసులు కలవనిదే ఐక్యత ప్రయత్నాలు ఫలించవని చండీఘడ్ ప్రతిపక్ష సదస్సుకుముందే తాను హెచ్చరించానని శ్రీ మురార్జీ చెప్పారు.

ఐక్యతకోసం ఒక అడుగుముందుకు వేస్తే మళ్ళీ రెండు అడుగులు వెనక్కు పడుతున్నాయి. అని శ్రీ మురార్జీ వ్యాఖ్యానించారు.

ఇందుల్లో అన్ని ప్రతిపక్షపార్టీల్లో వివాదం కూడా ఏర్పడుతున్నదని ఆయన అన్నారు.

అయితే ఇదీ ఒకందుకు మంచిదేనని ఐక్యతాప్రయత్నంలో జిగిలేదనేది పెల్లడయిందని శ్రీ మురార్జీ చెప్పారు.

జనతాపార్టిని బలపరచవలసిందిగా మాజీప్రధాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చీలికవల్ల పార్టి బలహీనపడిందనుకోవడం తప్పని. నిజానికి స్వార్థపడలు తమదారి తాము చూసుకోవడంవల్ల పార్టి బలపడిందని ఆయన అన్నారు.

ప్రజల తమ సమస్యల గురించి నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించాలని శ్రీ మురార్జీ కోరారు.

మళ్ళీ ఎమర్జెన్సీ విధింపబడుతుందనే భయం అక్కరలేదని. విదేశీ దురాక్రమణ సమయంలోతప్ప ఎమర్జెన్సీ విధించడానికి వీలులేకుండా జనతా ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించిందని ఆయన చెప్పారు.

జియ్యం, గోడుమ ఇతర వ్యవసాయ ఉత్పత్తులధరలు పెంచాలని కోరేశారితో తాము ఏకీభవించ జాలమని, ఇలా పెంచితే జీతాలు పెంచమని ఉద్యోగులు కోరతారని. ఇదొక విషవలయం అని శ్రీ మురార్జీ అన్నారు. వ్యవసాయానికి అవసరమయిన సరకులు, సామగ్రి రేటు తగ్గించడంద్వారా వ్యవసాయం గిట్టుబాటు చేయడ మొక్కటే యీ సమస్యకు పరిష్కారమని ఆయనచెప్పారు

సి.పి.ఎం. హింసాత్మక చర్యలను ఓటుద్వారా ప్రతిఘటించండి

ఖరగ్‌పూర్, మే 7:

పశ్చిమబెంగాల్ మహిళలు పి. పి. ఎం. దుష్పరిపాలనకు వ్యతిరేకంగా సమైక్యంగా నిలవాలని, గత ఐదేండ్లలో చిన్నాభిన్నమైనరాష్ట్ర ఆర్థికవ్యవస్థను పునరుద్ధరించేందుకు దోహదకరంగా శాసన సభ ఎన్నికలలో ఇం. కాం. సు బలపరచాలని ప్రధాని శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

రెండురోజులు తమ పార్టీ తరపున రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిమిత్తము ఆమె వచ్చారు.

మొదటి సభలో మాటాడుతూ స్వాతంత్ర్యపోరాట సమయంలో బెంగాల్ మహిళలు చూపిన ధైర్యము. కృత నిశ్చయం యిప్పుడు మళ్ళీ చూపవలసిన అవసరం వచ్చిందని ఆమె అన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విజయవంతంగా పునరుద్ధరించేందుకు వీలుగా మహిళలు ఇం. కాం. కు అండగా నిలవాలన్నారు. సి. పి. ఎం, వారి హింసాత్మక చర్యలను ఓటు ద్వారా ప్రజలు యిప్పుడు త్రిప్పి కొట్టాలన్నారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఇవి. కాం. వారు ఎన్నికల సభలను చెడగొట్టాలని సి, పి, ఎం, కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారని, పేద, దళిత వర్గాలతరపున కృషి చేస్తామనే సి. పి. ఎం. రాష్ట్ర సమన్వయను పరిష్కరించడంలో కేంద్రంతో సహకరించేందుకు బదులు ఘర్షణకు దిగుతోందని ప్రధాని లోపించారు.

పార్లమెంటులో మిగతా ప్రతిపక్ష శక్తులైన పార్టీలతో కమ్యూనిస్టులు చేతులు కలుపుతున్నారని ఆరోపిస్తూ, పేదలకొరకు తాము పాటు పడుతామని బయటికి చూపెట్టాలని సి పి. ఎం. దాని మిత్రపక్షాలు ప్రయత్నిస్తున్నాయని. నిజానికి కేంద్రంలో ఇం, కాం. పి గద్దె దించాలన్నదే వాటి లక్ష్యమని శ్రీమతి గాంధి ఆరోపించారు. ద్రవ్యోల్బణాన్ని అదుపుపెట్టడంలో తమపార్టీ కృతకృత్యమైందన్నారు. ఆహారంవిషయంలో స్వయం సమృద్ధిని సాధించిందని. పారిశ్రామిక రంగంలో చెప్పుకోదగిన అభివృద్ధినిసాధించిందని ఆమె అన్నారు. అంతర్జాతీయ రంగంలో జనతా హయాంలో ఎడిపోయిన దేశ ప్రతిష్ఠను తమ పార్టీ పునరుద్ధరించిందన్నారు.

హోపింనాటకం:అంజయ్య ఆరోపణ

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 7:

భూఆక్రమణదారు శ్రీ ఇబ్రహీం ఖాన్‌ను ముందు పెట్టుకొని మాజీ మంత్రి శ్రీ ఎం. ఎం. హాషం పెద్ద నాటకం ఆడుతున్నాడని మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఆరోపించారు, ఈ నాటకంలో మాజీ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికి కూడా పాత్ర ఇవ్వబడిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రిగా నేను మళ్ళీ వస్తానేమో అనే భయంతో నాకు వ్యతిరేకంగా కుట్రపన్నారు. దానిలో భాగంగానే నాపై శ్రీ ఇబ్రహీంఖాన్ చేత బాంబ్ మెయిల్ చేయిస్తున్నారని శ్రీ టి. అంజయ్య శుక్రవారం ఇక్కడ విలేకరులకు చెప్పారు.

శ్రీ ఖాన్ ఇంటిగా భక్తుడిని హత్యం చెప్పాడు. నేను 1978 నుంచి ఆమెకు సన్నిహితంగా ఉన్నాను. మరి ఖాన్ ఆమె భక్తుడెప్పుడు అయ్యాడో తెలియదు. ఆమెకు ఏం సాయం చేశాడో కూడా నాకు తెలియదు. అని ఆమెనే అడిగి కనుక్కుంటా"నని శ్రీఅంజయ్య చెప్పారు.

"శ్రీ

తిరుమలలో 'ధ్వజస్తంభం' పునః ప్రతిష్ఠ

తిరుపతి మే 7:

తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మే 15న "ధ్వజస్తంభం" బలిపీఠం లను పునః ప్రతిష్ఠ జరుగుతుంది.

గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగిన మహాసంప్రోక్షణం ఉత్సవాల సమయంలో బంగారు పూతపూసిన ఏకధ్వజస్తంభం" ఉక్కు దుంగ లోపలి వైపు దెబ్బ తింటున్న సూచనలు కనిపించాయి.

కర్ణాటక ప్రభుత్వ సహకారంతో ఈ జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్ట బడింది. ఇందుకోసం కర్ణాటక ప్రభుత్వం టేకు దుంగలు విరాళంగా ఇచ్చింది.

వస్తాదు పైపన్ చే నగరంలో బల ప్రదర్శన

హైదరాబాదు, మే 7

కృష్ణా జిల్లా దివిసీమ తాలూకాకు చెందిన శ్రీ కె. పెదన్ బుధవారంరాత్రి హిమాయత్ నగర్‌లో అనేక రకాల బల ప్రదర్శనలు చూపించి నగర ప్రజల ప్రశంసలు అందుకున్నాడు.

120 కిలోగ్రాముల ఇనుప బారు తొడ్కొని శ్రీ పెదన్ నడిచాడు. నుదిటి వక్షంపై ఇరవై మనుషులను ఎక్కించి పైకి ఎత్తి తిప్పాడు. వంద కిలోగ్రాముల బండరాతిని గుండెలపై వుంచుకొని పగలగొట్టించు కున్నాడు. శ్రీ పెదన్ ఇంకా అనేక ఇతర ప్రదర్శనలు కూడా ఇచ్చాడు. హిమాయత్ నగర్‌కు చెందిన ఆదర్శ యువజన సంఘం ఈ ప్రదర్శన నిర్వహణకు తోడ్పడింది.

ఏనుగు పోలు

పోలాకి గడ సత్యనారాయణమూర్తి ద్వితీయ పుత్రుడు వి. రాజశేఖరికు శ్రీ ఎం.ఎస్. రాయుడు తమకుమార్తె చి. సౌ. లక్ష్మిని ఇచ్చి తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురంలో 5వ తేదీ బుధవారం రాత్రి ఘనంగా వివాహం జరిపించారు. వధూవరులు పెద్దలు వివాహానికి హాజరై నవదంపతులను ఆశీర్వదించారు.

శ్రీ విజయా బావనీడు తమ మూడవ కుమార్తె చి. సౌ. లక్ష్మి శ్రీ కొత్త ఈశ్వరరావు గారి కుమారుడు చి. జనార్దనిలకు ఇచ్చి వివాహం ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారు కె. పి. [illegible]. హైమ్మాలలో రవ తేదీ బుధవారం రాత్రి వైభవంగా వివాహం జరిపించారు. వధూవరులు పెద్దలు వివాహానికి హాజరై నవదంపతులను ఆశీర్వదించారు.

అనంతపురంజిల్లా

తుంగభద్ర హై లెవల్ కాలువ ప్రాంతంలో లోకలైజేషన్: కణేకల్లు సమితి సూచన

కణేకల్లు, మే 7

అనంతపురంజిల్లా కణేకల్లు సమితిలో మాల్యం భూసేకరణదారుడు వి. గోవిందప్పకు గురవేడు, తుంగిగానాడు, బొల్లనగుడెంల వద్ద నాలుగు కాలవేలు కిడిసి ఎది గ్రామాలకు దగ్గరా సౌకర్యానికి వీలుకలుగుతున్నదని, ఇందుకు రు. 5 లక్షలు బడ్జెట్ కాగలదనీ యీ మొత్తాన్ని తిరిగి రైతుల తమవద్ద వసూలు లేనందున యీ పనులను చేపట్టవలసిందిగా జిల్లా పరిషత్‌ను కోరామని కణేకల్లు సమితి యిటీవల తీర్మానించింది. ఈ సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములు అధ్యక్షత వహించారు.

ఇదే విధంగా మరికొన్ని నిర్మాణాలను దేవుళ్ళ పలనీసదిగా పరిగణించి కోరారు. ఉల్చారి-సింగనపల్లి రోడ్డుపై శ్రీధరిపట్ట ఉప్పర రోడ్ వద్ద రెండు కాలవేలు కిర్మిసి మూడు గ్రామాలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుంది.

సరిహద్దు ప్రాంతంగా వి ప్రజల సౌకర్యార్థం బొమ్మనహాళ్ సరిహద్దు వరకుగల రోడ్డుపై నానుగు కాలవేలు కిట్టాలని సూచించారు.

మాలంమండి ఎన్.హనుమాపురం రోడ్డును రు. 1 లక్షతో మరమ్మతు చేయాలని కోరారు.

కె.రామారెడ్డి ప్రాజెక్టునుండి పేదరాళ నాగిరెడ్డి వి చెరువులకు నీటి సరఫరా విషయమై అధికారులతో చర్చించి తగు చర్య తీసుకోవాలని సమితి నిశ్చయించింది.

కణేకల్లు రాయదుర్గంతాలూకాలమధ్య తుంగభద్ర హై లెవల్ కాలువ ప్రాంతంలో భూములను సరిగా కిరైజేషన్ చేయకపోవడం కొన్ని మెట్ట భూములను లో కిరైజేషన్ చేశారని ఈ లోపాన్ను న్యాయంగా పరిశీలించవలసిందనీ సమితి కోరింది

ఆయకట్టు ఏరియాలో గొట్టపుబావులు వేసి పీట పొలాలకు కిల్పించాలని కోరుతూ యీ విషయాలు సర్వే చేయించాలని కోరారు.

గ్రామాలలో మంచినీటి బావులను లోతు చేయించాలని బేని గ్రామాలకు అధికారుల ద్వారా పీరు పంపాలని కలెక్టరును కోరారు.

పట్టణ సహకారబాంకు సర్వసభ్యసమావేశం

అనంతపురం పట్టణ సహకార బాంకు సర్వసభ్య సమావేశము బాంకు అధ్యక్షుడు శ్రీ డి యం. భాస్కర్ సాహెబు అధ్యక్షతన జరిగింది.

బాంకు కార్యదర్శి శ్రీ బి. హనుమంతు మెంబర్లకు స్వాగతము పలికారు. బాంకు ఆడిట్ రిపోర్టును, పరిపాలనా నివేదికను ఆమోదించి బాంకునకు వచ్చిన నికర ఆదాయము రు. 2.21 878 9 పైసలు లాభాల ప్రకారము పంపిణీ చేశారు. 10 శాతము డివిడెండు మెంబరుకు వారి షేరు ధనంపై యిచ్చుటకు, బాంకు సిబ్బందికి 20 శాతం బోనసు మంజూరు చేశారు. కోశాధికారి శ్రీ యన్. రామారావు 82-83 సం॥ బడ్జెటు వివరములు తెలుపగా మంజూరు చేశారు, అసిస్టెంటు కార్యదర్శి శ్రీ కొండయ్య వందన సమర్పణ చేశారు.

కుట్టుపని, అల్లికలలో శిక్షణ

హిందూపూర్, మే 6:

రాష్ట్ర సోషల్ వెల్‌ఫేర్ అడ్వయిజరీ బోర్డు ఆదేశానుసారం 30 మంది మహిళలకు టైలరింగ్ ఎంబ్రాయిడరీలో శిక్షణ యివ్వడానికి స్థానిక విజయలక్ష్మి మహిళా మండలివారు శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

ఈ శిక్షణా సంస్థను మునిసిపల్ చైర్మన్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభకు కాసన సభ్యుడు శ్రీ కె. తిప్పే స్వామి అధ్యక్షత వహించారు. మునిసిపల్ కౌన్సిలర్లు: సర్వశ్రీ జి. హనుమంతప్ప, ఎస్. ఎ. నాగరాజు కె. వెంకటస్వామి, బి. ఎస్. ఆంజనేయులు ప్రసంగించారు.

హిందూపురం పంచాయతి సమితి ముఖ్య సేవిక: శ్రీమతి హెచ్ కె. శేషమ్మ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి జి. గంగమ్మ వందన సమర్పణ కావించారు

వీడ్కోలు, స్వాగతం

అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ పి. రమాకాంతరెడ్డి కృష్ణా జిల్లాలకు బదిలీ అయిన సందర్భంగా హాస్టలు నెం.1 యందు వీడ్కోలు, వారిబదులు వచ్చేసిన కలెక్టరు శ్రీ యస్ లక్ష్మీనారాయణకు స్వాగతసభను జిల్లా సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ శ్రీ వి. ఆర్. ఆదినారాయణ ఏర్పాటు చేశారు. శ్రీ రమాకాంతరెడ్డి జిల్లాలో హాస్టళ్ళ విషయంలో తీసుకొన్న శ్రద్ధకు అభినందించారు. జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ డి. రెడ్డప్ప రెడ్డి శ్రీమతి బి. రుక్మిణిదేవి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ శ్రీ రమాకాంతరెడ్డి తనను గౌరవించినందుకు తగినరీతిన సమాధాన మిచ్చారు.

గుంటూరు-బెంగుళూరు మధ్య లింక్ ఎక్స్‌ప్రెస్

ఈ నెల 1వ తేదీ నుండి దక్షిణ మధ్య రైల్వే కొన్ని మార్పులతో రైల్వే టైమ్ టేబిల్‌ను ప్రకటించినది కాగా గుంతకల్లు- బెంగుళూరు మార్గంలో కొత్త రైళ్ళను ప్రవేశపెట్టలేదు. గుంటూరు బెంగుళూరు మధ్య సరాసరి రోజువారీ గుంతకల్లు ధర్మవరం జంక్షన్లలో కనెక్ట్ అయ్యేటట్లు లింక్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆవశ్యకత ఎంతేని కలదు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ వలె గుంటూరు నుండి బెంగుళూరుకు, గుంటూరు - తిరుపతి లింక్ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబరు 1 నుండి యైన ప్రవేశపెట్టాలి. అలాగే గుంతకల్లు-బెంగుళూరుమధ్య ఒకప్యాసింజర్ రైలు వగా పేర ప్రవేశపెట్టాలి.

అంతంత మాత్రంగా రైళ్ళు నడవబడుచున్న గుంతకల్లు బెంగుళూరు మీటర్ గేజిపై ఈ రెండు రైళ్ళు ప్రయాణీకులకర్థిని తగ్గించడానికి, దూర ప్రయాణీకులకు సౌకర్యవంతగా ఉండగలవు.

కాని దక్షిణమధ్య రైల్వే అధికారులు ఈ రెండు రైళ్ళను ప్రవేశపెట్టాలని రైల్వే ప్రయాణీకులు ఆశిస్తున్నారు.

ఎన్. టి. ఆర్. అసోసియేషన్

స్థానిక మునిసిపల్ కౌన్సిలర్ "విజయ కళాభారతి" అధ్యక్షుడు: శ్రీ జి. హనుమంతప్ప "శ్రీ వావిలి ధర్మశాలలో ఎన్. టి ఆర్. కల్చరల్ అసోసియేషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

ప్రారంభోత్సవ సభకు "విజయ కళాభారతి" కోశాధికారి, డా॥ తిప్పే స్వామి అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ ప్రెసిడెంట్: శ్రీ కె. శ్రీనివాసరెడ్డి. ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. చిత్తరంజన్ రెడ్డి, కోశాధికారి: శ్రీ శ్రీరాములు, సభావేదికార్యదర్శి శ్రీ పాణ్యం చంద్రమౌళి సభావేదికను అలంకరించారు

"విజయ కళాభారతి" ఆధ్వర్యాన నాటి కార్యక్రమం ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి.

నృత్య ప్రదర్శనముల నిచ్చిన నర్తకీ మణులకు జ్ఞాపకములు పంచి పెట్టబడినవి.

వీర బ్రహ్మేంద్రస్వామి కాళికాదేవి ఆలయ కమిటీ సమావేశము

అనంతపురం, మే 7:

అనంతపురం పాతపూడు రాజీవగరులో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి కాళి దేవాలయ కమిటి సభ్యుల సమావేశం గుంతకల్లు శ్రీ వి. వీరన్నాచార్యులు అధ్యక్షతన జరిగింది. కొంత శ్రీమతి కమలమ్మ ప్రార్థనగీతం పాడారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. నరసయ్య స్వాగతం పలికారు. శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని ఆలయము, శ్రీ వీర బ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయం (శ్రీ జగన్మాత కాళికాదేవి ఆలయము తయారై నది. శ్రీ బ్రహ్మయ్య శ్రీ ఈశ్వరాచార్లు యింతవరకు ఈ కార్యక్రమములకు తోడ్పడిన తొరందరికి ధన్యవాదాలు తెలిపిరి. శ్రీ యస్. రామరావు (మునిసిపల్ కౌన్సిలర్) ఈ స్థలమున 1972 లో అనేకమంది సహకారముతో బ్రహ్మాండమైన శ్రీ వీర బ్రహ్మేంద్రుల సప్తాహము జరిపినట్లు తెలిపిరి. శ్రీ కె. వి. నారాయణాచార్యులు శ్రీ విశ్వకర్మ తత్త్వమును వివరించారు. ప్రత్యేకంగా ఒకరోజు వంతూపకి కొంతమంది కార్యకర్తలను మెంబర్లుగా నియమించారు. ఉపకార్యదర్శి శ్రీ యస్. ఆర్. నాగభూషణం వందన సమర్పణ చేశారు.

"గురజాడ ఆధునికత" పుస్తకావిష్కరణ

పెద్దాపురం, మే 6: ఆధునిక కవిత్రయానికి గురజాడ పితామహులవుతారా శ్రీ శ్రీ, ఆచార్య రోణంకి, అప్పలస్వామి, అలుద్ర, పుట్టపర్తి, శ్రీరంగం నారాయణబాబుల వంటి సాహిత్య పండితులు ఆయువుపట్టు పట్టించారని నేటి యువతరం వ్యవహారిక భాషకర్తృత్వం మిచ్చి దానిని పరిరక్షించడానికి కంకణం కట్టుకున్నారంటే అది ఆవిరళ కృషి చేసిన మన ఆధునిక సాహిత్యవేత్తల కృషి ఫలితమని పెద్దాపురం జానియర్ కళాశాలలో పెద్దాపురం డివిజను సాహిత్య సాంస్కృతిక సమావేశంవారు ఏర్పాటు చేసిన సన్మాన సభలకిఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కొత్తపల్లి పున్నయ్య ఉద్ఘాటించారు.

సభకు డా. టి. శోగారావు అధ్యక్షత వహించగా న్యాయవాది శ్రీ ఖజానా కోదండరావు న్యాయమూర్తి పున్నయ్యను సభకు పరిచయం చేశారు. సమాజఅధ్యక్షుడు శ్రీ ఆర్.పద్మనాభరావు శ్రీ పున్నయ్యకు సన్మాన పత్రం సమర్పించారు.

తొలుత ఆచార్య రోణంకి ఆలిండియా రేడియో హైదరాబాద్ వారు ప్రసారం చేసిన రావూరిభరద్వాజ ఇంటర్వ్యూ కేసెట్టును శ్రీ రోణంకికి న్యాయమూర్తి బహూకరించారు.

ఈ సందర్భముగా ఆచార్య రోణంకి ప్రసంగిస్తూ, ఆధునిక సాహిత్యంలో శ్రీ శ్రీని మహాకవిగా మాత్రమే గుర్తించగలమనిఅధునిక సాహిత్యపిత సార్థకనామము గురజాడకు మాత్రమే చెల్లుతుందని చెప్పారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. బి. ఆర్. కృష్ణమూర్తి న్యాయమూర్తి శ్రీ పున్నయ్య న్యాయమూర్తిగానూ, సాహిత్య వేత్తగానూ ప్రస్తుతిస్తూ ఆచార్య రోణంకి రచనలు సంపుటమాగా వెలువరించుటకు వారి విద్యార్థులను పున్నయ్యగారిని అభ్యర్థించారు.

న్యాయమూర్తి పున్నయ్యను పెద్దాపురం సాహిత్య సాంస్కృతిక సమాజములో గౌరవ సభ్యునిగా ప్రకటిస్తూ, కాశ్మీరు శాలువతో, సమాజం అధ్యక్షుడు శ్రీ ఆర్. పద్మనాభరావుసత్కరించారు. సభకుసాహిత్యాభిమానులు పత్రికా విలేకరులతో సహా సుమారు 300 మంది హాజరైనారు.

విందు భోజనంతో ఆస్పత్రి పాలు

విజయవాడ, మే 7

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పుల్లూరు గ్రామంలో జరిగిన పెళ్ళి విందు భోజనం అరిగించిన వారు అస్వస్థతకు గురికావడంతో వారిని చికిత్సకు విజయవాడ కేంద్ర ఆసుపత్రిలో చేర్పించారు.

బోధన్ తాలూకా నంగం గ్రామానికి చెందిన ఈ పెళ్ళివారు మొన్న ఉదయం మా నంతో పాటుగా వేడి వేడి మసాలా అన్నంతిన్నతర్వాత వాంతులు, విరేచనాలు పట్టుకున్నాయి. ప్రస్తుతం అస్వస్థతకు గురి అయిన 20 మంది కోలుకొంటున్నారని అసువతి మావద్ద రెసిడెంట్ డాక్టరు అతిర్ హుసేన్ తెలిపారు. (హ. న.)

అఘాయిత్యం చేసిన ఆర్.టి.సి. క్లీనర్‌కు జైలు శిక్ష

నరసరావుపేట, మే 7: కత్తి చూపిన బెదరించి 1981 అక్టోబరు 24న శ్రీమతి రెడ్డి వెంకటనిర్మలాదేవి మెడ నుంచి 1981 సెప్టెంబరు 7వ తేదీన శ్రీమతి నోముల అదిలక్ష్మి మెడ నుంచి సొమ్ము దొంగలించిన ఆర్. టి. సి. క్లీనర్ భాదర్ వలికి స్థానిక ప్రిన్సిపల్ అసిస్టెంటు జడ్జి శ్రీ యం. గున్నేశ్వరరావు 4 సంవత్సరముల కఠిన శిక్ష రెండవ నేరమునకు పమ్టబ్లాన్ మునసబ్ మేజిస్ట్రేటు శ్రీ వెంకటేశ్వరరెడ్డి 2 సం. కఠిన శిక్ష విధించారు (వి)

రు ణం

రు. 20,000 ల వరకు. వ్యాపారాభివృద్ధికి ఆకర్షణీయమైన షరతులపై, భవనములు, వ్యాపారము, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు మొదలైన వాటిపై అరువిచును. వ్రాయుండి లేదా సంప్రదించండి.

ఫోన్: 381131 & 3501611

Swastik Finance Corporation

297/302 V. P Road Shanti Nivas, 2nd Floor, Prarthana Samaj, BOMBAY - 44.

వెల్‌కమ్ సర్వీస్ స్టేషన్లు

మైనును అవసరంలేదు

అనామిక 2 బ్యాండ్లు వీణ 2 బ్యాండ్లు

రంగు రంగుల డిజైన్లలో పుడెన్ సన్ గ్లాస్ తో నిఖించబడిన టారిన్లు నాణ్యత మన్నికకు పెట్టింది పేరు వెల్‌కమ్

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికోత్సవాలు

నిజాం కళాశాల గ్రౌండులో-సా॥ 6 గంటలనుండి

—: నేటి కార్యక్రమ ముఖ్య అంశాలు :—

8—5—82 శనివారం

6.00—6.10 నాదస్వరం: శ్రీ షేక్ లాల్ సాహెబ్ బృందం.

6.10—6.30: "శ్రీ కృష్ణ రాయబారం" లో ఒక దృశ్యం.

నటులు: హనుమంతరావు, వెంకటేశ్వరరావు, నరసింహారావు.

సమర్పణ: ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య

6.30—7.00: ఈలపాట: శ్రీ శివప్రసాద్.

7.00—7.10: పాల అధికోత్పత్తిదారులకు సన్మానం.

7.10—7.50: నృత్యం: కుమారి రాధా ప్రసాదరావు.

7.50—9.20: "గాంధి నగరం" (నాటిక) రచన: "సాధనాల".

దర్శకత్వం: శ్రీ దేశిరాజు జగన్నాథరావు. సమర్పణ: ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య, విజయవాడ.

9.20—9.50 మిమిక్రీ: శ్రీ గోపీచంద్.

9.50—12.30: "బాలవల్లి" (జీవ నాటకం) శ్రీ వి. ఆర్. కృష్ణ

సినీ నటులు శ్రీ నూజివీడు ప్రసాద్ బృందం,

ప్రవేశం ఉచితం!

(కార్యక్రమం అనంతరం R.T.C బస్సులు ఏర్పాటు చేయబడ్డాయి)

ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య

Andhra Pradesh State Electricity Board

విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు ఉద్యోగులు హెచ్చు జీతపు స్కేళ్ళు పొందుతున్నారని ప్రజలకు, విలువైన వినియోగదారులకు తెలుసును. రాష్ట్రంలోనూ, దేశంలోనూ వున్న అధికమైన స్కేళ్ళలో ఈ స్కేళ్ళు కొన్ని. ఉదాహరణకు, ప్రభుత్వోద్యోగులతో పోలిస్తే, బోర్డులో కొన్ని కేటగిరీల సిబ్బంది జీతాలు క్రింది విధంగా ఉన్నాయి.

క్రమ సంఖ్య	కేటగిరీ పేరు	సెప్టెంబరు '81లో A.P.S.E.B. పొందుతున్న మొత్తం జీతం	సెప్టెంబరు '81లో ఆంధ్రప్ర. ప్రభుత్వంలో పొందుతున్న మొత్తం జీతం
		రూ. పై.	రూ. పై.
1.	వాచ్‌మన్	787-00	571-00
2.	అటెండర్	847-00	571-00
3.	పెయింటర్	934-00	631-00
4.	లేబర్ అసిస్టెంట్	974-00	660-00
5.	డ్రైవర్	1,137-00	875-00
6.	టైపిస్టు	1,156-00	1,001-00
7.	L.D.C.	1,175-00	908-00
8.	లైన్ ఇన్‌స్పెక్టర్	1,225-00	1,029-00
9.	టైపిస్టు గ్రేడ్ III	1,306-00	1,086-00
10.	హెడ్ మన్ గ్రేడ్ II	1,400-00	1,215-00
11.	U.D.C.	1,431-00	1,158-00
12.	సూపరింటెండెంట్/అకౌంటెంట్	1,850-00	1,665-00

1981 సెప్టెంబరు నెలకుముందు బోర్డులోనూ వేతనబిల్లు (Wage Bill) ఏడాదికి 38 కోట్లరూపాయలుండేది. అది 1981 సెప్టెంబరులో వేతనాలు సవరణతర్వాత మరో 50 శాతానికి దేరి, 64 కోట్లరూపాయలుఅయింది. ఇదిబోర్డుమొత్తం ఆదాయం [రెవెన్యూలో] 20 శాతానికి సమానం. ఇదినిజంగా ఆత్మస్థైర్యకారణం.

ఈ హెచ్చుజీతాలతో సంతృప్తిచెందక, తప్పదోవపట్టించే కొంతమందిఉద్యోగులు, ఆర్థికపరమైన బెదిరింపులు చలగజేసూ లోప్రజలనుండి ఇంకాఅనేకలాభాలు కోరుతూ ఇతరులను ప్రేరేపిస్తున్నారు. ఇప్పటికే మామూలేనీబదులుపోతూవున్న వినియోగదారులపై ఇదిమరింత అదనపుబరువు అవుతుంది దీనిప్రత్యేకమైనతరకు తగ్గిస్తూంటే, వేతనాలబిల్లు ఎప్పుడూ పెరుగుతూ, ఇతర ప్రభుత్వరంగసంస్థలు, ప్రభుత్వఉద్యోగులు పొందుతున్నవేతనాలతో పోలికేకుండా పోతున్నది. మీటర్ రీడింగ్ లకుమాఅరుకాకపోవడం, బిల్లులను సంపీడనపోవడం విద్యుత్ సరఫరాను ఆపివేయడం లో జాప్యంచేయడం బిల్లింపూర్వకంగా సత్వరసేవ నివ్వడంలో అలసత్వం చేయడలాంటి నిర్లక్ష్యంతోపాటే ఇతరపనులు, వినియోగదారులను సరియైనప్రజలను జిల్లాలుకుగురిచేయడం-వంటి నష్టకరమైన ఇతరకారణములతో బోర్డును, ప్రజలను తమఆధీనంలోనికి ఉంచుకోడానికి కొంతమంది తప్పుదోవపట్టించే ఉద్యోగులుప్రయత్నిస్తున్నారు.

అన్ని అభివృద్ధికార్యక్రమాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రాథమిక అవసరం. అటు వ్యవసాయరంగం ఇటు పరిశ్రమలు ఎక్కువగా విద్యుత్ సరఫరా మీద ఆధారపడి వున్నాయి. ఈవిధంగా సరఫరాలో ఎక్కువ అడ్డంకులకు లైన్ల పనిలోను, ఆపరేషన్‌లోను మరియు నిర్వహణలోను అనేక స్థాయిల్లో ఉద్యోగుల బాధ్యతారాహిత్యమే కారణం. వీరు తమ మామూలు పనులకు హాజరుకాకుండా మరింత ఎక్కువ లాభాలకోసం చూస్తున్నారు. విచేరకహితంగా ఎప్పటికప్పుడు సక్రమంగా సరిచేసుకోవడం, సమయానికి పనులు చేయడం, పనిమీద గానీ ఎత్తులు వేయడం వారికి దినచర్యగా మారింది. వినియోగదారులను మరింత సేవను అందించవలసిన మన రాష్ట్రం లో తన ఉద్యోగుల వారణంగా వినియోగదారులు మరింత సేవలేయలేక పోతోంది. అంతేగాక తాను చేయవలసిన సేవకూడా చేయలేకపోతోంది.

ఒకవైపక్క బోర్డు ఎలాంటి సమస్యలైన మనస్ఫూర్తిగా పరిశీలించడానికి పూనుకుంటూంటే, బోర్డుసూచనలను అంతగా తీర్పులేసే సమస్యలు, వినియోగదారులైన సామాన్య ప్రజలకు సర్లైన సేవనందించే దృష్ట్యా చక్కటివ్యవస్థలేర్పడిన యూనియన్ల కార్యకలాపాలను అణచవలసిన బాధ్యత ఎంతైనా వుంది. ఒక పక్క బోర్డు, వారి ఉద్యోగులకు అర్థికమైన అధికారులు, ఉద్యోగులద్వారా జనరేషన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్లను అభివృద్ధిచేయడంలో తెచ్చిపోలగ్గ విధంగా సవలమైనా, వీటిప్రత్యక్ష వినియోగదారులకు సమస్యలను సృష్టిస్తూ, సంస్థకు అపకీర్తిని తేవడానికి కొన్నిశక్తులు సంచరిస్తున్నాయి

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ (1104) సమ్మె చేయడానికి నోటీసు ఇచ్చింది. రాష్ట్రమే మీ కేక తేకుండా ఆ తరువాత మొదలవుతుంది. దీనివి బోర్డు గట్టిగా ఎదుర్కోవాలనుకుంటోంది. సమస్యలేవి కొన్ని దుష్టశక్తులు వినియోగదారులకు గొప్పు అపోహలన్నిటి కలిగించేపనులకు పూనుకోవచ్చునని చెప్పవచ్చు.

ఈఅసాధారణాన్ని మాతోపాటు కొంతకాలం భరించి రాబోయే రోజుల్లో కార్యకలాపాలను అణచవలసి వస్తుంది. వినియోగదారులు సహకరించడవలసిందిగా కోరుతున్నాం, మామూలుగా విద్యుత్‌సరఫరా కొనసాగించడానికి పూనుకుంటే అధికారులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు వసతులకు సహకారాన్ని ఇవ్వవలసిందిగా సామాన్య ప్రజలందరినీ కోరుకుంటున్నాం.

-ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు



అనంతపురం శ్రీ చిన్మయా మిషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం. ఎడమ నుంచి కుడికి డా॥ టి. కోటేశ్వరరావు-శ్రీ టి. నాగరంగయ్య(ట్రెజరర్) శ్రీ పి. ఎస్. రామచంద్ర రావు, వై నరసింహమూర్తి (సెక్రటరీ), శ్రీ వారణాసి అనంతపద్మనాభశర్మ, శ్రీ ఇ పి శేషావతారం ప్రొఫెసరు టి బి. కృష్ణస్వామి (సంయుక్తకార్యదర్శి), శ్రీ శలాక రఘునాథశర్మ.

నిడదవోలు ఆర్. టి. సి. బస్సు డిపో పరిస్థితి

నిడదవోలు, మే 7: నిడదవోలు ఆర్. టి. సి. బస్సుడిపోకు 30 బస్సులు ఉన్నాయి. వందలాది మంది ప్రజలు ప్రతి రోజూ ఈ బస్సులపై ఆధారపడి ప్రయాణం చేస్తారు. వీటిలో 15 బస్సులు పూర్తిగా మరమ్మతులలో వుంటాయి.

ఇక్కడ నుండి పంగిడి, పర్వాపురం, అంకలకోడేరు, తణుకు, పూర్వగూడెం, కొవ్వూరు, రాజమండ్రి, పత్తిపల్లి, జంగారెడ్డిగూడెం, ఏలూరుగూడెం, గోపాలపురం, తాడేపల్లిగూడెం మీదుగా విజయవాడ వివిధ మార్గాలలో 27 సర్వీసులు నడుస్తున్నాయి. సుమారు 21 మంది డ్రైవర్లు వస్తున్నారు. వారిలో ఇద్దరు మాత్రమే లైసెన్సు కలిగి వున్నారు. మిగిలిన వారు లైసెన్సు లేకుండానే బస్సులు నడుపుతున్నారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన ఒక డ్రైవరు లైసెన్సు లేకుండా బస్సు నడిపి ప్రమాదానికి గురై మరణించాడు. ఇటీవల ఇద్దరు డ్రైవర్లు లైసెన్సు లేకుండా బస్సు నడిపి ప్రమాదానికి గురయ్యారు. ఇక్కడ ఇంజనీరు లేకపోవడం వల్ల బస్సులు సరిగా మరమ్మతులు జరగడం లేదు. ఇక్కడ ఇంజనీరు లేకపోవడం వల్ల ఇక్కడ పనిచేసే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నార

మంచినీటి కొరత లేదనటం అబద్ధం

హైదరాబాదు, మే 7:

రాష్ట్రంలో ఎక్కడా మంచినీటికొరత లేదంటూ గ్రామీణ నీటిసరఫరామంత్రి చెప్పిన వ్రకటన వత్యయారనని రంగారెడ్డి జిల్లాలో 210 గ్రామాలలో నీటి కొరత వరనాతీతంగావుందని అధికార వరాలు తెలిపాయి.

మెదక్, ఇబ్రహీంవట్టణం, హయత్‌నగర్‌లలో 45 బోరు బావులు త్రవ్వి నంవులు బిగించనవి అనుమతి యుప్రవాతివిడికవి చెప్తూరని వారు తెలిపారు. ఇతర సమితులలో వం కొనసాగుతున్నదనీ మే 15 వ తేదీలోగా వూరి రాగలదని, ఇబ్రా, ఏకారాబాదులలో బావులలో వూర్వ వీయడం. కొందరావశలను త్రవ్వడం వంటి వనులు చేస్తారని ఇవి మేనెం అకరలోగా వూరి రాగలవని తెలిపారు.

జిల్లాలో ఒక్కవ్రసాదికి మాత్రం కొరతలేదని కొరతగా అనటం ద్వారా నీటిని సరఫరా చేయన్న శ్రీ ఆ వర్గాలు చేర్కొన్నాయి. ప్రతిరోజూ కేవలం 25 లక్షల లీటర్ల మాత్రమే విడుదల చేస్తుంది. నీటి బాకీ 10 లక్షల రూపాయలు. కేవ ఇంజనీరు సంవులు బిగించడం ఇళ్ళల్లో వుంటుందని జిల్లాలో తీవ్ర నీటిఎద్దడి నెలకొనివుంటుగా ఈ విధులు ఏ మూలా సరిపోవని వారు చేర్కొన్నారు. (హి. స.)

కర్నూలు జిల్లా సంజామల గ్రామీణ సహకార కేంద్ర బాంకు అధ్యక్షుడు శ్రీ బి. వి. నాగిరెడ్డి, పేరుసోముల గ్రామంలోని బలహీనవర్గానికి చెందిన మహిళకు ఋణపత్రాలను సమర్పిస్తున్నప్పుడు తీసిన చిత్రం.

ఆరుగురు సంతానంతో సహా అక్కా చెల్లెళ్ళ ఆత్మహత్య

సాహీవాల్ (పాకిస్తాన్) మే 7

అక్కాచెల్లెళ్లు తమ భర్తల అక్రమ సంబంధాలకు మనసు విరిగి తమ ఆరుగురు పిల్లలతో సహా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఉదంతం ఒకటి వెల్లడియింది.

ఈ అక్కా చెల్లెళ్ళ భర్తలు అన్నదమ్ములు. వీరిద్దరు నదిలో దూకే ముందు పిల్లలకు మిఠాయి పెట్టి నదిలోకి లోనేశారు. ఆ తర్వాత వీరిలో ఒకామె తన 7 నెలల శిశువును ఎత్తుకుని అలాగే నదిలో దూకేసింది.

అన్వరీ, నసీమ్ అనే వీరిద్దరు తమ చిన్న చెల్లెలకు వారం లోజులలో జరుగనున్న పెళ్ళికి వెళ్ళదలచి తమ భర్తలను అనుమతి అడుగుతూ బట్టలు కూడా కొనాల్సి ఉంటుందని చెప్పారు. ఇది చిన్న భర్తలు కోపోద్రిక్తులు కాగా ఇది దంపతుల మధ్య కొట్లాట జరిగింది. అన్నదమ్ములైన భర్తలు తమ భార్యలను కసిదీరా కొట్టారు. దీనితో అక్కా, చెలెలు తమతండ్రి ఇంటికి వెళ్ళాడమన్న యోచన వక్కకు పెటి అత్తగారింటికి వెళ్ళారు. వీరికి అత్తగారంటే తగని భయం అందువల్ల ఇంట్లోకి వెళ్ళక బయట కూర్చునే తమ జీవితాలను ఎలా అంతమొందించుకోవాలా అని వథకం రూపొందించుకున్నారు.

అన్వరీ నసీమ్ రైల్వేస్టేషన్ వెయిటింగ్‌రూమ్‌లో కూర్చుని పిల్లలకు రొట్టెలను బిందారాలు పెట్టి ఇదే మీ చివరి భోజనమని అటుతర్వాత మనం మరణించబోతున్నామని పిల్లలకు చెప్పారు.

చీకటి పడిన తర్వాత వీరు పిల్లలను తీసుకొని కాలువ ఒడుకు వెళ్ళారు కార క్రమం వ్రకారం పిల్లలను నదిలోకి గిరాటేయడం ప్రారంభించారు.

ఆరుగురు పిల్లలలో మూడు నంవత్సరాల బాలుడు గుల్జార్ కాలువ వద్దన చిక్కుపడిపోగా ఒకవ్యక్తి అటుతర్వాత బాలుడ్ని రక్షించాడు. ఇరువు బాలికలు తమ అన్నలను కాలువలోకి గిరాటేయడం చూసి భయపడి వరుగు లంకించుకున్నారు.

చనిపోయినవారిలో అన్వరీ (30) ఆమె కుమారుడు నజ్జర్ (5) ఉస్మాన్ (4) ఫాహీద్ (3) 7 నెలల ఉమరాన్ నసీమ్ (26) ఆమె రెండు భర్తల కుమారుడు సజ్జాద్ ఉన్నారు.

నసీమ్ కుమారుడు గులాల్ (5) ఇదుపుడు కుమార్తెలు ఉజరు (5) యాస్మీన్ (4) బ్రతికి బయటవడ్డారు.

పాకిస్తాన్ వార్తావత్రికల్లో వచ్చిన సమాచారం వ్రకారం బస్తీకోట పార్మ అలీరాజ్ వీధిలో నివసిస్తున్న అన్నదమ్ములు నసీమ్, అన్వర్‌లతో అన్వరీ నసీమ్‌లకు వివాహం జరిగిందనీ వివాహం జరిగిన నాటినుండి అన్నదమ్ములు అక్కా చెల్లెళ్ళను వేధించుకు తింటున్నారని తెలిసింది.

వీరిద్దరు అక్కచెల్లెళ్ళను వదిలించుకొని వేరే పెళ్ళి చేసుకోవాలన్న దురుద్దేశ్యంతో బాధచేశారనీ, వీరిద్దరి సరాసరి వీరి వారికి సమే అమ్మాయిలను పెళ్ళి చేస్తున్నట్లు కూడా తెలిసింది.

అక్కాచెల్లెళ్ళను రక్షించినట్లు తెలియగానే ఆ ప్రాంతమంతా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. సంగతి తెలిసిన వెంటనే రాత్రి 12 గంటల ప్రాంతంలో ఒక బలేకరి వారి ఇంటికి వెళ్ళి చూడగా మామగారు శుభ్రంగా సూటు బూటు ధరించి ప్రసన్న వదనంతో పెద్ద బరువు దిగిపోయినట్లు కనిపించారని విలేకరి తెలిపాడు. (హి.స.)

ఐశ్వర్యంతో ఒకరు! అభిమానంతో మరొకరు! మరపురాని మహిళాపాత్రలు!

నిన్ను చూస్తుంటే పెళ్ళికాని ఆడదానిలా కన్పిస్తున్నావు. అందుకే నీకు సంసార జీవితం గురించి, ఇల్లాలి స్థానం గురించి తెలియక నోటికొచ్చినట్లు వకాట్లాడుతున్నావ్!

శ్రీరాజలక్ష్మీ అర్ట్ వెర్షన్ ప్రేమమూర్తులు (కలర్)

నేడే చూడండి! నేడే చూడండి! నేడే చూడండి!

భారతరాజా — కియటివ్ కమ్యునికేషన్స్

టిక్ టిక్ టిక్...

కె. యస్. రామారావు

సంధ్య 35 ఎంఎం 5/5 11.00 2.15 6.00 9.00 — రాజేశ్వర్

మీరా 5/5 11.45 2.45 6.30 9.30 — శ్రీరామా

శ్రీదేవి 5/5 11.45 2.30 6.30 9.30 — విజయ టాకీస్

అడ్వాన్సు బుకింగ్ రోజూ ఉ. 11 నుండి మ. 1 గంట వరకు & సా. 4 నుండి 5 గంటల వరకు అన్ని థియేటర్లలోనూ.

అదంబలమైన వూ... తరువాత కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపుకున్న చిత్రం!

నేడే విడుదల! మ్యాట్నీలో ఈ చుట్టు కేంద్రాలలో!

సత్యచిత్ర

దేవి థియేటర్

దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు

సమర్పణ: లక్ష్మీ ఫిలింస్

నిర్మాతలు: సత్యనారాయణ, సూర్యనారాయణ

విజయవాడ — శ్రీ విజయా టాకీస్
గుంటూరు — కృష్ణ మహల్
విశాఖపట్నం — అరుణా థియేటర్
కాకినాడ — శ్రీశక్తి (ఎ.సి.)
అమలాపురం — వెంకటేశ్వర టాకీస్
తెనాలి — రామకృష్ణ టాకీస్
విజయనగరం — శ్రీ లీలామహల్
ఏలూరు — అంబికా డీలక్స్ థియేటర్
భీమవరం — సత్యనారాయణ టాకీస్
మచిలీపట్నం — కృష్ణకిశోర్ టాకీస్
తాడేపల్లిగూడెం — వెంకట్రామా థియేటర్
శ్రీకాకుళం — మురళి టాకీస్.

సర్పంచ్ హత్యలో మంత్రి ప్రమేయం: బి. జె. పి. ఆరోపణ

నల్గొండ, మే 7:

వెంకటాపురం గ్రామ సర్పంచ్ శ్రీ బాబురావు హత్యలో మంత్రి శ్రీ సమ్మయ్యకు సంబంధం వున్నదని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. జె. రెడ్డి మునిసిపల్ చైర్మన్ శ్రీ చింతా సాంబమూర్తి జిల్లా అధ్యక్షులు శ్రీ ఓరుగంటి రాములు ఆరోపించారు.

మంత్రి శ్రీ సమ్మయ్య నియోజకవర్గంలోని పరకాల సమితి అధ్యక్షి పదవికి భారతీయ జనతాపార్టీ అభ్యర్థి గెలవటంతో శ్రీ సమ్మయ్య నిరాశ, నిస్పృహలకు లోనై యిటువంటి చర్యలకు పాల్పడుతున్నారని వారు ఒక ప్రకటనలో నిశితంగా విమర్శించారు.

జిల్లాలో తమ పార్టీ శీఘ్రగతిన తన బలం పుంజుకోవడాన్ని ఇలాంటి చర్యలద్వారా అవరోధించకూడా వారు హెచ్చరించారు. (హి. స.)

విద్యామంత్రి రాజీనామాకు డిమాండ్

నల్గొండ, మే 7:

విద్యార్థులకు తీరని అవకారం చేసున్న విద్యాశాఖలోని అవకతవకలను సరిచేయడంలో విఫలమయినందుకు పరీక్షపత్రాలు ముందే వెలడియినందుకు బాధ్యతవహిస్తూ విద్యాశాఖ మంత్రి శ్రీ కేశవరావు రాజీనామా చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల సదస్సు డిమాండ్ చేసింది.

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టవలసి వస్తుందనికూడా సదస్సు హెచ్చరించిన అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ హెచ్చరించింది.

విద్యార్థిపరిషత్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నమ్మారి రాంరెడ్డి సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చారు. ముగింపు ఉపన్యాసంలో శ్రీ రాంరెడ్డి మాట్లాడుతూ విద్యాలయాల్లో వామపక్షశక్తులు ప్రవేశించి విద్యార్థుల సమస్యలను ప్రక్కదారి పట్టిస్తున్నారు. వీటికితోడు దేశ భద్రతకు. విద్యార్థుల భవిష్యత్తుకు భంగకరంగా ప్రభుత్వం విచిత్ర ప్రయోగాలు చేస్తున్నదని విమర్శించారు.

సదస్సుకు రాష్ట్రంలోని పాలిటెక్నిక్‌లనుండి 53 మంది ప్రతినిధులు హాజరయ్యారు. (హి. స.)

5 వ వారం

మండు వేసవిలో మల్లెల జల్లు!

కాంతి ఫిలింస్

మల్లె పందిరి

రచన-దర్శకత్వం: జంధ్యాల

నిర్మాత: చలా వెంకటరామయ్య

సంగీతం: రమేష్‌నాయుడు కెమెరా: గారపాటి రాజేశ్వర్

LAKSHMI PUBS — లక్ష్మీ ఫిలింస్

ప్రకృతికి ప్రశాంతతకు నిలయాలు మనగ్రామాలు! అవి స్వార్థపరుల దౌర్జన్యాలకు కాకూడదు నిలయాలు

డి. రామానాయుడు సమర్పించు సురేష్ ఎంటర్‌ప్రైజెస్

త్వరలో విడుదల!

గాంధీకట్టలు

ఈస్ట్‌మన్‌కలర్

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: వి.సి. గుహనాథన్

నిర్మాత: డి. సురేష్‌బాబు

మాటలు: రాజశ్రీ సంగీతం: ఇళయరాజా కెమెరా: నివాస్ కళ: ఎస్. కృష్ణారావు కూర్పు: మార్తాండ్

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.